అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సోమవారం 12-08-2024



ప్రజల పక్షాన నిలబడిన పత్రిక

ప్రజా జర్నలిజానికి కొత్త అర్థం చెప్పి, ఊపిరి పోసిన పత్రిక నవ తెలంగాణ. ప్రజల సమస్యలను ఎలుగెత్తి, పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా పోరాటం చేస్తూ లక్షలాది కార్మిక, కర్షక, రైతుల పక్షాన నిలిచింది. మీడియా మొత్తం వ్యాపారీకరణ అయిన సమయంలో ఏటికి ఎదురీదుతూ ప్రజల పక్షాన నిలబడుతోంది. పాఠకులను రంజింపచేస్తూ ఎన్నో అభ్యుదయవాదుల కథలు, ప్రజా పోరాటాల గాథలను నిజాయితీగా, నిర్భయంగా ప్రచురిస్తోంది. అన్ని వర్గాల ప్రజలను చైతన్యవంతం చేసి కుళ్లిపోతున్న ఈ కుష్టు వ్యవస్థని కూకటివేళ్లతో పెకిలించే ప్రయత్నం చేస్తున్నది. అవినీతి రాజకీయాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ, న్యాయానికి ప్రాణంగా నిలిచింది. ప్రజా చైతన్యం, ప్రజా పోరాటమే అన్ని సమస్యలకు పరిష్కారం అని ప్రజలను నిత్యం జాగృతం చేస్తూ విజయవంతంగా తొమ్మిదేండ్లు పూర్తి చేసుకుని, పదో వసంతంలోకి అడుగిడుతోన్న నవతెలంగాణకు విప్లవాభి వందనాలు.

- మాదాల రవి, సినీ నటుడు, నిర్మాత, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్(మా) వైస్ ప్రెసిడెంట్.

9వ వార్షికోత్సవం

సంపుటి : 10 | సంచిక : 224 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

అమెరికా వల్లే ప్రభుత్వ పతనం

విద్యార్థులు ప్రాణాలు కోల్పోతారనే వైదొలిగాను : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా



న్యూఢిల్లీ : తమ ప్రభుత్వ పతనానికి అమెరికా కారణమని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా వ్యాఖ్యానించారు. తన సన్నిహితులకు రాసిన లేఖలో ఆమె ఈ విషయం పేర్కొన్నట్టు మీడియా వెల్లడించింది. దేశంలో పాలన మార్పునకు అమెరికా పన్నాగం పన్నిందని, అవకాశం దొరికితే తన ప్రసంగంలో ఈ విషయాన్ని వెల్లడించే దానినని హసీనా తెలిపారు. కోటాను వ్యతిరేకిస్తూ విద్యార్థులు చేపట్టిన ఆందోళన రాజకీయ వివాదంగా మారడంతో షేక్ హసీనా రాజీనామా చేసి, దేశాన్ని విడిచి భారతదేశం వచ్చిన సంగతి తెలిసిందే. "మృతదేహాల ఊరేగింపులను చూడకూడదని నేను రాజీనామా చేశాను. విద్యార్థుల శవాలపై అధికారంలోకి రావాలని వారు కోరుకున్నారు. కానీ నేను దీనిని అనుమతించలేదు. సెయింట్ మార్టిన్ దీవి సార్వభౌమాధికారాన్ని అమెరికాకు అప్పగించి, బంగాళాఖాతంలో తన ఆధిపత్యాన్ని నెలకొల్పేందుకు అనుమతి ఇచ్చి ఉంటే నేను అధికారంలో ఉండగలిగేదాన్ని. దయచేసి ఛాందసవాదుల వల్ల తప్పుదోవ పట్టవద్దని నా దేశ ప్రజలను నేను అభ్యర్థిస్తున్నాను." అని వెల్లడించని ప్రసంగంలో పేర్కొన్నారు. బంగ్లాదేశ్ దక్షిణభాగంలోని సెయింట్ మార్టిన్ ద్వీపం విస్తీర్ణం మూడు చదరపు కిలోమీటర్లు. ఇది బంగాళాఖాతం ఈశాన్య భాగంలో ఉంది. "నేను ఇంకా దేశంలో ఉండి ఉంటే, ఎక్కువ మంది ప్రాణాలు పోయేవి. మరిన్ని వనరులు, ప్రజా ఆస్తులు దెబ్బతినేవి.

అందుకే వైదొలగాలనే కఠిన నిర్ణయాన్ని తీసుకున్నాను. మీరే నా బలం. మీరు నన్ను కోరుకోలేదు కాబట్టి వెళ్లిపోయాను' అని పేర్కొన్నారు. నిరసన తెలుపుతున్న ...13లో

బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై దాడులు ఆందోళనకరం : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో

న్యూఢిల్లీ : షేక్ హసీనా ప్రభుత్వం పతనానంతరం బంగ్లాదేశ్‌లోని హిందూ ప్రార్థనా స్థలాలపైన, మైనారిటీ కమ్యూనిటీపైన ఎడాపెడా దాడులు జరుగుతున్నట్లు వస్తున్న వార్తలపై సిపిఎం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఆ పార్టీ పొలిట్‌బ్యూరో ఆదివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, బంగ్లాదేశ్‌లో ప్రభుత్వ పతనం తరువాత నెలకొన్న అరాచక పరిస్థితులను ఆసరా చేసుకుని మత ఛాందసవాద శక్తులు మైనారిటీలు లక్ష్యంగా హింసకు తెగబడుతున్నాయని పేర్కొంది. తాత్కాలిక ప్రభుత్వం మైనారిటీల ...13లో

చితికిన చిన్నపరిశ్రమలు

అక్కరకు రాని హెల్త్ క్లినిక్

"కొండ నాల్కకు మందేస్తే, ఉన్న నాల్క ఊడింది" అన్నట్టుంది తెలంగాణ హెల్త్ క్లినిక్ ఏర్పాటు. ఖాయిలా పడ్డ పరిశ్రమలకు చేయూత అందించి, వాటిని తిరిగి పునరుద్ధరించేందుకు గతంలో జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన ఉండే కమిటీలను రద్దు చేసి రూ.100 కోట్ల కార్పస్ ఫండ్‌తో 2017లో అప్పటి ప్రభుత్వం ఈ సంస్థను ఏర్పాటు చేసింది. ఆరేండ్లు గడిచినా ఇప్పటి వరకు కార్పస్‌ఫండ్‌లో సగం కూడా ప్రభుత్వం విడుదల చేయక పోవడంతో నిధుల్లేక సతమతమవుతోంది. ఈ క్రమంలో సాయం కోసం ఖాయిలా పడ్డ ఎమ్ఎస్ఎమ్ఈలు క్యూ కడుతుండటంతో డబ్బుల్లేక చేతులెత్తేసింది



పునరుద్ధరణకు రూ.100 కోట్ల కార్పస్ ఫండ్‌తో ఏర్పాటు

దానిలో సగం నిధులే విడుదల

సాయం కోసం పరిశ్రమలు క్యూ

డబ్బుల్లేక చేతులెత్తేసిన సంస్థ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఖాయిలా పడ్డ సూక్ష్మ, చిన్న, మధ్యతరహ (ఎమ్ఎస్ఎమ్ఈ) పరిశ్రమలను తెరిపించేందుకు 2017లో గత ప్రభుత్వం తెలంగాణ హెల్త్ క్లినిక్‌ను ఏర్పాటు చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) నుంచి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీగా రిజిస్టర్ అయిన మొదటి ప్రభుత్వ సంస్థగా దేశంలో గుర్తింపు పొందింది. పరిశ్రమల శాఖ కమిషనర్, టీఎస్ఐఐసీ ఎమ్‌డీతో పాటు బ్యాంకింగ్ తదితర రంగాలకు చెందిన నిపుణుల సారథ్యంలో ఈ క్లినిక్‌ను ఏర్పాటు చేశారు. మూతపడ్డ పరిశ్రమలకు రుణాలు, మార్కెటింగ్ నైపుణ్యం, ఉత్పత్తిలో ఆధునిక మెళకువలను అందిండం దీని విధి. 2023 గణాంకాల ప్రకారం రాష్ట్రంలో ఎమ్ఎస్ఎమ్ఈ రంగంలో దాదాపు 80 వేలకు పైగా పరిశ్రమలు ఉన్నాయి. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో సగానికిపైగా ఉండగా, మిగిలిన సగం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయి. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి దాదాపు 10 వేలకు పైగా ఆర్థిక లేమి, మార్కెట్ నైపుణ్యం లేక ఎమ్ఎస్ఎమ్ఈ మూతపడ్డాయి.

పరిశ్రమ స్థాపించే క్రమంలో చొరవ చూపించి ఆ తర్వాత పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపించిన క్రమంలో అప్పటి ప్రభుత్వం పాత విదానాన్ని రద్దు చేసి హెల్త్ క్లీనిక్‌ను ఎంతో ఆర్భాటంగా ఏర్పాటు ఏసింది. రూ.100 కోట్ల కార్పస్ ఫండ్‌ను ఇస్తున్నట్టు ప్రకటించినా, ఆరేండ్ల కాలంలో సగం కూడా విడుదల చేయలేదు. దాంతో పరిశ్రమలకు సాయం అందించలేక సంస్థ చతికిల పడింది. నిధుల కొరత నుంచి బయట పడేందుకు సర్కార్ సాయం కోసం హెల్త్ క్లినిక్ యాజమాన్యం ఎదురు చూస్తోంది.

గత విధానమే బేష్


గతంలో ఎంఎస్ఎమ్ఈ రంగంలో పరిశ్రమలు మూత పడితే వాటిని పునరుద్ధరించేందకు జిల్లా స్థాయిలో కమిటీలు ఉండేవి. జిల్లా కలెక్టర్ అధ్యక్షులుగా పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు ఇందులో సభ్యులుగా ఉండే వారు. ప్రతి నెలా ఈ కమిటీ సమావేశమై జిల్లా వ్యాప్తంగా ఎన్ని ఎమ్ఎస్ఎమ్ఈలు మూత పడ్డాయి, ఎన్ని సంక్షోభంలో ఉన్నాయి, పునరుద్ధరణ కోసం కమిటీని సంప్రదించిన వారెంతమంది తదితర అంశాలపై చర్చించి తగు నిర్ణయం తీసుకునే వారు. ఖాయిలా పరిశ్రమల క్షేత్ర స్థాయి పరిస్థితిపై అధికారులు ఓ అంచనాకు వచ్చే వారు. ఫలితంగా సక్సెస్ రేట్ కూడా బాగా ఉండది. 2017లో ఏర్పాటు చేసిన ఈ సంస్థ వల్ల ఆరేండ్లలో ఆశించిన ఫలితాలు రాలేదు.



పాత కమిటీలను రద్దు చేసి హైదరాబాద్‌లో హెల్త్ క్లీనిక్ ఏర్పాటు చేశారనే విషయం జిల్లా, మండల స్థాయి పరిశ్రమ వర్గాలకే తెలియని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో పాత విధానాన్ని ఏర్పాటు చేస్తేనే ఖాయిలా పరిశ్రమల పునరుద్ధరణ సక్సెస్ రేట్ పెరుగుతుందని భావిస్తున్నారు. కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.

ఆరేండ్లలో 300 పరిశ్రమలకు మాత్రమే చేయూత

తెలంగాణలో 2017 నుంచి 2023 వరకు దాదాపు 5 వేలకు పైగా చిన్న పరిశ్రమలు మూత పడితే ఎంపిక చేసిన 300 పరిశ్రమలకు మాత్రమే హెల్త్ క్లీనిక్ సహాయం అందించింది. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది తమకు సాయం అందించాలని ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకుంటున్నప్పటికీ నిధులు లేక పోవడంతో వివిధ కారణాలు చూపుతూ వారి అభ్యర్థనను తిరస్కరిస్తున్నట్టు సమాచారం. బ్యాంక్ గ్యారంటీలు, మార్కెటింగ్, సాంకేతిక నైపుణ్యం లాంటి అంశాల విషయంలోనూ వారికి సరైన సలహాలు లభించటంలేదు.



లాస్ ఏంజెల్స్‌లో మళ్లీ కలుద్దాం..!

ముగిసిన పారిస్ ఒలింపిక్స్ అంగరంగ వైభవంగా వేడుకలు

పారిస్: రెండు వారాల పాటు ప్రపంచవ్యాపితంగా క్రీడాభిమానులను ఉర్రూతలూగించిన 33వ పారిస్ రెండు వారాల పాటు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో సాగిన పారిస్ ఒలింపిక్ క్రీడలు ఆదివారంతో ...6లో

కొట్టుకుపోయిన తుంగభద్ర గేటు

డ్యాంలో సగం నీరు ఖాళీ అయ్యే అవకాశం

- తుంగభద్ర బోర్డు నిర్లక్ష్య ఫలితం
- దిగువ ప్రాంతాలకు హెచ్చరికలు జారీ



హొస్పేట: కర్నాటక రాష్ట్రం హోస్పేట్‌లో ఉన్న ఆంధ్ర, కర్నాటక రాష్ట్ర ప్రజల జీవనాడి తుంగభద్ర డ్యామ్ 19వ గేట్ శనివారం రాత్రి 11 గంటల సమయంలో ప్రమాదవశాత్తు కొట్టుకుపోయింది. గేట్ చైన్‌లింక్ తెగిపోవడంతో గేటు ఊడిపోయి వరద నీటిలో కొట్టుకుపోవడంతో నీరు వృథాగా పోతోంది. తుంగభద్ర బోర్డు అధికారుల అలసత్వంతోనే ఈ ఘటన చోటుచేసుకున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గేట్ కొట్టుకుపోయిన ప్రాంతంలో ఎక్కువ ఒత్తిడి పడకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. మొత్తం 33 గేట్లలో ఒక గేటు కొట్టుకుపోవడంతో మిగిలిన 32 ...6లో

రాష్ట్రానికి రూ.31532 కోట్ల పెట్టుబడులు

దాదాపు 30750 కొత్త ఉద్యోగాలు



శాన్‌ఫ్రాన్సిస్కోలో డ్రైవర్ రహిత కారును పరిశీలిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

19 కంపెనీలతో సంప్రదింపులు...ఒప్పందాలు

విజయవంతంగా ముగిసిన అమెరికా పర్యటన

దక్షిణ కొరియాకు సీఎం రేవంత్ రెడ్డి 2లో

తుస్సు...

మోడీ పదేండ్లలో ఎనిమిది పథకాల తీరు

మోడీ పదేండ్ల పాలనలో పేర్లు మారాయే తప్ప.. వాటి పురోగతి లేదని స్పష్టమవుతోంది..ఏదాదికో పథకాన్ని తెరపైకి తెచ్చి..కాలాన్ని నెట్టుకుపోతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్కీంలకు భారీగా కేటాయింపులు ఉన్నా, ఖర్చు చేసింది అంతంత మాత్రమే.

బడ్జెట్‌లో భారీ కేటాయింపులు

ఖర్చు చేసేది మాత్రం కొంత

స్కీంల ప్రదర్శన చాలా పేలవం





న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ సర్కారు పాలనలో పథకాలు ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. వాటికి బడ్జెట్‌లో కేటాయింపులు భారీగానే ఉంటున్నా.. వాటికి చేసే ఖర్చు మాత్రం చాలా తక్కువగా ఉంటున్నది. దీంతో పథకాల అమలు కూడా చాలా పేలవంగా ఉంటున్నది. గత పదేండ్ల మోడీ పాలనలో ఎనిమిది పథకాలను పరిశీలిస్తే ఇది అర్థమవుతున్నది.

పీఎం కుసుమ్

2020, ఫిబ్రవరి 1న తన బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రైతులకు ఇంధన భద్రతను నిర్ధారించటానికీ, కొత్త, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ ద్వారా అమలు చేయటానికి 2019 లో ...13లో


అందరినీ కలిపేదే కులం

సేవ, సంస్కరణల ముసుగులో మిషనరీలు

విభజన రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్

కుల వ్యవస్థను సమర్థిస్తూ

ఆర్ఎస్ఎస్ పత్రిక సంపాదకీయం



వివరాలు 3లో

దర్యాప్తు జరపాల్సిందే

అదానీ గ్రూప్, సెబి చీఫ్‌పై చర్యలు చేపట్టాలి : హిండెన్‌బర్గ్ నివేదికపై ప్రతిపక్షాల డిమాండ్

సెబి చీఫ్ తప్పుకోవాలి : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో



నెలనెలా నాటికళ

ఏడేండ్లుగా ఆకట్టుకుంటున్న వెన్నెల



ఉభయ రాష్ట్రాల్లోనే ఏకైక రాష్ట్రస్థాయి పరిషత్..దీని స్ఫూర్తితోనే హైదరాబాద్‌లో..

ఓటీటీ జమానాలోనూ నాటికల వైపు నడిపిస్తున్న 'కళా' బృందం

ఏడో వార్షికోత్సవం సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీలు

మూడురోజులుగా రోజుకు మూడు చొప్పున 9 నాటికల ప్రదర్శన

భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం సౌజన్యంతో నిర్వహణ

"నెల నెలా.. వెన్నెల' ఇదీ సాదాసీదా వెన్నెల కాదు.. మెప్పు కోసం ఏమాత్రం కాదు.. మార్పు కోసం.. మంచి కోసం.. సమాజానికి సన్మార్గం చూపేందు కోసం.. అభ్యుదయ భావజాల వ్యాప్తి కోసం ఆవిర్భవించిన వెన్నెల ఇదీ. ఓటీటీ రోజుల్లో సినిమాలకే దిక్కులేని స్థితిలోనూ నాటికలకు ఆదరణ తీసుకొస్తోంది.. ఈ 'నెల నెలా.. వెన్నెల' కళా బృందం. ప్రస్తుతం ఏడో వార్షికోత్సవం జరుపుకుంటున్న ఈ అభ్యుదయ సాంస్కృతిక కదంబం.. భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం సౌజన్యంతో ఖమ్మం భక్తరామదాసు కళా క్షేత్రంలో మూడు రోజులుగా ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీలను అత్యద్భుతంగా నిర్వహిస్తోంది.

ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రం నుంచి కె.శ్రీనివాసరెడ్డి

ఒకప్పుడు ఖమ్మంలో 11కు పైగా సినిమా థియేటర్లు ఉండేవి. కానీ ఇప్పుడు నాలుగైదుకే పరిమితమయ్యాయి. కారణం టీవీలు, ఓటీటీలు.. ఇంటిల్లిపాదికీ ఇంట్లోనే కాలక్షేపం. మరీ అటువంటి ...6లో

అమెజాన్ వెబ్ సర్వీసెస్ విస్తరణ

ఏఐ ఆధారిత డేటా సెంటర్‌పై చర్చలు

మంత్రి శ్రీధర్‌బాబు బృందంతో కంపెనీ ప్రతినిధులు భేటీ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అమెజాన్ వెబ్ సర్వీసెస్ విస్తరణను హైదరాబాద్‌లో చేపట్టాలని ఆ సంస్థ నిర్ణయించింది. దానిలో భాగంగా ఏఐ ఆధారిత డేటా సెంటర్‌లో పెట్టుబడులు పెట్టేందుకు అమెజాన్ ప్రతినిధుల బృందం ఆసక్తి కనబరిచింది. రాష్ట్రానికి పెట్టుబడులు తేవడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని బృందం అమెరికాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో అమెజాన్ వెబ్ సర్వీసెస్ డేటా సెంటర్ ప్లానింగ్ అండ్ డెలివరీ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్ బృందం భేటీ అయ్యింది. తమ సంస్థ విస్తరణకు సంబంధించిన పలు అంశాలను ఆరు మంత్రి శ్రీధర్‌బాబుతో చర్చించారు. ఇప్పటికే తెలంగాణలో అమెజాన్ కంపెనీ కార్యకలాపాలను విస్తరించింది. ఆ కంపెనీకి చెందిన అతిపెద్ద కార్పొరేట్ భవనం హైదరాబాద్‌లోనే ఉంది. గత ఏడాది అమెజాన్ డెడికేటేడ్ ఎయిర్ కార్గో నెట్‌వర్క్ 'అమెజాన్ ఎయిర్'ను ప్రారంభించింది. వెబ్ సర్వీసెస్‌కు సంబంధించిన మూడు డేటా సెంటర్లు ఇప్పటికే హైదరాబాద్‌లో పనిచేస్తున్నాయి. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ ఆధారిత సేవలతో కొత్త హైపర్ స్కేల్ డేటా సెంటర్‌ను నెలకొల్పుతూ తమ వ్యాపారాన్ని విస్తరించాలని యోచిస్తున్నట్టు కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

దీనిపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందిస్తూ అమెజాన్‌తో చర్చలు విజయవంతమయ్యాయనీ, రాష్ట్ర ప్రభుత్వం తరపున తగిన సహకారం, ప్రోత్సాహకాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అమెజాన్ వెబ్ సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో తమ సంస్థ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో క్లౌడ్ సేవల్ని విస్తరిస్తామనీ, తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ వృద్ధిలో ఆశించిన లక్ష్యాలను అందుకునేందుకు తమ కంపెనీ భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందని చెప్పారు.

రాష్ట్రానికి రూ.31532 కోట్ల పెట్టుబడులు

- దాదాపు 30750 కొత్త ఉద్యోగాలు
- 19 కంపెనీలతో సంప్రదింపులు...ఒప్పందాలు
- విజయవంతంగా ముగిసిన అమెరికా పర్యటన : దక్షిణ కొరియాకు సీఎం రేవంత్ రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అమెరికా పర్యటన విజయవంతమైంది. వివిధ రంగాల్లో ప్రపంచంలో పేరొందిన భారీ కంపెనీలు తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఈ పర్యటనలో రూ.31532 కోట్ల పెట్టుబడులను సాధించి తెలంగాణ పెట్టుబడుల గమ్యస్థానంగా అమెరికాలోని పారిశ్రామికవేత్తల దృష్టిని ఆకర్షించింది. అమెరికా వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణను ఫ్యూచర్ స్టేట్‌గా ప్రకటించటం, హైదరాబాద్ 4.0 సిటీగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న వివిధ ప్రాజెక్టులకు భారీ స్పందన లభించింది. ఈ పర్యటనలో దాదాపు 19 కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు అవగాహన ఒప్పందాలు చేసుకున్నాయి. దీంతో రాష్ట్రంలో 30750 కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి ప్రభుత్వ అధికారుల బృందం ఈనెల 3న అమెరికా పర్యటనకు బయలుదేరింది. సీఎం నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం అమెరికాలో దాదాపు యాభైకి పైగా బిజినెస్ మీటింగ్స్, మూడు రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పాల్గొంది. ప్రధానంగా అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఫార్మా లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రిక్ వాహనాలు, డేటా సెంటర్లు, ఐటీ ఎలక్ట్రానిక్ రంగాల్లో ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకునేందుకు కంపెనీలు అమితమైన ఆసక్తిని ప్రదర్శించాయి. ఈ పర్యటనలో ప్రపంచంలో పేరొందిన కాగ్నిజెంట్, చార్లెస్ స్క్వాబ్, ఆర్సీసియం కార్నింగ్, అమెజాన్, జొయిటిస్, హెచ్‌సిఏ హెల్త్ కేర్, వివింట్ ఫార్మా, థర్మో ఫిసర్, ఆరమ్ ఈక్విటీ, ట్రైజిన్ టెక్నాలజీస్, మోనార్క్ ట్రాక్టర్ కంపెనీలు రాష్ట్రంలో విస్తరణకు, కొత్త కేంద్రాలు నెలకొల్పేందుకు సంసిద్ధతను వ్యక్తం చేశాయి. వీటితో పాటు హైదరాబాద్‌లో తమ డేటా సెంటర్ విస్తరణకు అమెజాన్ తీసుకున్న నిర్ణయం ఈ పర్యటనలో చెప్పుకోదగ్గ మైలు రాయిగా నిలిచింది. ఈ పర్యటనలో యాపిల్, గూగుల్, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలతో, ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులతోనూ చర్చలు జరిపింది. శనివారం అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకుని సీఎం రేవంత్‌రెడ్డి దక్షిణ కొరియాకు బయలుదేరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తమ బృందం అమెరికా పర్యటనపై ఆనందం వ్యక్తం చేశారు. ప్రపంచంలో పేరొందిన కంపెనీలతో సంప్రదింపులు, చర్చలతో తెలంగాణ ప్రభుత్వం సరికొత్త భాగస్వామ్యానికి నాంది పలికిందన్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ నుంచి ఫ్యూచర్ సిటీ నిర్మించేందుకు తమ ప్రభుత్వం ఎంచుకున్న ప్రణాళికలకు అమెరికాలోని పారిశ్రామికవేత్తల నుంచి భారీ మద్దతు లభించిందని తెలిపారు. తెలంగాణ లక్ష్యాలకనుగుణంగా, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడేలా ప్రఖ్యాత కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు సిద్ధం కావడం మరో ముందడుగు అన్నారు. అమెరికా వ్యాపార సామ్రాజ్యానికి తెలంగాణను సరికొత్తగా పరిచయం చేయగలిగామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రాష్ట్రంలో వివిధ రంగాల పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను, ప్రభుత్వం అందించే సహకారాన్ని చాటిచెప్పేందుకు ఈ పర్యటన సత్ఫలితాలను అందించిందని చెప్పారు. దీని ప్రభావంతో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తటంతో పాటు అపారమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయనే ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

అదానీపై ద్వంద్వవైఖరి ఎందుకు?

- రాహుల్‌గాంధీకి కేటీఆర్ ప్రశ్న

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కాంగ్రెస్‌పార్టీ అదానీ వ్యవహారంపై ద్వంద్వవైఖరి ఎందుకు అవలంబిస్తున్నదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావు ప్రశ్నించారు. ఈ మేరకు ఆదివారంనాడాయన 'ఎక్స్'లో రాహుల్‌గాంధీని ట్యాగ్ చేస్తూ పోస్టు పెట్టారు. హిండెన్‌బర్గ్ రిపోర్ట్‌లో సెబీ చీఫ్‌కు ఆదానీ గ్రూప్‌లో వాటాలు ఉన్నాయనే విషయంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని కాంగ్రెస్‌పార్టీ డిమాండ్ చేస్తున్నదనీ, మరి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదానీకి రెడ్‌కార్పెట్ పరిచి రాష్ట్రంలోకి స్వాగతం పలుకుతుంటే మీరేం చేస్తున్నారంటూ రాహుల్‌ను ఉద్దేశించి పోస్టు పెట్టారు. ఢిల్లీలో న్యాయవిచారణ డిమాండ్ చేస్తూ, తెలంగాణలో ఆదానీకి స్వాగతం పలకడం ద్వంద్వవైఖరేననీ, ఈ ప్రశ్నలకు మీ దగ్గర సమాధానం ఉందా? అని ఆ పోస్టులో పేర్కొన్నారు. యూట్యూబ్ మాజీ సీఈఓ సుశాన్ వొజ్కికి మృతి పట్ల బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా సంతాపం వ్యక్తం చేశారు.

కేంద్రమంత్రి బండి సంజయ్‌కి పిచ్చి ముదిరింది.

- బీఆర్‌ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రమంత్రి బండి సంజయ్‌కు పిచ్చి ముదిరిందని బీఆర్‌ఎస్ నేత రావుల శ్రీధర్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తనను, రేవంత్‌ను బీఆర్‌ఎస్ ప్రభుత్వం అరెస్ట్ చేసిందనీ, ఇప్పుడు కేటీఆర్‌ను అరెస్ట్ చేయాలనడం సిగ్గు చేటన్నారు. అరెస్టుల బాధ్యత తీసుకోకపోతే కాంగ్రెస్‌పై యుద్ధం చేస్తాననడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో బాధ్యత గల మంత్రిగా ఉండి, పదవుల స్థాయిని దిగజారుస్తున్నారని విమర్శించారు. రాష్ట్రం నుంచి మంత్రులుగా ఉన్న ఇద్దరు కేంద్రం నుంచి నిధులు తీసుక రావడంలో విఫలమయ్యారని ఆరోపించారు. బండి సంజయ్ బీజేపీ మంత్రా లేకా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధా అనే విషయం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా బండి సంజయ్ తన పద్దతి మార్చుకోవాలని హితవు పలికారు.

గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్,హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వారి సమక్షంలో

సి పి (సిఏఏ)నెం.24/230/హెచ్‌డిబి/2024
సందు
సి ఏ (సిఏఏ)నెం.20/230/హెచ్‌డిబి/2024
2013 కంపెనీల చట్టంలోని విషయంలో
మరియు
M/s.EMTAC ల్యాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో('ట్రాన్స్‌ఫరార్ కంపెనీ')
మరియు
M/s.విమ్‌తా ల్యాబ్స్ లిమిటెడ్ విషయంలో('ట్రాన్స్‌ఫెరీ కంపెనీ')
మరియు
వారి సంబంధిత వాటాదారుల మరియు రుణదాతల విషయంలో

M/s. EMTAC ల్యాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్
కంపెనీల చట్టం, 2013 క్రింద చేర్చబడిన కంపెనీ మరియు దాని యొక్క నమోదిత కార్యాలయం ప్లాట్ నం.11/6, రోడ్ నం.9, IDA, నాచారం, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ. ఇండియా-500076 వద్ద కలిగియున్నది.
దాని యొక్క కంపెనీ సెక్రటరీ శ్రీమతి సుజని వాసిరెడ్డి వారిచే ప్రాతినిధ్యం వహింపబడినది.
....మొదటి పిటిషనర్/ ట్రాన్స్‌ఫరార్ కంపెనీ

M/s.విమ్‌తా ల్యాబ్స్ లిమిటెడ్
కంపెనీల చట్టం, 1956 క్రింద చేర్చబడిన కంపెనీ మరియు దాని యొక్క నమోదిత కార్యాలయం141/2 & 142, IDA ఫేజ్ II, చర్లపల్లి, ఆర్.ఆర్. డిస్ట్రిక్ట్, హైదరాబాద్-500 051, తెలంగాణ. ఇండియా వద్ద కలిగియున్నది.
దాని యొక్క మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి హరిత వాసిరెడ్డి వారిచే ప్రాతినిధ్యం వహింపబడినది.
... రెండవ పిటిషనర్/ ట్రాన్స్‌ఫెరీ కంపెనీ

అర్జీ ప్రకటన

M/s. విమ్‌తా ల్యాబ్స్ లిమిటెడ్ (రెండవ పిటిషనర్/ట్రాన్స్‌ఫెరీ కంపెనీ) మరియు వారి సంబంధిత వాటాదారుల మరియు రుణదాతలతో M/s. EMTAC ల్యాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ (మొదటి పిటిషనర్/ ట్రాన్స్‌ఫరార్ కంపెనీ) అమాల్గమేషన్ పథకం మంజూరు కొరకు 2013, కంపెనీ చట్టం లోని అధికరణ 230 నుండి 232 వరకు మరియు ఇతర వర్తించే నిబంధనల క్రింద ఉమ్మడి కంపెనీ అర్జీచే 26-07-2024న సమర్పించిన అర్జీ 02-08-2024న అడ్మిట్ కాబడినది మరియు గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ ముందు సదరు అర్జీ విచారణ కొరకు 23-09-2024ను తేదీగా నిర్ణయించబడినది.

సదరు అర్జీని ఏ వ్యక్తి అయినా అభిమతముతో సహకరించుటకు లేదా వ్యతిరేకించుటకు అర్జీ తరపు న్యాయవాదికి తప్పనిసరిగా పంపించవలెను అదియు అర్జీలో అతని అభిమతము అతనిచే సంతకం చేయబడిన లేదా అతని న్యాయవాది అతని పేరు మరియు చిరునామాతో అర్జీ విచారణకొరకు నిర్ణయించిన తేదికి రెండు రోజులు ముందుగా అర్జీ దారు తరపు న్యాయవాదికి చేరవలెను, అదియు అతడు అర్జీలో ఎచ్చట వ్యతిరేకించాలని భావించారో, వ్యతిరేకించుటకు గల కారణాలు లేదా సదరు నోటీసులుతోపాటు అఫిడవిట్ ప్రతిని దాఖలు చేయవలెను.

అర్జీ కాపీ కొరకు నిర్దీత రుసుములు చెల్లించిన మీదట అర్జీ కాపీ కావలసిన ఏ వ్యక్తికి అయినా క్రింద సంతకందారుచే అర్జీ ఇవ్వబడును.

V.B.రాజు
అర్జీదారు తరపు న్యాయవాది
అడ్రస్: నెం. 106, ధనుంజయ టవర్స్, రోడ్ నెం.1, బంజారా హిల్స్, హైదరాబాద్ - 500034
Ph.: 9849120947; E mail: officevsraju@gmail.com

తేది: 07-08-2024
స్థలము: హైదరాబాద్

నవతెలంగాణ క్లాసిఫైడ్స్

SAREES

మా వద్ద కంచి, ఆరణి, ధర్మవరం, గద్వాల్, పోచంపల్లి, ఉప్పాడ, వెంకటగిరి, మంగళగిరి, బేనారస్, జరీ కోటా, చందేరి పట్టు చీరలు హోల్ సేల్ రేట్లకే లభించును. ఫోన్ : 7901477499

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "నవతెలంగాణ" పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

SUMMONS TO THE DEFENDANTS 12 & 14

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT JANGAON

O.S.NO. 179 OF 2019

Between:-
Yella Santhosh Reddy ..Plaintiff
AND
Yella Damoder Reddy & Others ..Defendants

To
Defendant No.12 : N. Vasantha, W/o. Shanker Reddy, aged 68 years; Occupation: House Wife, R/o A.P.H.B. LIC Colony, H.No.5-9-74/484, Laxmi Nagar Colony, Moula Ali, Secundrabad-500040.
Defendant No.14: V. Suguna, W/o Kedarishwara Reddy, aged 70 years; Occupation: House Wife, R/o H.No.2-20-22/14/B, Road No.4, Adarsha Nagar, near Chilka Nagar, back side of H.P Petrol Bunk Road, Uppal - 500039.

Please take notice that the above named plaintiff filed a suit for partition and separate position against you before the above said Honourable Court. The summons issued to you was returned unnerved. Thus, you are hereby required to attend the above said Court on 20-08-2024 at 10:30 Am either personally or duly authorized agent to answer the said suit. If you failed to attend the court on the above said date, the matter will be decided in your absence.

// BY ORDER OF COURT//
M JAN REDDY, B.A.,B.L.,
ADVOCATE
Jangaon, Cell:9849588519

Jangaon
Date:06-08-2024

ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

ORIX

(గతంలో ఓఏఐఎస్ ఆటో ఫైనాన్స్ లిమిటెడ్‌గా తెలిసినది) (ఓరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క సబ్సిడరీ)
రిజిష్టర్డు ఆఫీసు: ప్లాట్ నెం.94, మారోల్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి (ఇ), ముంబయి-400059.
Tel.: + 91 22 2859 5093 / 6707 0100 | Fax: +91 22 2852 8549
Email: info@orixindia.com | www.orixindia.com | CIN: U74900MH2006PLC163937

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)లోని ప్రొవిజో చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నియమంతో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు)మరియు హామీదారుకు ప్రకటన ఇవ్వడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని, ఓరిక్స్ లీజింగ్& ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోబడినవి, వాటిని దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల నుండి ఓరిక్స్ లీజింగ్& ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వారికి దిగువ బకాయి మొత్తాల రికవరీ కొరకు 30-08-2024న "ఎక్కడ ఏలా ఉన్నది మరియు అక్కడ అలాగే ప్రతిపాదిక" బహిరంగ వేలం ద్వారా విక్రయించబడును. దిగువ పేర్కొన్న రిజర్వు ధర మరియు ధరావత్తు (ఇఎండి) వివరాలు దిగువ ఇవ్వబడినవి.

రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీత(లు) పేరు / బకాయియున్న మొత్తం / డిమాండ్ నోటీసు తేది	ఆస్తి వివరాలు	రిజర్వ్ ధర (రూ.ల్లో) / ఇఎండి / బిడ్ పెంపుదల మొత్తం
• ఆరిఫ్ మొహియుద్దీన్ • రుక్సానా బేగం • అస్రారి మొహియుద్దీన్ • మెసర్స్ అర్బిట్ టెక్నోలైఫ్స్ అండ్ హ్యాండీక్రాఫ్ట్స్ 07-08-2024 నాటికి రూ.85,59,458.49/- డిమాండ్ నోటీసు తేది: 22-06-2023	ఆస్తి నెం.1: హిమాయత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500029 లోని మున్సిపల్ నెం.3-6-431గల అవరణలోని "జమున ప్లాజా"గా తెలిసిన బిల్డింగ్‌లోని స్పేస్ నెం.7 కలిగిన 66.8 చ.గ.ల విడదీయలేని స్థల భాగంతో 1234 చ.అ.ల విస్తీర్ణపు మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం 103 మొత్తం భాగం మరియు సరిహద్దులు:తూర్పు:ఫ్లాట్ నెం.104, పడమర: ఫ్లాట్ నెం.102, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: దారి. ఆస్తి నెం.2: హిమాయత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500029 లోని మున్సిపల్ నెం.3-6-431 గల అవరణలోని "జమున ప్లాజా"గా తెలిసిన బిల్డింగ్‌లోని స్పేస్ నెం.9 కలిగిన 33.4చ.గ.ల విడదీయలేని స్థల భాగంతో 684 చ.అ.ల విస్తీర్ణపు రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం 204 మొత్తం భాగం మరియు సరిహద్దులు: మరియు సరిహద్దులు: తూర్పు: దారి, పడమర: ఫ్లాట్ నెం.203, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: దారి.	రూ.94,50,000/- (రూపాయలు తొంభైనాలుగు లక్షల యాభైవేలు మాత్రమే) ధరావత్తు డిపాజిట్ 10% రూ.9,45,000/- (రూపాయలు తొమ్మిది లక్షల నలభైఐదువేలు మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తం రూ.50,000/- (రూపాయలు యాభై వేలు మాత్రమే)

అమ్మకపు వివరణాత్మక నియమ నిబంధనల కొరకు దయచేసి ఓరిక్స్ లీజింగ్& ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్ అనగా: https://www.orixindia.com/leasing.php లో కల్పించిన లింకను రిఫర్‌చేయండి

సం/- అధీకృత అధికారి
ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

తేది: 09-08-2024

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

IDFC FIRST Bank

(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గమేట్ చేయబడినది)
CIN : L65110TN2014PLC097792
రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్‌ఎం టవర్స్, 8వ అంతస్తు, హారింగ్టన్ రోడ్, చెట్‌పేట్, చెన్నై-600031.
TEL: +91 44 4564 4000 | FAX: +91 44 4564 4022.

బహిరంగ ప్రకటన
బంగారం వేలం మరియు ఆహ్వాన ప్రకటన

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ నుండి అతను పొందిన బంగారు ఆభరణాలపై క్రెడిట్ సదుపాయానికిగాను బాకీపడిన మొత్తాన్ని చెల్లించడానికి దిగువ పేర్కొన్న రుణగ్రహీతకు నోటీసులు జారీ చేయబడ్డాయి. రుణగ్రహీత సదుపాయంలో బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలం చెందినందున, 20-08-2024 న తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల వేలం నిర్వహించడానికి మేము నిర్బంధించబడ్డాము. ఒకవేళ ఈ వేలంనుండి ఏదైనా మిగులు మొత్తం ఉంటే, దానిని సంబంధిత రుణగ్రహీతకు తిరిగి ఇవ్వబడుతుంది మరియు వేలం తరువాత ఏదేని లోటు ఏర్పడితే, మిగతా మొత్తాలను రుణగ్రహీత నుండి తగిన చట్టపరమైన చర్యల ద్వారా తిరిగి పొందబడుతుంది. ముందస్తు సమాచారం లేకుండా ఈ క్రింది ఖాతాను వేలం నుండి తొలగించే అధికారం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకుకు ఉంది. తదుపరిగా ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్చే హక్కును ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ కలిగి ఉంది.

రుణ ఖాతా నెంబరు	కస్టమర్ పేరు	బ్రాంచ్ పేరు
127690855	పిల్లా హేమంత్ సాయి	హైదరాబాద్ జెఎన్‌టియు బ్రాంచ్
109225928	తిర్తో దత్తా	హైదరాబాద్
145169925	మహ్మద్ సల్మాన్ అహ్మద్	హైదరాబాద్ టోలి చౌకి బ్రాంచ్

వేలం 20-08-2024న మ.12:00 నుండి మ.3:00 గంటల వరకు https://egold.auctiontiger.net ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహించబడుతుంది. ఈ ప్రచురణ ద్వారా సంబంధిత రుణగ్రహీతకు దీని ద్వారా తుది నోటీసు ఇవ్వబడింది మరియు షెడ్యూల్ వేలం తేదీకి ముందుగా పూర్తి వడ్డీ మరియు ఛార్జీలతో వసతి రీకాల్డ్ మొత్తాన్ని చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది, విఫలం చెందినచో ఆభరణాలు వేలం వేయబడతాయి. దయచేసి గమనించండి, సమయ పరిమితి కారణంగా అదే రోజున వేలం పూర్తి కాకపోతే, అదే నిబంధనలు మరియు షరతులపై తదుపరి 7 రోజుల్లో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను బ్యాంకు తిరిగి వేలంవేస్తుంది. కస్టమర్ మరణించినట్లయితే, వేలానికి సంబంధించిన అన్ని షరతులు అతని చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 12-08-2024, ప్రదేశం: హైదరాబాద్

Tyche Industries Limited

CIN;L72200TG1998PLC029809
H.No. C-21/A, Road No.9, Film Nagar, Jubilee Hills, Hyderabad, Telangana, Hyderabad - 500096

30 జూన్, 2024తో ముగిసిన 1వ త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఫలితాల నివేదిక

(రూ.లక్షల్లో) (ఇపిఎస్ మినహా)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంగనికి 30.06.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంగనికి 31.03.2024 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్‌ల నుండి పూర్తి ఆదాయం (నికర)	1552	1419.64	1705.1	6950.97
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల ఐటంలు మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	364.28	293.69	363.18	1662.86
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంలు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	364.28	293.69	363.18	1662.86
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంలు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	272.56	210.15	271.5	1224.27
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	272.56	192.56	271.5	1206.68
ఈక్విటీ వాటా మూలధనం (వాటా ఒక్కింటికి చెల్లించిన విలువ రూ.10/-)	1,024.53	1,024.53	1,024.53	1024.53
వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ వాటాకు రూ.10/- చొప్పున) కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు				
(ఎ) బేసిక్:	2.66	1.88	2.65	11.78
(బి) డైల్యూటెడ్:	2.66	1.88	2.65	11.78

1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 (సవరించినట్లు)లోని రెగ్యులేషన్ 33 యొక్క ప్రజంటేషన్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్‌ను అనుసరించి మరియు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద నిర్దేశించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌ను అనుసరించి పై ఆర్థిక ఫలితాలు సిద్ధం చేయబడినవి.
2) 30.06.2024తో ముగిసిన త్రైమాసికంకొరకు పై ఆడిట్‌చేయని ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 10 ఆగస్టు, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
3) 30.06.2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆర్థిక ఫలితాల యొక్క పరిమిత సమీక్షను చట్టబద్ధమైన ఆడిటర్లు నిర్వహించారు.
4) ఫలితాలు కంపెనీ వెబ్‌సైట్: www.tycheindustries.net పై మరియు బిఎస్‌ఇ వెబ్‌సైట్: www.bseindia.comలో కూడా అందుబాటులో వున్నాయి.
5) కంపెనీ ప్రత్యేకంగా ఒకేఒక రిపోర్టబుల్ బిజినెస్ సెగ్మెంట్ అనగా 'ఫార్మాస్యూటికల్స్'ను నిర్వహిస్తున్నది.
6) గత కాలవ్యవధి కొరకు అంకెలు ప్రస్తుత కాలవ్యవధి కొరకు అవసరమైనచోట అంకెలు రీ-గ్రూప్ చేయబడినవి/ రీ-అరెంజ్ చేయబడినవి.
7) ముగిసిన త్రైమాసికం కొరకు అమ్మకాలు రూ.1088.61 లక్షల ఎక్స్‌పోర్ట్ అమ్మకాలతో కూడివున్నాయి.
8) 31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు అంకెలు అనునవి పూర్తి ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆడిట్‌చేసిన అంకెలు మరియు సంబంధిత ఆర్థిక సంవత్సరానికి తొమ్మిది నెలల వరకు ఆడిట్‌చేయని ప్రచురించిన అంకెల మధ్య బ్యాలెన్సింగ్ అంకెలు.

For and on behalf of Board of Directors of Tyche Industries Limited
సం/-జి.గణేష్ కుమార్
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10-08-2024

CITI PORT FINANCIAL SERVICES LIMITED

CIN: L65991TG1992PLC065867
Registered Office: H.No. 64&71(O), 255 & 256 (N) FLAT NO 5C, 5th FLOOR, DOYEN HABITAT, SRINAGAR COLONY, Hyderabad-73

30.06.2024తో ముగిసిన మొదటి త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలు

సెబీ (ఎల్‌ఓ.డిఆర్) రెగ్యులేషన్స్, 5015 యొక్క రెగ్యులేషన్ 47(1) (బి) (రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	9.08	17.15	6.82
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపు గల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	0.86	0.76	1.07
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	0.86	0.76	1.07
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	0.65	0.57	0.80
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	0.65	0.57	0.80
6	ఈక్విటీ వాటా మూలధనం	310	310	310
	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లు రిజర్వులు (రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)	0	0	0
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-ల చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)			
	1. బేసిక్:	0.02	0.020	0.03
	2. డైల్యూటెడ్:	0.02	0.020	0.03

గమనిక : సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేయబడిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మేట్ యొక్క సారాంశం పై విధంగా వున్నవి. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజి యొక్క వెబ్‌సైట్ పై అందుబాటులో వున్నాయి.

For CITI PORT FINANCIAL SERVICES LIMITED
సం/-
ఎంజమూరి పార్థసారథి
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 11-08-2024

GOWRA LEASING & FINANCE LIMITED

GOWRA GROUP

Regd. Office : No.501, 5th Floor, Gowra Grand, #1-8-384 & 385, S.P.Road, Begumpet, Secunderabad - 500003.
CIN : L65910TG1993PLC015349

30.06.2024తో ముగిసిన త్రైమాసికానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన ప్రస్తుత త్రైమాసికం 30.06.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన గత త్రైమాసికం 30.06.2023 (ఆడిట్‌చేయనివి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	73.26	443.2	242.25
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	53.65	290.16	143.9
3	పన్నుకు ముందు కాలవ్యవధికు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	53.65	290.16	143.9
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (అసాధారణ ఐటంల తరువాత)	40.14	221.10	107.88
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమీకృత ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	40.14	221.10	107.88
6	ఈక్విటీ వాటా మూలధనం	300.03	300.03	300.03
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా (రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహా) రిజర్వులు	1435.07 (as on 31.03.2024)	1435.07 (as on 31.03.2024)	1213.97 (as on 31.03.2023)
8	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తరువాత) (రూ.10/- చొప్పున) (వార్షికం కానివి)			
	బేసిక్ :	1.34	7.37	3.60
	డైల్యూటెడ్ :	1.34	7.37	3.60

గమనిక: సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్‌రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలుచేసిన త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసికం/వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్లు (http://www.gowraleasing.com/financial-results.php)పై అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఆదేశానుసారం
for GOWRA LEASING & FINANCE LTD.
సం/- (గౌర శ్రీనివాస్)
మేనేజింగ్ డైరెక్టర్
DIN : 00286986

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 10-08-2024

AUROBINDO PHARMA LIMITED

(CIN - L24239TG1986PLC015190)
Regd. Office: Plot No.2, Maithrivihar, Ameerpet, Hyderabad - 500 038, Telangana, India.
Tel: +91 (40) 66721200 **Fax:** +91 40 23741080 **Email:** info@aurobindo.com

30.06.2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక

(పూర్తి మొత్తాలు రూ.మిలియన్లలో, పేర్కొనపోతే)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	75,670.2	290,018.7	68,505.2
2	కాలవ్యవధి కొరకు నికర లాభం (పన్ను మరియు మినహాయింపుగల ఐటెంలకు ముందు)	13,238.9	45,718.5	8,817.8
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల ఐటంల తరువాత)	13,238.9	43,799.9	8,120.3
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల ఐటంల తరువాత)	9,182.2	31,689.7	5,697.1
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు (కంప్రైసింగ్ లాభం/ (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	8,771.7	32,681.3	5,393.4
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.1/- చొప్పున)	585.9	585.9	585.9
7	ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల్లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ (రివాల్యువేషన్ రిజర్వు మినహాయించి)		297,842.1	
8	గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్‌షీట్‌లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ (రివాల్యువేషన్ రిజర్వు మినహాయించి)		మార్చి 31, 2024 వరకు 297,842.1	
9	వాటా ఒక్కింటికి రాబడి రూ.1/-చొప్పున	(వార్షికం కానివి)	(వార్షికం)	(వార్షికం కానివి)
	(ఎ) బేసిక్: (రూ.లో)	15.69	54.16	9.74
	(బి) డైల్యూటెడ్ (రూ.లో)	15.69	54.16	9.74

30.06.2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల నివేదిక

(పూర్తి మొత్తాలు రూ.మిలియన్లలో, పేర్కొనపోతే)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	24,600.9	106,456.4	23,908.2
2	కాలవ్యవధి కొరకు నికర లాభం (పన్ను మరియు మినహాయింపుగల ఐటెంలకు ముందు)	4,462.4	24,029.2	4,264.4
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల ఐటంల తరువాత)	3,290.4	19,001.0	3,183.2
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల ఐటంల తరువాత)	-	724.9	240.5
5	కాలవ్యవధి కొరకు నిలిచిపోయిన ఆపరేషన్ల నుండి పన్ను తరువాత లాభం	-	540.4	179.5
6	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు (కంప్రైసింగ్ లాభం/ (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	3,286.2	19,524.5	3,377.4
7	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.1/- చొప్పున)	585.9	585.9	585.9
8	ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల్లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ (రివాల్యువేషన్ రిజర్వు మినహాయించి)		196,642.3	
9	గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్‌షీట్‌లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ (రివాల్యువేషన్ రిజర్వు మినహాయించి)		మార్చి 31, 2023 వరకు 196,642.3	
10	వాటా ఒక్కింటికి రాబడి రూ.1/-చొప్పున	(వార్షికం కానివి)	(వార్షికం)	(వార్షికం కానివి)
	కొనసాగుతున్న ఆపరేషన్లు			
	(ఎ) బేసిక్: (రూ.లో)	5.62	32.43	5.43
	(బి) డైల్యూటెడ్ (రూ.లో)	5.62	32.43	5.43
	నిలిచిపోయిన ఆపరేషన్లు			
	(ఎ) బేసిక్: (రూ.లో)	-	0.92	0.31
	(బి) డైల్యూటెడ్ (రూ.లో)	-	0.92	0.31
	మొత్తం ఆపరేషన్లు			
	(ఎ) బేసిక్: (రూ.లో)	5.62	33.35	5.74
	(బి) డైల్యూటెడ్ (రూ.లో)	5.62	33.35	5.74

గమనికలు: సెబీ (లిస్టింగ్ అబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజిలతో దాఖలుచేయబడిన ముగిసిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక వివరాలు యొక్క సారాంశం పై విధంగా వున్నది. ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజి(లు) వెబ్‌సైట్లు అనగా www.bseindia.com, www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.aurobindo.com నందు అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
Aurobindo Pharma Limited
సం/-
కె.నిత్యానంద రెడ్డి
వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10 ఆగస్టు, 2024

www.aurobindo.com

అదానీ గ్రూపులో సెబీ చీఫ్ పెట్టుబడులు

భర్త కూడా వాటాదారే

- వాటాల నికర విలువ రూ. 83 కోట్లు
- అందుకే చర్యల్లేవు
- షెల్ కంపెనీలకు సొమ్ము తరలించినా మౌనం వహించారు
- బాంబు పేల్చిన హిండెన్‌బర్గ్





న్యూఢిల్లీ : అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రిసెర్చ్ సంస్థ అదానీ గ్రూపు కంపెనీపై శనివారం రాత్రి మరో బాంబు పేల్చింది. అదానీ గ్రూపుతో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) ఛైర్‌పర్సన్ మాధబి పూరి బచ్‌కు ఉన్న సంబంధాలను బహిర్గతం చేసింది. బెర్ముడా, మారిషస్‌కు చెందిన కొన్ని విదేశీ కంపెనీల్లో గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీ నియంత్రణలో ఉన్నాయని, వీటిలో సెబి ఛైర్‌పర్సన్, ఆమె భర్త ధావల్ బచ్‌కు వాటాలు ఉన్నాయని తెలిపింది. ఈ దంపతుల వాటాల నికర విలువ సుమారు రూ.83 కోట్ల వరకూ ఉండవచ్చునని చెప్పింది. అదానీ గ్రూపుకు వ్యతిరేకంగా గత సంవత్సరం జనవరిలో తాను ఇచ్చిన నివేదికపై చర్యలకు ఈ కారణంతోనే సెబీ విముఖత చూపిందని వివరించింది. అయితే ఈ ఆరోపణలను సెబీ ఛైర్‌పర్సన్, ఆమె భర్త తోసిపుచ్చారు. ఇవి నిరాధార ఆరోపణలని అంటూ హిండెన్‌బర్గ్ తమ వ్యక్తిత్వ హననానికి పాల్పడుతోందని మండిపడ్డారు. సెబీ చీఫ్‌పై హిండెన్‌బర్గ్ పది ప్రధాన ఆరోపణలు చేసింది. ఆ వివరాలు...

షెల్ కంపెనీలకు నిధుల తరలింపు

అదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ నివేదిక ఇచ్చి 18 నెలలు గడిచాయి. అదానీ గ్రూప్ సంస్థల వాటాల విలువను కృత్రిమంగా పెంచేందుకు మారిషస్ ఫండ్లను ఉపయోగించారు. వీటిలో సెబీ చీఫ్, ఆమె భర్త వాటాలు కొనుగోలు చేశారు. మారిషస్, ఆఫ్‌షోర్ షెల్ కంపెనీల వివరాలను అదానీ గ్రూపు బయటపెట్టినప్పటికీ సెబీ ఎలాంటి ఆసక్తి చూపకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. అదానీ డైరెక్టర్ ఒకరు ఇండియా ఇన్ఫోలైన్ లిమిటెడ్ (ఐఐఎఫ్ఎల్) ద్వారా 'ఐపీఈ ప్లస్ ఫండ్' పేరిట మారిషస్‌లో ఓ చిన్న ఆఫ్‌షోర్ ఫండ్‌ను ఏర్పాటు చేశారని హిండెన్‌బర్గ్ ఆరోపించింది. అదానీ గ్రూపు సొమ్మును గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీ ఆ ఫండ్‌లోకి తరలించారు. అందుకోసం విద్యుత్ పరికరాల కొనుగోలు ఇన్వాయిస్‌ను పెంచి చూపారు. దానిని భారతీయ మార్కెట్‌లో పెట్టుబడికి ఉపయోగించారు. నిధుల తరలింపు కోసం అదానీ గ్రూపు ఉపయోగించుకున్న రెండు ఆఫ్‌షోర్ ఫండ్స్‌లో సెబీ చీఫ్, ఆమె భర్త వాటాలు కొనుగోలు చేశారని విజిల్‌బ్లోయర్ పత్రాల ద్వారా తెలుస్తోందని హిండెన్‌బర్గ్ అంటోంది. అదానీ ఆఫ్‌షోర్ ఫండ్స్‌లో ఎవరు పెట్టుబడులు పెట్టారో సెబీ కనుగొనలేక పోయిందని సుప్రీంకోర్టు తెలిపింది. గత సంవత్సరం హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదికలో ఆ పెట్టుబడిదారుల సమాచారం ఉంది. అయితే దానిని సెబీ ఛైర్‌పర్సన్ పరిశీలించలేదు.

> **జీతం కంటే ఆ రాబడే అధికం**
>
> తన భర్త డైరెక్టర్‌గా ఉన్న భారతీయ కన్సల్టింగ్ కంపెనీ అరోగా అడ్వయిజరీలో మాధబి బచ్‌కు 99 శాతం వాటాలు ఉన్నాయని హిండెన్‌బర్గ్ ఆరోపించింది. 2022లో ఈ సంస్థ కన్సల్టెంగ్ సేవల ద్వారా 261,000 డాలర్లు ఆర్జించిందని, సెబీలో ఆమె పొందే జీతం కంటే ఇది 4.4 రెట్లు అదనమని తెలిపింది.

ఆఫ్‌షోర్ సింగపూర్ సంస్థపై ఆసక్తి

ఈయూ రీసర్జెంట్ ఫండ్, ఎమర్జింగ్ ఇండియా ఫోకస్ ఫండ్ పేరిట భారతీయ సంతతికి చెందిన అదానీ వాటాదారులే ఐఐఎఫ్ఎల్‌ను నిర్వహించారని, వారిపై కూడా సెబీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని హిండెన్‌బర్గ్ తెలిపింది. 2017 ఏప్రిల్ నుండి 2022 మార్చి వరకూ మాధబి బంచ్ సెబీలో హోల్‌టైమ్ సభ్యురాలు. అరోగా పార్ట్‌నర్స్ అనే ఆఫ్‌షోర్ సింగపూర్ కన్సల్టింగ్ సంస్థపై ఆమె నూరు శాతం ఆసక్తి చూపారు. సెబీ ఛైర్‌పర్సన్‌గా నియమితురాలు అయిన రెండు వారాల తర్వాతే... అంటే 2022 మార్చి 16న ఆమె తన వాటాలను భర్త ధావల్ బచ్‌కి బదిలీ చేశారని హిండెన్‌బర్గ్ ఆరోపిస్తోంది. ధావల్ బచ్ 2019లో బ్లాక్‌స్టోన్ కంపెనీ సీనియర్ సలహాదారుగా నియమితులయ్యారు. అప్పుడు ఆమె సెబీలో హోల్‌టైమ్ సభ్యురాలుగా ఉన్నారు. లింకెడిన్‌లో ధావల్ బచ్ ప్రొఫైల్‌ను పరిశీలించగా...రియల్ ఎస్టేట్‌లో కానీ, క్యాపిటల్ మార్కెట్లలో కానీ ఆయన ఎన్నడూ ఫండ్ కోసం పనిచేయలేదని తేలింది.

నిరాధారం : సెబీ ఛైర్‌పర్సన్

హిండెన్‌బర్గ్ తనపై చేసిన ఆరోపణలకు ఆధారాలు లేవని, దాని నివేదిక దూషణలతో కూడి ఉన్నదని మాధబి పురి బచ్ ఓ ప్రకటనలో తెలిపారు. తమకు సంబంధించిన అన్ని ఆర్థిక పత్రాలను ఎవరికైనా, ఏ సంస్థకైనా చూపేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. హిండెన్‌బర్గ్ తమ వ్యక్తిత్వ హననానికి పాల్పడడం విచారకరమని ఆమె వాపోయారు.

వాస్తవాన్ని మరుగుపరచి...

ధావల్ బచ్ బ్లాక్‌స్టోన్ కంపెనీ సీనియర్ సలహాదారుగా, ఆయన భార్య సెబీ అధికారిగా ఉన్న సమయంలో బ్లాక్‌స్టోన్ సంస్థ మైండ్‌స్పేస్ అండ్ నెక్సస్ సెలక్ట్ ట్రస్టును స్పాన్సర్ చేసింది. ఇది భారత్‌లో ఐపీఓకు సెబీ అనుమతి పొందిన రెండవ, నాలుగవ రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ (రెయిట్). బ్లాక్‌స్టోన్‌కు ధావల్ బచ్ సీనియర్ సలహాదారుగా ఉన్నప్పుడు రెయిట్ నిబంధనల్లో గణనీయమైన మార్పులకు సెబీ అనుమతి ఇచ్చింది. రెయిట్‌ను 'భవిష్యత్తులో తన అనుకూల ఉత్పత్తులు'గా మాధబి బచ్ అభివర్ణించారు. దానిలో మదుపు చేయాల్సిందిగా పెట్టుబడిదారులను ప్రోత్సహించారు. ఈ పెట్టుబడుల కారణంగా తన భర్త సీనియర్ సలహాదారుగా ఉన్న బ్లాక్‌స్టోన్ కంపెనీ లబ్ధి పొందుతుందన్న వాస్తవాన్ని మాత్రం ఆమె దాచిపెట్టారు.

సెబీ చీఫ్ తప్పుకోవాలి

అదానీ గ్రూప్ అక్రమాలపై జేపీసీతో విచారణ

సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో డిమాండ్

న్యూఢిల్లీ : ఇంతకు ముందు అదానీ కంపెనీల షేర్ల ధరల కృత్రిమ పెంపు బాగోతాన్ని బయటపెట్టిన హిండెన్స్‌బర్గ్ రిసెర్చి సంస్థ ఇప్పుడు భారతీయ సెక్యూరిటీ అండ్ స్టాక్ ఎక్స్ఛేంజ్ బోర్డు (ఎస్ఈబీఐ) ఛైర్‌పర్సన్ మాధవి పురి బచ్‌పై ఆధారాలతో సహా ఆరోపణలు చేసినందున, దీనిపై తగు దర్యాప్తు జరిగేంతవరకు సెబీ ఛైర్‌పర్సన్ పదవి నుంచి ఆమె తప్పుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఆ పార్టీ పొలిట్‌బ్యూరో ఆదివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. మాధబి పురి, ఆమె భర్తకు అదానీ గ్రూపులోని షాడో కంపెనీల్లో వాటాలున్నాయని పరిశోధనా సంస్థ ఆధారాలతో సహా బయటపెట్టింది. తాజా నివేదిక ప్రకారం అదానీ గ్రూప్ ఛైర్మెన్ గౌతమ్ అదానీ సోదరుడు, బిలియనీర్ వినోద్ అదానీతో సంబంధం ఉన్న బెర్ముడా, మారిషస్‌లోని షాడో కంపెనీలలో మాధబి పురి, ఆమె భర్త ధవల్ బచ్ ఉన్నారు. అదానీ గ్రూప్ స్టాక్ మార్కెట్‌లో అవకతవకలకు సంబంధించిన మొత్తం వ్యవహారంపై దర్యాప్తునకు జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలని పొలిట్‌బ్యూరో మరోసారి డిమాండ్ చేసింది.

దర్యాప్తు జరపాల్సిందే

అదానీ గ్రూప్, సెబీ చీఫ్‌పై చర్యలు చేపట్టాలి

హిండెన్‌బర్గ్ నివేదికపై ప్రతిపక్షాల డిమాండ్

న్యూఢిల్లీ : హిండెన్‌బర్గ్ రిసెర్చ్ తాజా నివేదిక దేశంలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. అదానీ గ్రూపులో సెబీ ఛైర్‌పర్సన్, ఆమె భర్త వాటాలు కొనుగోలు చేశారంటూ హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణ నేపథ్యంలో ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. అదానీ గ్రూపుపై సెబీ జరుపుతున్న విచారణలో పరస్పర విరుద్ధ ప్రయోజనాలు ఉన్నాయని, వాటిని తొలగించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అదానీ గ్రూప్ కుంభకోణాలపై, సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పురి బుచ్ క్రోనీ క్యాపిటలిజంపై తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశాయి.

హిండెన్‌బర్గ్ నివేదికపై వెంటనే దర్యాప్తు చేపట్టకుండా మోడీ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. 'అదానీ గ్రూప్ అనేక అవకతవకలకు పాల్పడుతున్నప్పటికీ దర్యాప్తు విషయంలో సెబీ ఆసక్తి చూపకపోవడానికి కారణం ఏమిటో ఇప్పుడు అర్థమైంది. దీనిని సుప్రీంకోర్టు నిపుణులు కూడా గమనించలేకపోయారు. గత సంవత్సరం జనవరిలో అదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ ఓ నివేదికను వెలువరించింది. ఈ గ్రూపు జరిపిన 13 అనుమానాస్పద లావాదేవీలపై దర్యాప్తు చేస్తున్నామని సుప్రీంకోర్టు నిపుణుల కమిటీకి సెబీ తెలిపింది. అయితే ఇప్పటికీ అది పూర్తి కాలేదు. ఆగస్టు 12వ తేదీ వరకూ పార్లమెంట్ సమావేశాలు జరుగుతాయని మోడీ ప్రభుత్వం తొలుత చెప్పింది. అయితే 9వ తేదీ నాడే సమావేశాలను నిరవధికంగా వాయిదా వేశారు. దీనికి కారణమేమిటో ప్రజలకు ఇప్పుడు అర్థమవుతోంది' అని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ ఎత్తిపొడిచారు. సెబీ చీఫ్, ఆమె భర్తపై హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలపై కూలంకషంగా దర్యాప్తు జరపాలని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ డిమాండ్ చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు సంతృప్తికరమైన వివరణలు ఇవ్వాలని, లేకుంటే దర్యాప్తు జరపాలని ఆయన కోరారు.

అదానీ గ్రూపులో సెబీ చీఫ్ పెట్టుబడుల వ్యవహారాన్ని చూస్తుంటే క్రోనీ క్యాపిటలిజం స్పష్టంగా కన్పిస్తోందని తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మహువా మొయిత్రీ తెలిపారు. సెబీ చీఫ్‌పై ఈడీ, సీబీఐ దర్యాప్తు జరుపుతాయా అని ఆమె ప్రశ్నించారు. గతంలో అదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలను పునఃసమీక్షించాలని సుప్రీంకోర్టును కోరారు.

అదానీ గ్రూపు కంపెనీల వివరాలు కోరుతూ సెబీకి గతంలో తాను లేఖ రాశానని, అయితే దానికి ఆ సంస్థ ఎందుకు సమాధానం ఇవ్వలేదో ఇప్పుడు అర్థమవుతోందని శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) నాయకురాలు ప్రియాంక చతుర్వేది వ్యాఖ్యానించారు. హిండెన్‌బర్గ్ నివేదిక చూస్తుంటే ఈ వ్యవహారంలో సెబీ చీఫ్ ప్రమేయం ఉన్నట్లు కన్పిస్తోందని అదే పార్టీ ప్రతినిధి ఆనంద్ దూబే అన్నారు. ఇప్పుడు ఎవరు విచారణ జరుపుతారన్నదే ప్రశ్న అని అంటూ పార్లమెంట్ సమావేశాలను ముగించిన తీరు చూస్తుంటే ఏదో తప్పు జరిగినట్లు కన్పిస్తోందని చెప్పారు.

నెటిజన్ల విసుర్లు

అదానీ గ్రూపు కంపెనీలో సెబీ ఛైర్‌పర్సన్, ఆమె భర్త పెట్టుబడులు పెట్టారని, అందుకే తాను ఇచ్చిన నివేదికపై సెబీ ఎలాంటి చర్య తీసుకోలేదని హిండెన్‌బర్గ్ చేసిన తాజా ఆరోపణపై నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. 'హిండెన్‌బర్గ్ నివేదిక ఇచ్చిన కొన్ని నిమిషాలలోనే సెబీ ఇండియా తన ట్విటర్ ఖాతాను మూసేసింది. భయానక వాతావరణం కన్పిస్తోంది' అని రోషన్ రాయ్ అనే నెటిజన్ ఎక్స్‌లో వ్యాఖ్యానించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సెబీ చీఫ్ మాధబి బచ్...ఈ ఇద్దరు మహిళలు కలిసి ఒంటిచేత్తో దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని సన్నీ దాస్ అనే నెటిజన్ మండిపడ్డారు. ఆయన నిర్మల, మాధబి బచ్ కలిసి ఉన్న ఫొటోను కూడా పోస్ట్ చేశారు.

ఉన్నత ఆలోచనలతోనే అద్భుతమైన విజయాలు : భట్టి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

25 శాతం మంది విద్యార్థులకు ఉచిత విద్య నైతిక విధానం బోధనా అంశంగా ఉండడం గొప్ప విషయమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఆయన తిరుపతిలోని శ్రీ సాయినాథ్‌నగర్‌లో ఏర్పాటుచేసిన మోహన్‌బాబు యూనివర్సిటీ మొదటి స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. టీం స్పిరిట్‌తో పని చేసినప్పుడు అద్భుత విజయాలు సాధిస్తారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రాడ్యుయేట్ పట్టాలు అందించారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న ప్రతి విద్యార్థికి అభినందనలు తెలిపారు. ఇకనుంచి మీ జీవితంలో కొత్త అధ్యాయాలు ప్రారంభమవుతాయని చెప్పారు. ఒక్కడిగా బతకడం గొప్ప విషయం కాదనీ, మనం బతుకుతూ 10 మందిని బతికించడం చాలా గొప్ప విషయమని చెప్పారు. పోటీ ప్రపంచంలో ఎదుటివారిని ఓడించడం కష్టమైన పని కాదు... ఎదుటివారిని ఓడించి గెలవడం ఒకటే ముఖ్యం కాదు. ఎదుటివారి మనసు గెలవడం ముఖ్యమన్నారు. రాజ్యాంగంలోని సమానత్వం, సౌభ్రాతృత్వం అంశాలను ముందుకు తీసుకుపోయేందుకు మోహన్ బాబు ప్రయత్నిస్తున్నారని అభినందించారు.



తెలంగాణకు కాంగ్రెస్, బీజేపీ అన్యాయం చేస్తున్నాయి

ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శ

నవతెలంగాణ-సిద్దిపేట

ఆరు గ్యారంటీలతో అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుందని, బీజేపీకి 8 సీట్లు ఇస్తే తెలంగాణకు గుండు సున్నా ఇచ్చిందని, ఆంధ్రా తీపి అయిందని, తెలంగాణ చేదు అయ్యిందా అని ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 229 మందికి రూ.56 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఎల్లప్పుడూ తమకు అందుబాటులో ఉంటానని తెలిపారు. పింఛను రాక అవ్వతాతలు అరిగోస పడుతున్నారని, రైతు బంధు రాక రైతులు ఆందోళన చెందుతున్నారని, నిరుద్యోగ యువతను ఉద్యోగాల పేరిట మోసం చేసిందని ఆరోపించారు. కేసీఆర్ ఆడపిల్ల పెండ్లికి కళ్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయలు, బిడ్డ ప్రసవానికి పోతే కేసీఆర్ కిట్ వస్తుండే, కానీ లక్ష రూపాయలు తులం బంగారం ఇస్తా అని ప్రగల్భాలు పలికి.. అధికారంలోకి వచ్చాక తులం బంగారం తుస్‌మనిపించారని, ఇచ్చే లక్ష రూపాయలు.. రాక 8 నెలలు అవుతుందని అన్నారు. కేసీఆర్ రైతు బంధు పేరుతో కేసీఆర్ రూ. 5 వేలు ఇస్తే.. దాన్ని భరోసా కింద మార్చి రూ.7,500 ఇస్తామని గొప్పలు చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. మహిళకు ఇస్తామన్న రూ.2500 ముచ్చట లేదని అన్నారు. మద్యంపై గతేడాది కంటే రూ.7,300 కోట్లు బడ్జెట్ ఎందుకు పెంచారని ప్రశ్నించారు. మేడిగడ్డలో రెండు పిల్లర్స్ కూలిపోతే కాళేశ్వరం మొత్తం కూలి పోయిందన్నారని, కాళేశ్వరం కూలిపోతే రంగనాయక సాగర్‌లోకి నీళ్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. త్వరలోనే సిద్దిపేట నియోజకవర్గంలో ప్రతి చెరువు, కుంటను గోదావరి జలాలతో నింపుతామని తెలిపారు. సిద్దిపేట జిల్లా, గోదావరి జలాలు, రైలు, మెడికల్ కాలేజ్ అన్ని కేసీఆర్, బీఆర్ఎస్‌తోనే సాధ్యమయ్యాయని స్పష్టంచేశారు. తమది సిద్దిపేటని గర్వంగా చెప్పుకొనే అభివృద్ధిని చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అసంఘటిత కార్మికులు 29.8 కోట్ల మంది


ఈ-శ్రామ్ పోర్టల్‌లో నమోదు

ముంబయి: అసంఘటిత కార్మికుల సమగ్ర జాతీయ డేటాబేస్‌ను రూపొందించడం కోసం 2021లో కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఈ-శ్రామ్ పోర్టల్‌ని ప్రారంభించింది. ఈ-శ్రామ్‌పోర్టల్ అసంఘటిత కార్మికులకు యూనివర్సల్ అకౌంట్ నంబర్ (యూఏఎన్), ఈ-శ్రామ్ కార్డులను అందించటం ద్వారా రిజిస్టర్ చేసుకోవటానికి, వారికి మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించబడింది. గతనెల 26 నాటికి 29.8 కోట్ల మంది అసంఘటిత కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్‌లో స్వీయ-డిక్లరేషన్ ప్రాతిపదికన నమోదు చేసుకున్నారు. ఈ-శ్రమ్ కార్డులను పొందారు. అసంఘటిత కార్మికులకు నైపుణ్యం పెంపుదల, అప్రెంటిస్‌షిప్ అవకాశాలను అందించటానికి ఈ-శ్రామ్ నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ స్కిల్ ఇండియా డిజిటల్ పోర్టల్‌తో అనుసంధానించబడింది.

పట్టు కోసం పాట్లు

రాజ్యసభలో మెజారిటీకి బీజేపీ తంటాలు

న్యూఢిల్లీ : లోక్‌సభలో సాధారణ మెజారిటీకి ఆమడ దూరంలో నిలిచి మిత్రపక్షాల మద్దతుపై ఆధారపడుతున్న బీజేపీ, ఇప్పుడు రాజ్యసభపై పట్టు కోసం తంటాలు పడుతోంది. కీలక బిల్లులను ఆమోదింపజేసుకోవడం కోసం ఎగువసభలో మెజారిటీ సాధించాలని ప్రయత్నిస్తోంది. సెప్టెంబరులో రాజ్యసభలోని 12 స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయి. వీటిలో అత్యధిక స్థానాలను గెలుచుకొని, ఎగువసభలో ఆధిపత్యం చెలాయించేందుకు బీజేపీ వ్యూహాలు రచిస్తోంది. వక్ఫ్ సవరణ బిల్లు సహా పలు కీలక బిల్లులు ఆమోదం పొందాలంటే రాజ్యసభలో మెజారిటీ సాధించడం బీజేపీకి తప్పనిసరి.



ఎగువసభలో ప్రస్తుతం ఉన్న 229 స్థానాలలో బీజేపీకి 87 మాత్రమే ఉన్నాయి. భాగస్వామ్య పక్షాలతో కలిపి ఎన్డీఏ బలం 105కు చేరింది. ఆరుగురు నామినేటెడ్ సభ్యులు ఎలాగూ అధికార పక్షానికే ఓటు వేస్తారు కనుక ప్రభుత్వ పక్షాన 111 మంది సభ్యులు ఉంటారు. సాధారణ మెజారిటీకి 115 మంది సభ్యుల మద్దతు అవసరమవుతుంది. అంటే ప్రస్తుతం మెజారిటీకి ప్రభుత్వం నాలుగు స్థానాల దూరంలో ఉంది. కాంగ్రెస్‌కు 26 మంది సభ్యులు ఉండగా మిత్రపక్షాల బలం 58. అంటే ఇండియా కూటమి మొత్తం బలం 84. ఇక వైసీపీకి చెందిన 11 మంది, బీజేడీకి చెందిన 8 మంది ఏ కూటమికీ చెందరు. తొమ్మిది రాష్ట్రాల నుండి 12 స్థానాలకు వచ్చే నెల 3వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. జమ్మూకాశ్మీర్ నుండి నలుగురు ఎగువసభకు ఎన్నిక కావాల్సి ఉంది. అయితే అక్కడ శాసనసభ లేకపోవడంతో ఎన్నికలు జరగవు. దీంతో రాజ్యసభ సభ్యుల సంఖ్య 241కి తగ్గుతుంది. రాజ్యసభలో మొత్తం 245 స్థానాలు ఉన్నాయి. కేంద్ర మంత్రులు పీయుష్ గోయల్, సర్బానంద సోనోవాల్, జ్యోతిరాదిత్య సింధియా సహా పలువురు రాజ్యసభ సభ్యులు లోక్‌సభకు ఎన్నిక కావడంతో ఎగువసభలో వారి స్థానాలు ఖాళీగా ఉన్నాయి. మొత్తంమీద ఎగువసభలో 10 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. తెలంగాణ, ఒడిషా రాష్ట్రాల నుండి రెండు స్థానాలకు ఉప ఎన్నికలు జరగాల్సి ఉంది. బీఆర్ఎస్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు కాంగ్రెస్ పార్టీలో చేరి, తన సభ్యత్వానికి రాజీనామా చేశారు. అలాగే ఒడిషాలో బీజేడీ ఎంపీ మమతా మొహంతా తన రాజ్యసభ స్థానానికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. దీంతో ఆ స్థానం కూడా ఖాళీ అయింది. గోయల్, సోనోవాల్, సింధియాతో పాటు రాజ్యసభ సభ్యులైన కామాఖ్య ప్రసాద్ తాసా (బీజేపీ), మిషా భారతి (ఆర్జేడీ), వివేక్ ఠాకూర్ (బీజేపీ), దీపేందర్ సింగ్ హుడా (కాంగ్రెస్), ఉదయన్‌రాజె భోస్లే (బీజేపీ), కేసీ వేణుగోపాల్ (కాంగ్రెస్), విప్లవ్ కుమార్ దేవ్ (బీజేపీ) లోక్‌సభకు ఎన్నికవడంతో ఆ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి.

అందరినీ కలిపేదే కులం

- సేవ, సంస్కరణల ముసుగులో మిషనరీలు
- విభజన రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్
- కుల వ్యవస్థను సమర్థిస్తూ ఆర్ఎస్ఎస్ పత్రిక సంపాదకీయం

న్యూఢిల్లీ : కుల వ్యవస్థను ఆర్ఎస్ఎస్ అనుబంధ పంచజన్య వార పత్రిక సమర్థించింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కులంపై బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ ఇటీవల పార్లమెంటులో చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో పాంచజన్య పత్రిక తన తాజా సంచికలో కుల వ్యవస్థను సమర్థిస్తూ సంపాదకీయం రాసింది. భారతీయ సమాజంలో కులం అనేది ఏకీకృత కారకమని ఆ సంపాదకీయం తెలిపింది. దీనిని మొఘలులు అర్థం చేసుకోలేకపోయరని, బ్రిటీష్ వారు తమ దురాక్రమణకు దానిని అవరోధంగా భావించారని చెప్పింది.

'కుల వ్యవస్థ ఓ గొలుసు లాంటిది. వృత్తి, సంప్రదాయాన్ని బట్టి కులాల వర్గీకరణ తర్వాత దేశంలోని వివిధ తరగతులను అది కలుపుతుంది. పారిశ్రామిక విప్లవం అనంతరం కుల వ్యవస్థను పెట్టుబడిదారులు దేశ రక్షణకు కాపలాదారుగా భావించారు' అని పాంచజన్య వార పత్రిక సంపాదకుడు హితేష్ శంకర్ తన సంపాదకీయంలో రాశారు.

కుల వ్యవస్థ అనేది అక్రమణదారులకు ఎప్పుడూ లక్ష్యంగానే ఉంటోందని ఆయన వాదించారు. 'మొఘలులు ఆయుధ బలంతో దానిని లక్ష్యంగా చేసుకున్నారు. మిషనరీలు సేవ, సంస్కరణ ముసుగులో చేశారు. ఒకరి కులాన్ని వంచించడం అంటే దేశాన్ని వంచించడమేనన్న విషయాన్ని భారతీయ సమాజం అర్థం చేసుకుంది. ఈ ఏకీకృత సమీకరణను మొఘలుల కంటే మిషనరీలు బాగా అర్థం చేసుకున్నాయి. భారత్, దాని ఆత్మగౌరవాన్ని దెబ్బతీయాలంటే ముందుగా కుల వ్యవస్థ అనే ఏకీకృత కారకాన్ని నాశనం చేయాలని మిషనరీలు గ్రహించాయి' అని వివరించారు. కుల వ్యవస్థపై మిషనరీలకు ఉన్న ఈ అవగాహనను బ్రిటీష్ వారు తమ విభజించి పాలించు అనే విధానం కోసం అన్వయించుకున్నారని తెలిపారు.

అణగారిన వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించడాన్ని తాను వ్యతిరేకించడం లేదని చెప్పుకునేందుకు ఆర్ఎస్ఎస్ నానా తంటాలు పడుతోంది. ఈ తరుణంలో కుల వ్యవస్థను పాంచజన్య సమర్థించడం ప్రాధాన్యత సంతరించుకుంది. శ్రమ విభజనపై ఆధారపడిన పురాతన వర్ణ వ్యవస్థలో కుల వ్యవస్థ మూలాలను కనుగొనేందుకు ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తూనే ఉంది. "కుల వివక్ష దేశానికి శాపమని, దానిని తొలగించాల్సిన అవసరం ఉన్నదని ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ పదే పదే చెబుతుంటారు.

'భారతీయ పరిశ్రమలను నాశనం చేయడంతో పాటు దేశ గుర్తింపును మార్చడంపై ఆక్రమణదారులు దృష్టి పెట్టారు. నెత్తిమీద మానవ మలాన్ని మోసుకెళ్లమని మన సమాజాన్ని ఒత్తిడి చేసిన వ్యక్తులు వీరు. అంతకుముందు దేశంలో ఇలాంటి సంప్రదాయం లేదు. హిందూ మతంలోని వైవిధ్యం, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ధ్వంసం చేయాలని వారు కలలు కన్నారు. తరతరాల భారతీయ ప్రతిభను చూసి కలత చెందారు.' అని పాంచజన్య తెలిపింది. ఆర్ఎస్ఎస్ వార పత్రిక తన సంపాదకీయంలో కాంగ్రెస్‌పై విమర్శలు చేసింది.

'గౌరవం, నైతికత, బాధ్యత, మతపరమైన సోదరభావంతో కూడిన హిందూ జీవనం కులం చుట్టూ తిరుగుతోంది. వ్యక్తి కేంద్రీకృత మిషనరీలు దీనిని అర్థం చేసుకోలేవు. మిషనరీలు తమ మత మార్పిడి కార్యక్రమానికి కులాన్ని అడ్డుగా భావిస్తుంటే దానిని హిందూ ఐక్యతకు చీలికగా కాంగ్రెస్ చూస్తోంది. బ్రిటీష్ వారు సూచించినట్లుగా కాంగ్రెస్ కూడా కులాల ప్రాతిపదికన లోక్‌సభ స్థానాలను విభజించి దేశంలో విభజనను పెంచాలని కోరుకుంటోంది. అందుకే అది కుల గణనను సమర్థిస్తోంది' అని తెలిపింది.

బంగ్లాదేశ్ సీజేగా రెఫాత్ అహ్మద్ ప్రమాణస్వీకారం



ఢాకా : బంగ్లాదేశ్ నూతన ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సయ్యద్ రెఫాత్ అహ్మద్ ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. దేశ అధ్యక్షులు అధికారిక నివాసం దర్బార్ హాల్‌లో మధ్యాహ్నం 12:45 గంటలకు ఈ ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. రెఫాత్ చేత అధ్యక్షులు మహమ్మద్ షహబుద్దీన్ ప్రమాణస్వీకారం చేయించారు. తాత్కాలిక ప్రభుత్వ అధిపతి ముహమ్మద్ యూనస్ ఈ కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. ఆందోళనలు కారణంగా శనివారం ఓబాయిదుల్లా హస్సన్ ప్రధానన్యాయమూర్తి పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. హస్సన్‌తో పాటు బంగ్లాదేశ్ అత్యున్నత కోర్టు అప్పిలేట్ డివిజన్‌కు చెందిన మరో ఐదుగురు జడ్జీలు కూడా శనివారం రాజీనామా చేశారు. షేక్ హసీనా పాలన ముగిసిన ఐదు రోజుల తరువాత ఈ ఘటన చోటు చేసుకుంది. కాగా, శనివారమే బంగ్లాదేశ్ 25వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అహ్మద్‌ను అధ్యక్షులు షహబుద్దీన్ నియమించారు.

మణిపూర్ మాజీ ఎమ్మెల్యే ఇంటివద్ద బాంబుపేలుడు


యమ్‌థాంగ్ హౌకిప్ భార్య మృతి

ఇంఫాల్ : మణిపూర్‌లోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో బాంబు పేలుడు జరిగింది. ఆదివారం జరిగిన ఈ ఘటనలో సైకుల్ మాజీ ఎమ్మెల్యే యమ్‌థాంగ్ హౌకిప్ భార్య మరణించారు. శనివారం సాయంత్రం యమ్‌థాంగ్ హౌకిప్ నివాసం నివాసం పక్కనే బాంబు పేలుడు జరిగినట్టు సైనికులు వెల్లడించారు. ఈ ఘటనలో ఆయన రెండో భార్య సపం చారుబాలా తీవ్రంగా గాయపడటంతో ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మరణించారని అన్నారు. ఆ సమయంలో హౌకిప్ కూడా నివాసంలోనే ఉన్నాడని, అయితే ఆయనకు ఎలాంటి గాయాలు కాలేదని చెప్పారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

కుర్క్‌లోని ఉక్రెయిన్ చొరబాటు పోస్టును ధ్వంసం చేసిన రష్యా


మాస్కో : తమ దేశంలోకి ఉక్రెయిన్ సైన్యం చొరబడి కుర్స్క్ ప్రాంతంలో ఏర్పాటు చేసుకున్న కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను క్షిపణి దాడితో ధ్వంసం చేసినట్లు రష్యా ఒక ప్రకటనలో తెలిపింది. ఉక్రెయిన్ సైన్యం మంగళవారం రష్యాలోకి చొరబడి కుర్స్క్ ప్రాంతంలో ఒక పోస్టును కూడా ఏర్పాటు చేసుకుంది. సుమారు 1000 మంది ఉక్రెయిన్ సైనికులు, భారీ ఆయుధాలు, వాహనాలతో రష్యాలోకి చొరబడినట్లు వార్తలు వచ్చాయి. ఈ సైనికుల సంఖ్య మరింత ఎక్కువగానే ఉండోచ్చనే అభిప్రాయాలు కూడా వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలోనే కుర్స్క్ ప్రాంతంలో ఉక్రెయిన్ యొక్క 22వ ప్రత్యేక మెకనైజ్డ్ బ్రిగేడ్ పోస్టును ఇస్కాండర్-ఎం స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణితో ధ్వంసం చేసినట్లు, ఈ దాడిలో బ్రిగేడ్ కమాండ్‌కు చెందిన 15 మంది సిబ్బంది కూడా మరణించినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. తమ దేశంలోకి చొరబాటుదారులపై ఎలాంటి దయ చూపమని కూడా రష్యా స్పష్టం చేసింది. అలాగే ఈ దాడి సందర్భంగా ఉక్రెయిన్ సైనిక పోస్టు వద్ద టి-80 అనే యుద్ధ ట్యాంక్‌ను గుర్తించినట్లు రష్యా తెలిపింది. ఇది సోవియట్ యూనియన్ కాలంలో చివరగా డిజైన్ చేసిన మోడల్. ఈ మోడల్‌ను ప్రస్తుతం రష్యా, ఉక్రెయిన్ మాత్రమే ఉపయోగిస్తున్నాయి. అలాగే ఈ దాడిలో ఐదు ఉక్రెయిన్ సైనిక వాహనాలను, 20 మంది సిబ్బంది స్వాధీనం చేసుకున్నట్లు రష్యా తెలిపింది.

ఆచార్య ఎస్వీ సత్యనారాయణ - సాహిత్య ప్రయోజనం



ఆచార్య ఎస్వీ సత్యనారాయణ 1954 ఆగస్టు 16వ తేదీన హైదరాబాద్ పాత నగరంలోని బాలాగంజ్ లో జన్మించారు. తల్లి రాధాబాయి, తండ్రి విట్టల్ రావు. వారిది సమిష్టి కుటుంబం కావటం వలన చిన్ననాటి నుండి సామాజిక తత్వం అలవడింది. సమిష్టితత్వ మూలాలు బోధపడ్డాయి. వీరి చదువంతా హైదరాబాద్ నగరంలోనే సాగింది. ఎల్ఐసి ఏజెంట్‌గా పనిచేస్తూ, ఉస్మానియా సాయం కళాశాల నుంచి ఎం.ఎ. తెలుగు పూర్తి చేశారు. 1979లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించారు. పరిశోధన, విమర్శ పట్ల మక్కువతో అధ్యయనం, అభ్యసనం తీరని దాహంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ నుండి అబ్బూరి రామకృష్ణారావు రచనలపై ఎంఫిల్ పూర్తి చేశారు. అనంతరం తెలుగులో ఉద్యమ గీతాలు అంశాన్ని తీసుకొని పీహెచ్‌డి పూర్తి చేశారు. ఈ క్రమంలోనే ఎమ్మే ఇంగ్లీషు పూర్తి చేయటం, మద్రాస్ విశ్వవిద్యాలయం నుండి డీలిట్ పట్టాను పొందటం ఆచార్య ఎస్వీ గారిని అకడమిక్ సైడ్‌గా, రచనాపరంగా, ఆలోచన విధానంలో పరిపక్వత లోనూ పరిపూర్ణత వైపు నడిపింప చేశాయి.

ఆచార్య ఎస్వీ 1969 నాటి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కవిగా, రచయితగా సాహిత్య రంగ ప్రవేశం చేశారు. అనుముల శ్రీహరితో, జీ.వి జగదీశ్వర స్వామితో కలిసి రచనలు చేశారు. విప్లవ శంఖం అనే గేయవాహిని ప్రచురించారు. 'మానవత్వాన్ని రక్షించుకుందాం' వారి తొలి కవిత. విద్యుల్లత మాసపత్రికలో ప్రచురించబడింది. ఒకరకంగా ఆయన సాహిత్య జీవితాన్ని మలుపు తిప్పింది 1969 ఉద్యమమే. ఆ రోజులలో నవ్య సాహితీ అనే లిఖిత పత్రికను వెలువరించారు. 1970లో ఉషస్సు రచయితల సంఘాన్ని, లిఖిత మాసపత్రికను వెలువరించారు. పాత నగరంలో వీరు చేస్తున్న సాహిత్య కృషికి గాను ఉషస్సు రచయిత గానే గుర్తింపు లభించింది. అదే క్రమంలో 1971లో హైదరాబాద్ పాత నగర రచయితల సంఘాన్ని నెలకొల్పారు. చింతపట్ల సుదర్శన్ అధ్యక్షుడిగా ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ ప్రధాన కార్యదర్శిగా పలు సాహిత్య కార్యక్రమాలు నిర్వహించారు. పువ్వు పుట్టగానే పరిమళించునన్న విధంగా ఆనాటికి యువకులుగా పాత నగరంలో చేస్తున్న సాహిత్య సేవలను గుర్తించి 1972లో పాత నగర రచయితలకు అభ్యుదయ రచయితల సంఘంతో పరిచయ సాన్నిహిత్యాలు బలపడ్డాయి. 1972లో ఆంధ్రసారస్వత పరిషత్ హాలులో జరిగిన అరసం వేదికపై 'మండుతున్న కవిత' శీర్షికపై ప్రసంగించి పత్ర సమర్పణ చేయటం సాహితీవేత్తలను ఆకట్టుకున్నది. దాశరథి రంగాచార్య నవలా సాహిత్యంపై, పరిమళా సోమేశ్వర్ కథా సాహిత్యంపై ఉపన్యసించారు. తర్వాతి రోజులలో అభ్యుదయ రచయితల సంఘం ఆలిండియా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించే క్రమానికి తొలి మెట్టుగా ఆ రోజులలో అరసం నగర సమితి సభ్యుడిగా ఎన్నుకోబడి సేవలు అందించారు. 1973లో అరసం రాష్ట్ర సమితి సభ్యుడుగా ఎన్నికయ్యారు. 1989లో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1992లో గుంటూరులో జరిగిన అరసం రాష్ట్ర సభలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1994లో అధ్యక్షుడిగా, 1999లో చండీగఢ్‌లో జరిగిన అఖిలభారత అభ్యుదయ రచయితల సంఘం మహాసభలలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా అత్యున్నత బాధ్యతలు చేపట్టారు. ప్రజల కొరకు రచనలు చేస్తున్న దశలోనే 1974 నుండి ప్రజానాట్యమండలి వంటి సాహిత్య సాంస్కృతిక సంస్థలతో సంబంధాలు ఏర్పడ్డాయి. ఎదుగుతున్న దశలోనే వివిధ శిక్షణలతో పాటు శిబిరాలలో, కార్యశాలల్లో పాల్గొని శిక్షణను క్రమశిక్షణను అలవర్చుకున్నారు. విద్యార్థి దశ నుండే సాంస్కృతిక కార్యక్రమాలలో విరివిగా పాల్గొనే అభిలాష, అనుభవాలు ఉన్నందున రేడియో నాటికలు రాశారు. వాటిలో ఆశయాలకు వారధి, తెగని గొలుసులు, ఎడారిలో గులాబీలు మొదలైనవి రేడియోలో ప్రసారమైనాయి. ఎస్వీ రాసిన చమత్కారం నాటకం, సమాధి అనే నాటకం రవీంద్రభారతిలో ప్రదర్శించబడ్డాయి. 1982లో ఆయన రాసిన జీవితం ఒక నాటకాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాశాల విద్యార్థినులు భాగ్యనగర్ క్లబ్‌లో ప్రదర్శించారు. నాటకాలు మాత్రమే కాదు కళాజీవి ఏకపాత్రాభినయం, కొత్త కాపురం వంటి నృత్య రూపకాలు ఎన్నో రచించారు. ఈ నృత్య రూపకం హైదరాబాదు దూరదర్శన్ ద్వారా ప్రసారం అయింది. 1982లో అప్పటి ముఖ్యమంత్రిని అధిక్షేపిస్తూ 'అభినవ భస్మాసుర' దృశ్య రూపకం రాశారు. అలాంటి నృత్య రూపకం మరొకటి 'నా భూమిని దొంగలు ఎత్తుకెళ్లారు' అనేది. గుంటూరులోని నాగార్జున విశ్వవిద్యాలయం వారి కోసం తెలుగు సంస్కృతిపై మరొక నృత్యరూపకం రాశారు. ప్రజానాట్యమండలి ద్వారా ఈ రూపకాలు పలు చోట్ల ప్రదర్శించబడ్డాయి కూడా. కార్మిక చైతన్యం కలిగి మేడే అనే నృత్య రూపకాన్ని రాశారు. సారాంశం అనే నాటకాన్ని రాశారు.



వామపక్ష భావజాలంతో ఉద్యమంలో పాల్గొంటూనే, మరోవైపు రచనలు చేశారు. మరొకవైపు ఉద్యోగ జీవితంలో అంచలంచలుగా ఎదిగారు. రాజకీయ ఖైదీల విడుదల కోసం జరిపిన పోరాటంలో ఎస్వీ క్రియాశీలంగా పాల్గొన్నారు. వారి కోసం రచనలు చేశారు. జైలు నుండి విడుదలైన తర్వాత ఖైదీలను ఉద్దేశించి వేదికలపై గానం చేశారు. సామ్రాజ్యవాదాన్ని పెట్టుబడిదారీతనాన్ని వ్యతిరేకిస్తూ, ప్రపంచ యుద్ధ దాహాన్ని నిరసిస్తూ 'యుద్ధం జరుగుతూనే ఉంది' 1992లో కవితా సంపుటిని వెలువరించారు.

ఒక నాటక రచయితగా మాత్రమే కాకుండా బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన ఆచార్య ఎస్వీ సినీగేయ రచయిత కూడా. ఆయన 1982లో రాసిన అంబరావే జగదంబరావే అనే గీతాన్ని మాదాల రంగారావు ప్రజాశక్తి చలనచిత్రంలో చేర్చారు. దాసరి నారాయణరావు గారి చలనచిత్రం 'పిచ్చోడి చేతిలో రాయి' కోసం పాటలు, పద్యాలు రాశారు. ఈటీవీ వారు నిర్వహించిన మార్గదర్శి కోసం కాశ్మీరీ భాష, సాహిత్యాల ప్రతీక- రహమాన్ రాహి, వ్యతార్థ జీవిత యధార్థ రచయిత్రి ఇందిరా గోస్వామి, ఒరియా సాహిత్య పతాక- సీతాకాంత్ మహాపాత్ర స్క్రిప్టులు రాశారు.

ఆచార్య ఎస్వీ.సత్యనారాయణ గొప్ప వక్త. సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక ఉద్యమ చైతన్యాన్ని కలిగి ఉండి తెలుగు సాహిత్యంలో అనర్గళంగా ఉపన్యసించే వాగ్ధాటి గలవారు. కవిత్వాన్ని బాగా సాధన చేసిన కవిగా, లలితగీత రచనలోనూ ఎస్వీ ప్రయోజనాన్ని చేకూర్చే గీతాలు రాశారు. 1978లో సరిగమలు లలిత గీతాల సంపుటి తొలి పుస్తకాన్ని ఆవిష్కరించారు. రెండవ ప్రచురణ ఉద్యమ గీతాల సంపుటి.



మనిషి సంఘ జీవి. సమాజంతో జీవిస్తూ విలువలను పొందటం ఎంత అవసరమో, వైవాహిక జీవితంలో కుటుంబపరంగా విలువలు కలిగి జీవించడం అంతే ముఖ్యం. ఆచార్య ఎస్వీ సత్యనారాయణ సంప్రదాయ వివాహ పద్ధతిని కాకుండా సభా వివాహ పద్ధతిని ఎన్నుకున్నారు. జీవిత భాగస్వామి అయిన భారతి గారు ఉద్యమ నేపథ్యం గల కుటుంబం నుండి రావటం కలిసి వచ్చిన సందర్భం అయింది. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ప్రజా నాట్యమండలి నాయకుడు కందిమళ్ల ప్రతాపరెడ్డి - సావిత్రిల కుమార్తె భారతిని 1982 నవంబర్ 28న వివాహం చేసుకున్నారు.

వామపక్ష భావజాలంతో ఉద్యమంలో పాల్గొంటూనే, మరోవైపు రచనలు చేశారు. మరొకవైపు ఉద్యోగ జీవితంలో అంచలంచలుగా ఎదిగారు. రాజకీయ ఖైదీల విడుదల కోసం జరిపిన పోరాటంలో ఎస్వీ క్రియాశీలంగా పాల్గొన్నారు. వారి కోసం రచనలు చేశారు. జైలు నుండి విడుదలైన తర్వాత ఖైదీలను ఉద్దేశించి వేదికలపై గానం చేశారు. సామ్రాజ్యవాదాన్ని పెట్టుబడిదారీతనాన్ని వ్యతిరేకిస్తూ, ప్రపంచ యుద్ధ దాహాన్ని నిరసిస్తూ 'యుద్ధం జరుగుతూనే ఉంది' 1992లో కవితా సంపుటిని వెలువరించారు. ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్‌గా, తెలుగు శాఖ అధ్యక్షులుగా, బోర్డ్ ఆఫ్ స్టడీస్‌గా, తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్‌గా ఉన్నత పదవులను నిర్వహించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఓల్డ్ పీజీ హాస్టల్‌కు రెండేళ్లపాటు వార్డెన్ విధులు నిర్వహించారు. తెలుగు అధ్యాపకుల పున:శ్చరణ తరగతులకు సమన్వయకర్తగా వ్యవహరించారు. సాహిత్య ఉద్యమకారులతో పాఠాలు చెప్పించారు. ఆ ప్రసంగ పాఠాలను 'ఆధునిక సాహిత్యం - ప్రక్రియలు, ధోరణులు' అనే పేరుతో తెలుగు అకాడమీ గ్రంథస్తం చేసింది. ఈ గ్రంథం పలు పునర్ ముద్రణలు పొందటం విశేషం.

అంతేకాకుండా ఎస్వీ ఉస్మానియా విశ్వవిద్యాలయం మహిళా కళాశాల కోటిలో రెండేళ్ల తెలుగు శాఖ అధ్యక్షులుగా పనిచేస్తూ అనేక జాతీయ సదస్సులను నిర్వహించారు. తెలుగు విశ్వవిద్యాలయంలో వైస్ ఛాన్స్‌లర్‌గా పని చేస్తున్న దశలో విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం, పాలనా భవనం, పుస్తక విక్రయశాల మొదలైన నిర్మాణాలను, అదేవిధంగా విశ్వవిద్యాలయ చరిత్రలో మొదటిసారిగా లిఫ్టు సౌకర్యాన్ని, కంప్యూటర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేశారు. బాచుపల్లిలో 8 కోట్ల వ్యయంతో వసతి గృహనిర్మాణాన్ని చేపట్టారు. అంతకంతకు మాత్రమే ఉంటున్న హాజరు శాతాన్ని వృద్ధిపరచటానికి 'హలో విద్యార్థి చలో క్లాస్ రూమ్' పిలుపునిచ్చి హాజరు శాతాన్ని పెంచే విధంగా కృషి చేశారు. వి.సి గా పనిచేస్తున్న రోజులలో తెలంగాణ పదకోశ రూపకల్పన చారిత్రాత్మకమైనది.

ఎస్వీ 2017లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణ కమిటీ సభ్యుడుగా సేవలందించారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగు తప్పనిసరిగా బోధించాలని ఆనాటి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు శాసనసభలో ప్రవేశపెట్టిన చట్టానికి విధివిధానాలు రూపొందించే కమిటీ చైర్మన్‌గా, పర్యవేక్షకులుగా బాధ్యతలు నెరిపారు. దేశంలో జరిగిన సదస్సులలోనే కాకుండా అమెరికాలోని సిలికానాంధ్ర 'మనబడి' స్నాతకోత్సవంలో మూడేళ్ల పాటు ముఖ్య అతిథిగా ఉన్నారు. మలేషియాలో జరిగిన తెలుగు భాషా దినోత్సవ వేడుకలలో సింగపూర్‌లో, ఆస్ట్రేలియాలో న్యూజిలాండ్‌లో జరిగిన సదస్సులలో క్రియాశీలంగా పాల్గొన్నారు, ప్రసంగించారు. 'జీవితమొక ఉద్యమం' కవితా సంపుటికి తెలుగు విశ్వవిద్యాలయం 2008 లోనే ఉత్తమ సాహిత్య పురస్కారాన్ని అందజేసింది. గేయ సాహిత్య రచనకు, జీవిత చరిత్రల రచనలకు కీర్తి పురస్కారాలు లభించాయి. ఆయన రాసిన 'జీవితం ఒక ఉద్యమం' కవితా సంపుటిని డాక్టర్ శ్యాంసుందర్ జీవన్ 'ఏక్ సంఘర్ష్' అనే పేరుతో హిందీలోకి అనువదించారు. 'లైఫ్ ఈజ్ ఏ మూమెంట్' పేరుతో శ్రీమతి స్వాతి శ్రీపాద ఆంగ్లంలోకి అనువదించారు.

పరిశోధక విద్యార్థులను వెన్నుతట్టి ప్రోత్సహించారు. తెలంగాణలో కవిత్వమే లేదు, కథనే లేదు, రచయితలు లేరు అనే ఆధార రహిత నిందాపూర్వక వ్యాఖ్యానాలకు జవాబుగా మలిదశ తెలంగాణ ఉద్యమం జరుగుతున్న సందర్భంగా తెలంగాణ ప్రాంత సాహిత్య ఔన్నత్యాన్ని తెలిపే విధంగా పరిశోధనలు ఉండాలనే ఆరాటంతో పరిశోధనలను ప్రోత్సహించారు. ఆ విధంగా 20వ శతాబ్దం మెదక్ జిల్లా రచయితల సాహిత్యం వివిధ ధోరణులు వంటి అంశాన్ని పరిశోధనకు సూచించి, పర్యవేక్షించారు. అస్తిత్వ ఉద్యమం జరుగుతున్న 2009లోనే తొలి అస్తిత్వ పరిశోధనకు పర్యవేక్షకుడిగా వ్యవహరించారు. అంతే నిబద్ధతతో మలిదశ ఉద్యమంలో గాయపడిన ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థుల పక్షం నిలబడ్డారు. ఉద్యమ భావోద్వేగాల సమయంలో పక్క దారిన పట్టకుండా వారికి తగు జాగ్రత్తలు సూచనలు చెబుతూ విషయ జ్ఞానాన్ని అందిస్తూ పలు సమావేశాలలో ప్రసంగించారు.

ఆచార్య ఎస్వీ సత్యనారాయణ సుమారు 35 గ్రంథాలకు సంపాదకత్వం వహించారు. సుమారు 100 కు పైబడి జాతీయ అంతర్జాతీయ సదస్సులు, కార్యాగోష్ఠులు నిర్వహించారు. మైనర్ ప్రాజెక్టులు, మేజర్ ప్రాజెక్టులు అదేవిధంగా పరిశోధనకు పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహించారు. వారి సాహితీ సేవలను గౌరవిస్తూ సుంకర సాహిత్య పురస్కారం తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారం, యునైటెడ్ చిల్డ్రన్స్ మూవ్‌మెంట్ న్యూఢిల్లీ అవార్డు, వేములపల్లి శ్రీకృష్ణ స్మారక పురస్కారం, బొల్లి ముంత శివరామకృష్ణయ్య సాహితీ పురస్కారం, ఆవంచ సోమ సుందర్ విమర్శనా పురస్కారం, దాశరథి సాహిత్య పురస్కారం ఆంధ్రప్రదేశ్ అధికార సంఘం వారి రాష్ట్రస్థాయి మాతృభాషా పురస్కారం, ఉత్తమ అధ్యాపక పురస్కారం, జాషువా పురస్కారం, ఆచార్య దివాకర్ల వెంకటావధాని గారి పురస్కారం, కాళోజీ పురస్కారం, మగ్గం జాతీయ పురస్కారం వంటివి ఎన్నో లభించాయి. రచనా వ్యాసంగాన్ని ఏనాడూ విడవకుండా నిత్య అధ్యయనం, ఉద్యమ స్ఫూర్తి కలిగి క్రమశిక్షణ విషయంలోనూ విద్యా విషయంలోనూ ఏమాత్రం రాజీలేకుండా విద్యార్థుల పక్షపాతి అయి ఉత్తమ పరిశోధనలను అందించాలనే తపనతో విలక్షణమైన విద్యార్థులను తీర్చిదిద్దిన ఆచార్య ఎస్వీ సత్యనారాయణ 70 వసంతాల ప్రయాణంలో జరుపుకుంటున్న సప్తతి జన్మదిన శుభాభినందనలు. ఇంకెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సాఫల్యత పొందాలని తెలుగు సాహిత్య లోకం కోరుకుంటున్నది.



డా. బెల్లంకొండ సంపత్ కుమార్,
9908519151

పంద్రాగస్టు కవితా గోష్టి

పంద్రాగస్టు సందర్భంగా ప్రజాస్వామిక విలువలు అంశంపై కవితా గోష్టి ఈ నెల 15వ తేదీ ఉదయం దొడ్డి కొమరయ్య హాల్‌లో తెలంగాణ సాహితి నిర్వహిస్తున్నది. ముఖ్య అతిథిగా నందిని సిధారెడ్డి హాజరవుతారు. పాల్గొనదలచిన కవులు 8897765417, 9490098343 నంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలి.

పాయిదరువులు నవల ఆవిష్కరణ

కె.వి. మేఘనాథ్ రెడ్డి రచించిన 'పాయిదరువులు' నవల ఈ నెల 17 వ తేదీ ఉదయం10లకు తిరుపతి ఛాంబరాఫ్ కామర్స్‌లో ఆవిష్కరణ జరుగుతుంది.కార్యక్రమంలో మధురాంతకం నరేంద్ర, పలమనేరు బాలాజీ, ఆర్.సి.కె రాజు, సి.ఎస్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొంటారు. **- కె.వి. మేఘనాథ్ రెడ్డి.**

'యాదొంకీ బారాత్' ఆవిష్కరణ

వారాల ఆనంద్ 1958 నుంచి 2014 దాకా తన జ్ఞాపకాల రచన 'యాదొంకీ బారాత్' (జ్ఞాపకాల ఊరేగింపు) పుస్తక ఆవిష్కరణ ఈ నెల 18వ తేదీ సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్ ఉస్మానియా యునివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో జరుగుతుంది. ఈ సభకు సాహితీ వేత్తలు, ఆత్మీయులు, స్నేహితులు హాజరవుతారు.

జాతీయస్థాయి కవితల పోటీలకు ఆహ్వానం

స్వాతంత్ర్య సమర యోధుడు అల్వాల బాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన పేరు మీద కవితలకు ఆహ్వానం పలుకుతున్నారు. కవనం 20 నుండి 25 వరుసలు మాత్రమే ఉండాలి. ఆగస్టు 20 వ తేదీ లోపు 6303732862 ఫోన్‌కు పంపాలి. మొదటి మూడు బహుమతులతో పాటు, ప్రోత్సాహక బహుమతులుంటాయి. **- విజయలక్ష్మి వద్దేపల్లి**

ప్రాయశ్చిత్తం

మా కలయిక - మణికట్టుపై సూర్యాస్తమయం కాదు,
జారిన కరెంట్ తీగల మీదుగా చీకట్లో కలిసిపోడానికి.
మబ్బులు కమ్ముతాయి అనారోగ్యంలా, అయినా
నక్షత్రాలు మిణుకుమిణుకుమంటూంటాయి
ఒకరికొకరం ద్రోహం చేసుకోలేదని నమ్ముతాం-
కానీ, మిమ్మల్ని నమ్మించడం కోసం కాదు.
అలాని, ఒకర్నొకరం ద్వేషించుకోలేదనీ కాదు
కాకపోతే, గులాబీ రేకులను మాత్రమే కిటికీలో పరిచి
ముళ్లను వేరెక్కడో దాచిపెట్టెస్తాం.
ఇతరేతర రంగులన్నీ ఇప్పటికీ స్పష్టంగా ఉత్తేజపరుస్తూనే ఉంటాయి
కానీ, ప్రాథమికంగా మేం కుటుంబీకులం.
అన్నిటి మీదా జల్లుతారుగా మనసు మీదా చిలకరించండి కాసిని పసుపు నీళ్లు.



- దేశరాజు

తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం పేరు పెట్టాలని ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ

గౌరవనీయులైన,
శ్రీయుత అనుముల రేవంత్ రెడ్డి గారికి,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి.
అభినందనలు..

జూన్, 2, 2024 నాటికి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై పదేళ్లయింది. అదే సమయంలో హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అనే పునర్విభజన చట్టంలోని నిబంధన కూడా తొలగిపోయింది. దీంతో హైదరాబాద్ పై సర్వహక్కులు తెలంగాణకు దఖలు పడ్డాయి. ఈ సందర్భంలో ప్రస్తుతం హైదరాబాదులో ఉన్నటువంటి 'పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయా'నికి తెలంగాణ వైతాళికుడు 'సురవరం ప్రతాపరెడ్డి' పేరు పెట్టినట్లయితే అది ఈ ప్రాంత ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయడానికి తోడ్పడుతుంది.

ఇప్పటికే ఆగస్టు రెండున (2024) ముగిసిన అసెంబ్లీ సమావేశాల్లో మీరు అన్ని పక్షాలు కోరుకున్నట్లయితే 'సురవరం' పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదని తెలిపినందుకు అభినందనలు. ధన్యవాదాలు. ఈ పేరు మార్పు ప్రతిపాదనను చేసిన సిపిఐ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు గారికి ధన్యవాదాలు. అన్ని పక్షాలు సానుకూలంగా వున్నందున సాధ్యమైనంత త్వరలో 'పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం'ని 'సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం'గా మార్చాలని, కవులు, రచయితలు, తెలంగాణ వాదులుగా మేమందరం మరొక్కమారు మీకు విజ్ఞప్తి చేస్తున్నాము. తెలంగాణ సాహిత్యం, కళలు, కళారూపాలు, వారసత్వ సంపదను కాపాడుకునేందుకు, ఉన్నత స్థాయి పరిశోధనకు ఇది అత్యావశ్యకం. కొత్తగా తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు.

ఇట్లు,

తెలంగాణ రచయితల సంఘం, అధ్యక్షులు : డా. నాళేశ్వరం శంకరం, తెలంగాణ సాహితీ ప్రధాన కార్యదర్శి ఆనందాచారి, మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు : రంగన్న, నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులు: వనపట్ల సుబ్బయ్య, 'సింగిడి' తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు: డా. సంగిశెట్టి శ్రీనివాస్, బహుజన రైటర్స్ ఫోరమ్ అధ్యక్షులు: డా. పసునూరి రవీందర్, జాషువా సాహిత్య వేదిక (ఖమ్మం) అధ్యక్షులు: మువ్వా శ్రీనివాసరావు, పాలమూరు సాహితి అధ్యక్షులు: డా. భీంపల్లి శ్రీకాంత్, హరిదా రచయితల సంఘం (నిజామాబాద్) అధ్యక్షులు: ఘనపురం దేవేందర్, తెలంగాణ వికాస సమితి అధ్యక్షులు: దేశపతి శ్రీనివాస్, హర్యాలి ముస్లిం రచయితల సంఘం, అధ్యక్షులు: స్కైబాబ, తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులు: డా. పల్లెర్ల వీరస్వామి, తెలంగాణ సాహిత్య సమాఖ్య, అధ్యక్షులు: వర్ణల శివకుమార్, ముక్త తెలంగాణ మహిళల అధ్యయన వేదిక అధ్యక్షులు: కొల్లాపురం విమల, తెలంగాణ రచయితల సంఘం (జంటనగరాలు) అధ్యక్షులు: కందుకూరి శ్రీరాములు, వెన్నెల సాహిత్య అకాడెమీ అధ్యక్షులు: ముచ్చర్ల దినకర్, హైదరాబాద్ కవుల వేదిక అధ్యక్షులు: డా. ఏనుగు నరసింహారెడ్డి, ఉనికి సామాజిక సాంస్కృతిక వేదిక (నల్లగొండ) వ్యవస్థాపక అధ్యక్షులు: బండారు శంకర్, పూలే-అంబేద్కర్ అధ్యయన వేదిక (నాగర్ కర్నూల్) కన్వీనర్: గుడిపల్లి నిరంజన్, పాలమూరు యువకవుల వేదిక అధ్యక్షులు: బోలా యాదయ్య, సాహితీ కళా వేదిక (వనపర్తి) అధ్యక్షులు: పలుస శంకర్ గౌడ్, తెలంగాణ మహిళా సాంస్కృతిక సంస్థ అధ్యక్షురాలు: రావూరి వనజ, వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపకులు: మధుకర్ వైద్యుల, రుంజ సాహిత్య వేదిక అధ్యక్షులు: జ్వలిత, రుద్రమ సాహిత్య సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్: అనిశెట్టి రజిత, జోగులాంబ గద్వాల సాహితీ అధ్యక్షులు: డా. అంబటి భానుప్రకాశ్, వికాస భారతీయ ఆలంపూర్ అధ్యక్షులు: ఇల్లూరి వెంకట్రామయ్య శెట్టి, జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక: డా. వేణు సంకోజు, వర్తన: ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్, స్పృహ సాహితీ సంస్థ, అడుగు జాడలు ప్రచురణలు: చుక్క రామయ్య విద్యాపీఠం, దర్పణం సాహిత్య వేదిక అధ్యక్షులు: డా. రాయరపు సూర్యప్రకాశ్రావు, అక్షర కౌముది అధ్యక్షులు: తులసి వెంకటరమణాచార్యులు, బాటసారి సాహితీ వేదిక అధ్యక్షులు: జయ హన్మంత్ నాయక్, డా. సుంకిరెడ్డి నారాయణరెడ్డి, డా. నలిమెల భాస్కర్, అన్నవరం దేవేందర్, ఉదారి నారాయణ, వల్లాభపురం జనార్దన, కె.లక్ష్మణ్ గౌడ్, కోట్ల వెంకటేశ్వర రెడ్డి, వేముగంటి మురళి, ఎదిరెపల్లి కాశన్న, డా. సీతామహాలక్ష్మి ఇంకా అనేకమంది కవులు, రచయితలు.

రచయితకు ఆశావాద దృక్పథం ఉండాలి

నిలకడతో సుదీర్ఘకాలం రాస్తూ వుండడం అందరికీ వీలయ్యే దశ కాదు. జీవితానికి సాహిత్యంతో అంటుకట్టకపోతే జరిగే ప్రక్రియ కాదు. సుమారు మూడు దశాబ్దాలపాటు నిబద్ధతగా సృజన చేస్తూ వస్తున్న ప్రముఖ కథకులు ఎమ్వీ రామిరెడ్డితో ముఖాముఖి..



కవిత్వం, కథలు రాయడానికి ప్రేరణ ఎవరు?

ఒకరి పేరు చెప్పటం కష్టం. చిన్నప్పుడు మా అమ్మమ్మ చెప్పిన ముచ్చట్లు, రామాలయం దగ్గర ప్రదర్శించిన హరికథలు, బుర్రకథలు, నాటకాలు పుస్తక పఠనానికి నాంది పలికిన వీరవాసరం గ్రంథాలయం, పాఠ్యాంశాల బోధనతో ఆకట్టుకున్న గురువులు, అక్షరాల ద్వారా ఉత్తేజపరిచిన శ్రీశ్రీ నుంచి కొడవటిగంటి దాకా చాలామంది ప్రేరణనిచ్చారు.

మీ జర్నలిజం జీవితం గురించి?

కళాశాలకు వెళ్లి చదివింది 'డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్'. ప్రైవేటుగా చదివింది బీఏ (తెలుగు). డిగ్రీ అయిపోతూనే ఈనాడు జర్నలిజం స్కూలుకు ఎన్నికయ్యాను. ఆ స్కూలు ప్రిన్సిపల్ డాక్టర్ బూదరాజు రాధాకృష్ణ, తెలుగు బోధించిన డాక్టర్ పోరంకి దక్షిణామూర్తి గార్ల మాటలూ, పాఠాలూ వినటం గొప్ప అదృష్టం. వారి పుణ్యమాని భాషపై కాస్తంత పట్టు దొరికింది. ఏడేళ్లకు పైగా జిల్లా డెస్కులోనూ, మూడేళ్లకు పైగా 'ఈనాడు ఆదివారం అనుబంధం'లోనూ పని చేశాను. ముఖ్యంగా యాభై మందికి పైగా ప్రముఖుల జీవన ప్రస్థానాలను అక్షరబద్ధం చేయటం జర్నలిస్టుగా నా కంట్రిబ్యూషన్.

సాహిత్యంపై మక్కువకు కారణం?

ప్రధానంగా అధ్యయనమే. సీరియస్ సాహిత్యాన్ని చదివే క్రమంలో నా లోపలి ప్రపంచానికి ధారాళమైన వెలుతురు అందింది. సమాజాన్ని ఎట్లా చూడాలన్న జ్ఞానం సమకూరింది. అదో ప్రజ్వలనం. అచ్చులో పేరు చూసుకోవాలన్న తాపత్రయం ఏమీ లేదని చెబితే అది అబద్ధమవుతుంది. అది తొలిరోజుల ప్రేమ మాత్రమే. బాధ్యత తెలిశాక నిబద్ధతే నడిపిస్తుంది. మరీ ముఖ్యంగా ఏ విషయాన్నైనా దాని మూలాల్లోకి వెళ్లి అనుపానులు తెలుసుకోవాలని బూదరాజుగారి నుంచి నేర్చుకున్నాను. పోరంకిగారు కేవలం భాషకే పరిమితమై ఎన్నో అద్భుతమైన విషయాలు చెప్పేవారు. తెలుగు వ్యాకరణం బోధించేవారు. కఠినంగా ఉండేవారు. తప్పులు రాస్తే ఇంపోజిషన్ ఇచ్చేవారు. వందసార్లు రాయబట్టే నేను 'యథాతథం' అనే పదం ఎప్పటికీ దోషం లేకుండా రాయగలను. ఈ అంశాలు నాలోని రచయితకు అదనపు సాధనాలయ్యాయి. డాక్టర్ పాపినేని శివశంకర్ ప్రేరణ కూడా నాపై వుంది.

మీ కుటుంబ నేపథ్యం గురించి?

నాకు ఏడెనిమిదేండ్ల వయసులో నాన్న లారీ ప్రమాదంలో మరణించారు. అమ్మే అన్నీ అయి సాకింది. అక్కను, నన్ను, మా తమ్ముణ్ని ఉద్యోగాల దాకా పట్టుకొచ్చింది. నా శ్రీమతి రాజ్యలక్ష్మి, కూతురు హిమవర్ష, అల్లుడు సన్నపురెడ్డి శ్రీనాథ్ రెడ్డి, కొడుకు భాస్వంత్.

రాజధాని సమస్యలపై కూడా చురుకుగా కవిత్వం రాశారు. ఎక్కడా ఒత్తిడులు ఎదురవ్వలేదా?

అక్కడి అనూహ్య పరిణామాలకు ప్రత్యక్ష సాక్షిని నేను. సామాజిక చలనాలతో సంబంధం కోల్పోతే, ఆ కవి/ రచయిత ఉనికి నిష్ప్రయోజనం. అందుకే రాశాను. ఎవరి నుంచీ ఒత్తిడి రాలేదు.

ఒకవైపు సీఈఓ బాధ్యతల నడుమ రాయడానికి సమయం ఎలా కేటాయించుకొంటున్నారు?

ఆసక్తి, ఇష్టం. దాదాపు 17 రాష్ట్రాల్లో జరుగుతున్న ఫౌండేషన్ కార్యక్రమాలను పర్యవేక్షించే పనిలో ఏమాత్రం అలసత్వం కూడదు. అట్లా అని, మనసులో పెల్లుబికే ఊహల్ని అట్లాగే అణచిపెట్టి ఉంచలేం కదా. సమయాన్ని పొదుపుగా వాడుకొని, రచనలు కొనసాగిస్తున్నాను.

మీరు చేస్తున్న సామాజిక కార్యక్రమాల గురించి....

మా నాన్నగారి స్మృత్యర్థం గుంటూరు జిల్లా పెదపరిమి గ్రామంలో 'మువ్వా చినబాపిరెడ్డి మెమోరియల్ ట్రస్టు'ను స్థాపించాను. ఇప్పటిదాకా 45 మంది పిల్లల చదువుకు ఆర్థికసాయం అందించాను. పాతికమంది పైగా మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. నా డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన 'వృద్ధాలయం - వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం' నెలకొల్పటానికి ట్రస్టు తరఫున నాలుగంతస్తుల భవనం నిర్మించాం. ప్రస్తుతం కొందరు వృద్ధులకు ఆశ్రయమిస్తున్నాం. నిరుద్యోగ యువతకు వివిధ కోర్సుల్లో 3 నెలలపాటు శిక్షణనిచ్చి, ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాం. ఇవి నాకు అత్యంత ఇష్టమైన పనులు.

రచయితగా భవిష్యత్తు లక్ష్యాలు?

కథారచనపై మరింత పట్టు సాధించాలి. మూడు నవలల కోసం అవసరమైన అధ్యయనం చేస్తున్నాను. నోట్సు రాసుకుంటున్నాను. సమయం సహకరిస్తే వాటిని పూర్తి చేయాలి. ప్రస్తుతానికి ఇంతే.

- మదన మోహన్ రెడ్డి, సారిపల్లి నాగరాజు, 989894308.
పరిశోధక విద్యార్థులు, హైదరాబాద్ యూనివర్సిటీ.

దర్వాజ పేజీపై మీ అభిప్రాయాలను, సూచనలను, సలహాలను, రచనలను darwajapage@gmail.com కు పంపించగలరు. చిరునామా : దర్వాజ, నవతెలంగాణ, ప్లాట్‌నెం. 21/1, అజమాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్- 500020

రాష్ట్రాన్ని వీడుతామని అమరరాజా సంస్థ అనటం బాధాకరం

- బ్రాండ్ తెలంగాణ ఇమేజ్ కు నష్టం రాకుండా

సీఎం చర్యలు చేపట్టాలి : కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం తమకిచ్చిన హామీలకు కట్టుబడి ఉండకపోతే రాష్ట్రం నుంచి వెళ్లిపోతామని అమర రాజా సంస్థ చెబుతున్నట్టు వార్తలొస్తున్నాయనీ, అదే నిజమైతే చాలా దురదృష్టకరమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరేంటో అర్థంకాక చాలా కంపెనీలు రాష్ట్రాన్ని వీడుతున్నాయనీ, కేన్స్ టెక్నాలజీ సంస్థ గుజరాత్‌కు, కార్నింగ్ సంస్థ ప్లాంట్ చెన్నైకి తరలిపోయాయని వివరించారు. ఇప్పుడు అమరరాజా కూడా వెళ్లిపోతానని చెబుతుంటే తెలంగాణ బ్రాండ్‌కు ఇది తీవ్ర నష్టం చేస్తుందని తెలిపారు. ఇది రాష్ట్ర ప్రయోజనాలకు మంచిది కాదని పేర్కొన్నారు. ప్రభుత్వ పాలసీలు, పెట్టుబడులను ఆకర్షించేందుకు అనుగుణంగా కొనసాగించాలని సూచించారు. అమరరాజా సంస్థ తెలంగాణలో రూ. 9,500 కోట్ల పెట్టుబడులు పెట్టేలా ఒప్పించేందుకు ఎంతో కష్టపడ్డామని తెలిపారు. రెవెన్యూ మిగులు ఉన్న రాష్ట్రంగా తెలంగాణ ఉందనీ, సీఎంనే రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని ప్రకటనలు చేయడం, ఎయిడ్స్, క్యాన్సర్ పేషెంట్‌లా రాష్ట్రం తయారైందంటూ ప్రచారం చేయటం ఆందోళన కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం చేసే ప్రకటనలను మానుకోవాలని సీఎంకు సూచించారు.

సిరిసిల్ల నర్సయ్యను భారత్‌కు రప్పించండి

విదేశాంగ మంత్రికి కేటీఆర్ లేఖ..

పాస్‌పోర్టు పోగొట్టుకుని బహ్రెయిన్‌లో చిక్కుకున్న సిరిసిల్ల నర్సయ్యను భారత్‌కు రప్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన కేంద్ర విదేశాంగ మంత్రిఎస్. జయశంకర్‌కి లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయానికి కూడా విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం, బహ్రెయిన్‌లోని ఎన్ఆర్ఐ విభాగంతో సమన్వయం చేసుకుని నర్సయ్య విడుదలకు సహకరించాలని సూచించారు. బతుకుదెరువు కోసం 28 ఏండ్ల కింద బహ్రెయిన్‌కు వెళ్లిన నర్సయ్య అక్కడ ది అరబ్ ఇంజినీరింగ్ అండ్ కాంట్రాక్టింగ్ కంపెనీలో మూడేండ్లపాటు తాపీమేస్త్రీగా పనిచేశారని తెలిపారు. ఆయన పాస్‌పోర్టు గడువు ముగిసిందనీ, వర్క్‌పర్మిట్ కూడా లేదని పేర్కొన్నారు. వర్క్ పర్మిట్, పాస్ పోర్ట్ లేకపోవటంతో అక్రమంగా తమ దేశంలో ఉంటున్నాడని నర్సయ్యను బహ్రెయిన్ పోలీసులు అరెస్ట్ చేసి జైల్లో ఉంచారని తెలిపారు. నర్సయ్యను భారత్‌కు రప్పించాలని అతని భార్య లక్ష్మి, కూతుళ్లు సోన, అపర్ణ, కుమారుడు బాబు కోరుతుండటంతో ఈ విషయం వెలుగులోకి వచ్చిందని పేర్కొన్నారు. నర్సయ్యను భారత్‌కు రప్పించేందుకు అన్ని విధాలుగా తన సహకారం ఉంటుందని ఆ కుటుంబానికి భరోసానిచ్చారు. నర్సయ్యను భారత్‌కు పంపించాలంటే భారతీయుడని తెలిపే ఆధారాలను తమ ప్రభుత్వానికి సమర్పించాలనీ బహ్రెయిన్ ప్రభుత్వ సంస్థ 'లేబర్ మార్కెట్ రెగ్యులేటరీ అథారిటీ' 2024 జనవరి 8న భారత రాయబారికి లేఖ రాసిందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ పాస్‌పోర్ట్ అధికారి పాత రికార్డులను పరిశీలించి నర్సయ్య చిరునామా కనుక్కొని సంబంధిత జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ల ద్వారా నివేదిక నివేదిక ఇవ్వాల్సి ఉందని, దీనిని వీలైనంత త్వరగా పూర్తిచేయాలని కోరారు.

యూటీఎఫ్ బలోపేతంలో వెంకట్‌రెడ్డి కృషి చిరస్మరణీయం

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-కోదాడరూరల్

యూటీఎఫ్ బలోపేతంలో గడ్డం వెంకట్‌రెడ్డి చేసిన కృషి చిరస్మరణీయమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని నయానగర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన యూటీఎఫ్ సీనియర్ నాయకులు, తెలంగాణ ఆల్‌పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం వెంకట్‌రెడ్డి అంత్యక్రియలకు ఆయన హాజరై మాట్లాడారు. వెంకటరెడ్డి "అధ్యయనం-అధ్యాపనం- సామాజిక స్పృహ" లక్ష్యాలకు కట్టుబడి యూటీఎఫ్‌లో పనిచేశారంటూ ఆయన సేవలను కొనియాడారు. తెలంగాణ ఆల్‌పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షునిగా పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. వెంకట్‌రెడ్డి మృతి బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వెంకట్‌రెడ్డి ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పౌరస్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.ఏ.మంగా, జిల్లా అధ్యక్షులు ఆర్.ధనమూర్తి, యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి. శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు భావసింగ్, టాప్రా డివిజన్ ప్రధాన కార్యదర్శి టి వీరబాబు, సభ్యులు అనంతోజు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నీటి విడుదలకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

- రంగనాయక సాగర్ రిజర్వాయర్‌లో 3 టీఎంసీల నీటిని నింపాలి

ఎమ్మెల్యే హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట నియోజకవర్గంలోని రంగనాయక సాగర్‌కు ఇటీవల మిడ్ మానేరు ద్వారా నీటి పంపింగ్ జరిగిందని, రిజర్వాయర్‌లోని నీటిని కాలువలకు వదిలేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఇరిగేషన్ అధికారులను కోరారు. సిద్దిపేట ఇరిగేషన్ ఎస్ఈ బస్వరాజ్, ఈఈ గోపాల కృష్ణతో హరీష్ రావు ఆదివారం ఉదయం ఫోన్‌లో మాట్లాడారు. ప్రస్తుతం రంగనాయక సాగర్‌లో 2.3టీఎంసీల నీరు ఉందని, 3 టీఎంసీల పూర్తి సామర్థ్యం నీటిని నింపాలన్నారు. రిజర్వాయర్‌ల నుంచి కాలువలకు నీటిని విడుదల చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. అదేవిధంగా కెనాల్స్‌లో మట్టి, పిచ్చి గడ్డి, తుంగ పేరుకుపోయిందని, వెంటనే వాటిని తొలగించాలని చెప్పారు. త్వరితగతిన కాలువల్లోకి నీటిని విడుదల చేసి రైతాంగానికి పంటల సాగుకు నీటిని అందించాలని అధికారులను కోరారు.

బంగారం అక్రమ రవాణా

- శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పట్టుకున్న డీఆర్ఐ అధికారులు
- బ్యాగు, షూలో దాచి బంగారం తరలింపు
- విలువ రూ.కోటీ ఉంటుందని అంచనా

నవతెలంగాణ-శంషాబాద్

బంగారం అక్రమ రవాణాను పోలీసులు అడ్డుకున్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో రూ.కోటీ విలువ చేసే బంగారాన్ని డీఆర్ఐ అధికారులు ఆదివారం పట్టుకున్నారు. డీఆర్ఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. విదేశాల నుంచి అక్రమంగా బంగారం తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎయిర్‌పోర్టులో తనిఖీలు నిర్వహించారు. దుబాయ్ నుంచి హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు ఓ ప్రయాణికుడు బంగారం స్మగ్లింగ్ చేస్తూ ఈకే- 528 విమానంలో తెల్లవారుజామున ఎయిర్‌పోర్టుకు చేరుకున్నాడు. అప్పటికే ముందస్తు సమాచారంతో ఉన్న డీఆర్ఐ అధికారులు ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతనితో పాటు లగేజ్‌ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అతని వెంట తెచ్చిన షూలు, బ్యాగ్‌లు పరిశీలించగా.. అందులో పొడవైన పసుపు రంగులో ఉన్న రెండు బంగారం కడ్డీలు, ఒక బంగారు చైన్ గుర్తించారు. సుమారు రూ.కోటీ విలువ గల 1,390.850 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రాజ్యాంగ లక్ష్యాల సాధన కోసం ప్రభుత్వాలు పని చేయాలి

- శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి
- టీఎస్‌యూటీఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా సదస్సు



నవతెలంగాణ-సూర్యాపేట

రాజ్యాంగ లక్ష్యాల సాధన కోసం ప్రభుత్వాలు పనిచేసినప్పుడే అందరికీ సమ న్యాయం జరుగుతుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) సూర్యాపేట జిల్లాశాఖ ఆధ్వర్యంలో '50 ఏండ్ల ఉపాధ్యాయ ఉద్యమం - యూటీఎఫ్ ప్రస్థానం' అంశంపై జిల్లా అధ్యక్షులు ఎస్.సోమయ్య అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. 1974 ఆగస్టు 10వ తేదీన చారిత్రక అవసరంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) ఏర్పడిందని తెలిపారు. సుదీర్ఘమైన పోరాటాలు, నిరంతర ప్రాతినిధ్యాలు చేసి విద్యారంగంలో అనేక సమస్యలను పరిష్క రించడంలో నిక్కచ్చిగా ఉద్యమాలు చేపట్టినట్టు తెలిపారు. తత్ఫలితంగా రీగ్రూపింగ్ స్కేల్స్ సాధన, అప్రెంటీస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్ల సాధన, అప్రెంటీస్ రద్దు, టైమ్ స్కేల్ అమలు లాంటి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంలో యూటీఎఫ్ పెద్దన్న పాత్ర పోషించిందని కొనియాడారు. యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు, పీడీఎఫ్ ఎమ్మెల్సీల కృషి ఫలితంగా అనేక విద్యారంగ సమస్యలను పరిష్కరించుకున్నట్టు తెలిపారు. యూటీఎఫ్ నిరంతరం ఉపాధ్యా హక్కులు, బాధ్యతలే రెండు నేత్రాలుగా.. సంఘ ఆశయాల సాధన కోసం పనిచేస్తున్నదని స్పష్టం చేశారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీ.హెచ్.రాములు మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు మధ్యాహ్న భోజనం రేట్లను పెంచాలని కోరారు. మోడల్ పాఠశాలలోని ఉపాధ్యాయులకు వెంటనే బదిలీలు, పదోన్నతులు జరిపేలా చూడాలని తెలిపారు.

కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమమ్ బేసిక్ పే అమలు చేయాలన్నారు. కొత్త పీఆర్సీ రిపోర్టును వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే.యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి. శ్రీనివాసరెడ్డి, కె.అరుణ భారతి, జిల్లా కోశాధికారి వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు సీహెచ్.వీరారెడ్డి, బి.పాపిరెడ్డి, ఎం.నాగేశ్వర్‌రావు, బి.ఆడం, వి.రమేశ్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎస్.సాంబయ్య, సభ్యులు సీహెచ్.రమేష్, అకాడమిక్ కమిటీ కన్వీనర్ ఆర్.శ్రీను, సోషల్‌మీడియా కన్వీనర్ డి.శ్రీనివాసచారి, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ బి.ఆనంద్, వివిధ మండలాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు

మాదినేని భారతమ్మకు తమ్మినేని నివాళి



నవతెలంగాణ-ఖమ్మం

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ మాతృమూర్తి మాదినేని భారతమ్మ సంస్మరణ సభ ఆదివారం ఖమ్మం నగరంలోని ఎన్ఎస్‌పీ క్వార్టర్స్‌లోని మంచికంటి హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావులు హాజరై శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ.. భారతమ్మ వామపక్ష కుటుంబాల నుంచి వచ్చారని, అభ్యుదయ భావాలు కలిగిన ఆమె, పిల్లలను కూడా వామపక్ష భావాలవైపు నడిపించారని, వారి పెద్ద కుమారుడు రమేష్ ప్రస్తుతం పార్టీ జిల్లా కమిటీ సభ్యునిగా, రైతు సంఘం జిల్లా అధ్యక్షునిగా పని చేస్తున్నారని తెలిపారు. పార్టీ ఆశయాల సాధన కోసం వారి కుటుంబ సభ్యులను నడిపించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, బుగ్గవీటి సరళ, బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనినవాసరావు, మెరుగు సత్యనారాయణ, నందిపాటి మనోహర్, ఎం.ఎ.జబ్బార్, ఆర్. ప్రకాష్, నవీన్‌రెడ్డి, తాళ్ళపల్లి కృష్ణ, మడుపల్లి గోపాల్‌రావు, సీనియర్ నాయకులు తాతా భాస్కర్‌రావు, తల్లాడ మండల కార్యదర్శి ఐనాల రామలింగేశ్వరరావు, సత్యనారాయణరెడ్డి, తన్నీరు కృష్ణార్జున్‌రావు, మెరుగు రమణ, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

'చెక్‌డ్యామ్'ను పట్టించుకోకపోవడం శోచనీయం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ-గార్ల

మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలోని రాంపురం చెక్‌డ్యామ్‌పై వర్షాకాలంలో వరదనీటి ప్రవాహంతో నెలల తరబడి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నా ప్రభుత్వాలు చెక్‌డ్యామ్‌పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయకపోవడం శోచనీయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రాంపురం సమీపంలో తక్కువ ఎత్తులో ఉన్న పాకాల చెక్ డ్యామ్‌ను ఆదివారం స్థానిక సీపీఐ నాయకులతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. తక్కువ ఎత్తులో నిర్మించిన చెక్ డ్యామ్‌పై వరదనీరు అధికంగా ప్రవహిస్తుండటంతో వర్షాకాలంలో సుమారు 3 నెలల పాటు దాదాపు 10 గ్రామాల ప్రజలు రాకపోకలకు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెక్ డ్యామ్ వరదనీటిలో పడి అనేకమంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయన్నారు. ఎన్నికలప్పుడే చెక్ డ్యామ్‌పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం గుర్తుకు వస్తుందని, అతర్వాత ఆ ఊసే ఎత్తరని విమర్శించారు. చెక్ డ్యామ్‌పై వరదనీటిని ప్రజాప్రతినిధులు, అధికారులు వచ్చి పరిశీలించినా హైలెవల్ డ్యామ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయకుండా కాలక్షేపం చేస్తున్నారని ఆరోపించారు.

సమస్యను సీఎం రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి రెడ్డి, రాష్ట్ర, జిల్లా సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, బి అజయ్ సారథి, మండల కార్యదర్శి జె వెంకన్న, నరసింహారావు, రమేష్, లోకేష్, వెంకటేష్, జనార్థన్, బిక్షమయ్య, భీముడు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

షాడో సీఎంలు, మంత్రుల పాలన

- అస్తవ్యస్తంగా రాష్ట్ర ప్రభుత్వ తీరు :

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద,ముఠాగోపాల్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో షాడో ముఖ్యమంత్రులు, షాడో మంత్రుల పాలన నడుస్తున్నదనీ, దీంతో పాలన అస్తవ్యస్తంగా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆరోపించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మరో ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ అవగాహనతో ముందుకెళ్తూ బీఆర్ఎస్‌ను రాష్ట్రంలో లేకుం డా చేయాలని కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. సుంకిశాల ప్రాజెక్టు ప్రమాదంపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. సుంకిశాల ప్రాజెక్టు ఏజెన్సీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని కేటీఆర్ కోరినా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని అడిగారు. సుంకిశాల ప్రాజెక్టు ప్రమాదంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ ఇంకా చేయలేదనీ, ఈ ఏడాది ఇప్పటివరకూ రైతు భరోసా ఇవ్వలేదని విమర్శిం చారు. ఆరు గ్యారెంటీలపై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని అడిగారు. ఆర్థిక శాఖలో 8 శాతం కమీషన్‌తో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయన్నారు. రాష్ట్రం లోని కంపెనీలు ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బండి సంజయ్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా కాకుండా రేవంత్ రెడ్డికి సహాయ మంత్రిగా పనిచేస్తున్నారని విమర్శించారు. సొంత తమ్ముని కంపెనీతో రేవంత్‌రెడ్డి ఒప్పందం ఎలా చేసుకుంటారని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ మైత్రి బంధం అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో బయట పడిం దన్నారు. కాంగ్రెస్,బీజేపీలకు చెరో ఎనిమిది ఎంపీ స్థానాలిస్తే కేంద్రం నుంచి నిధులు ఎందుకు తేలేదని నిలదీశారు. కేటీ ఆర్ ను ఎందుకు అరెస్టు చేయాలో బండి సంజయ్ చెప్పా లని ప్రశ్నించారు. ఢిల్లీకి కప్పం కట్టడానికే సీఎం సమయం సరిపోవట్లేదని ఎద్దేవా చేశారు. ముఠాగోపాల్ మాట్లాడు తూ..హైదరాబాద్‌లో పారిశుధ్యం లోపించిందని విమర్శిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ బ్రాండ్ ఇమేజిని దెబ్బతీస్తున్నదన్నారు. పాతబస్తీలో రోజుకో హత్య జరుగు తున్నదనీ, శాంతిభద్రతలు లోపిస్తున్నాయని విమర్శించా రు. దోమలతో డెంగ్యూ విజృంభిస్తోందన్నారు. కుక్కకాట్లతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభు త్వం ఉందా? లేదా? అనేది అర్థం కావడం లేదన్నారు.

వైద్యం వికటించి 8 నెలల బాలుడు మృతి

- వైద్యుల నిర్లక్ష్యమే ప్రధాన కారణం
- ప్రయివేటు ఆస్పత్రి ఎదుట కుటుంబీకుల ఆందోళన
- రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఘటన



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

వైద్యం వికటించి ఎనిమిది నెలల బాబు మృతి చెందిన ఘటన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలోని ఓ ప్రయివేటు హాస్పటల్‌లో జరిగింది. బాలుని మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ ఆదివారం ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. చివరకు మధ్యవర్తులతో ఆస్పత్రి యాజమాన్యం బేరసారాలకు వచ్చినా బాలుడి కుటుంబ సభ్యులు ఆందోళన విరమించలేదు. దాంతో ఆస్పత్రి ఎదుట ఉద్రిత్త వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇబ్రహీంపట్నం మండలం రాయపోలు గ్రామానికి చెందిన మహేష్, ప్రవళిక దంపతులకు కుమారుడు ప్రజ్వల్(8నెలలు) ఉన్నారు. బాలుడికి శుక్రవారం తీవ్ర జ్వరం రావడంతో ఇబ్రహీంపట్నంలోని రవి కృష్ణ చిల్డ్రన్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. డెంగ్యూ ఫీవర్ వచ్చిందంటూ ఆస్పత్రిలో సిబ్బంది అడ్మిట్ చేసుకున్నారు. శనివారం ఉదయం పలు వైద్య పరీక్షలు చేశారు. ప్లేట్లెట్స్ భారీగా పడిపోయాయని, హైదరాబాద్‌కు తీసుకెళ్లాలంటూ తల్లిదండ్రులకు చెప్పగా వెంటనే హైదరాబాద్‌కు తరలిస్తుండగా అప్పటికే ఆరోగ్యం విషమించడంతో మార్గమధ్యలోనే బాలుడు మృతి చెందాడు. శుక్రవారం అడ్మిట్ చేసుకున్న డాక్టర్లు వైద్య పరీక్షలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్లనే బాలుడు చనిపోయాడంటూ బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. రెండు రోజులు ఆస్పత్రిలో ఉంచుకొని చేతులెత్తేసారని, పరిస్థితి విషమించిన తర్వాత మరో ఆస్పత్రికి తీసుకుపోవాలని సూచించడం ఏమిటనీ ప్రశ్నించారు. అంతేకాకుండా ఆస్పత్రిలో ఎలాంటి వసతులు లేకపోయినా తమను మభ్యపెట్టి బాలుని ప్రాణాలు తీశారని కన్నీరుమున్నీరుగా విలపించారు.

బాలుని మృతికి బేరసారాలు..

కండ్ల ముందే ఆడుకుంటున్న చిన్నారి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా చనిపోతే కేసు నుంచి బయటపడేందుకు ఆస్పత్రి యాజమాన్యం బేరసారాలకు వచ్చారు. బాలుని మృతికి డాక్టర్ నిర్లక్ష్యమే కారణమంటూ, ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. అందుకు కుటుంబ సభ్యులు నిరాకరించారు. తమలాంటి పరిస్థితి మరొకరికి రాకూడదంటే ఆస్పత్రిని సీజ్ చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ గుర్తింపు లేకుండా ఆస్పత్రి నడిపించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

15న సీఎం చేతుల మీదుగా.. సీతారామ 2,3 లిఫ్ట్ ప్రారంభం



- అదే రోజూ రూ.2 లక్షల రుణమాఫీ
- సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు ఉత్తమ్, పొంగులేటి

నవతెలంగాణ-వైరా

సీఎం రేవంత్‌రెడ్డి ఆగస్టు15న సీతారామ ప్రాజెక్టు 2, 3 లిఫ్ట్ ఇరిగేషన్లను ప్రారంభిస్తారని, అలాగే రూ.2 లక్షల రుణమాఫీ ప్రకటిస్తారని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. 15న ఖమ్మం జిల్లా వైరాలో జరిగే సీఎం బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆదివారం ఆయన పరిశీలించారు. అనంతరం ఉత్తమ్, పొంగులేటి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.2,400 కోట్ల ప్రాజెక్టును రూ.18 వేల కోట్లుగా మార్చి ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఇరిగేషన్ పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విధ్వంసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సొమ్ముతో కట్టిన ప్రాజెక్టుల్లో నిధుల దుర్వినియోగం జరిగిందని, సీతారామ ప్రాజెక్టుకు తిరిగి రాజీవ్ సాగర్ అనే నామకరణం చేయనున్నామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులతో ఇబ్బందులు ఎదురవుతున్నా చిత్తశుద్ధితో హామీల అమలు చేస్తున్నామని స్పష్టంచేశారు. రైతాంగానికి రూపాయి నుంచి లక్షన్నర వరకు రుణమాఫీ అయిందని, ఈ నెల 15న వైరాలో జరిగే రైతు సదస్సులో లక్షన్నర నుంచి రెండు లక్షల వరకూ మాఫీ చేస్తున్నామని తెలిపారు. పేదల భూములు ధరణి పేరుతో దొరలు దోచుకున్నారని, గత ప్రభుత్వం రూపొందించిన రెవిన్యూ చట్టాన్ని సవరించి ప్రజల మధ్యకు కొత్త రెవెన్యూ చట్టం తెస్తున్నామని చెప్పారు. ఎల్ఆర్ఎస్ విషయంలో సామాన్యులకు ఇబ్బంది లేకుండా క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఎల్ఆర్ఎస్‌లో 25 లక్షల అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రేషన్ కార్డుతో పాటు ఆరోగ్యశ్రీ కార్డు కూడా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మెన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మెన్ సూతకాని జై పాల్, టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ట్రైనీ డాక్టర్‌పై దారుణానికి నిరసనగా నేడు దేశవ్యాప్త సమ్మె



న్యూఢిల్లీ : కొల్‌కతా ఆస్పత్రిలో ట్రైనీ డాక్టర్‌పై లైంగికదాడి, హత్యకు నిరసనగా, ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీ ఆస్పత్రి వైదుల్యు, విద్యార్థులక సంఘీభావంగా సోమవారం దేశవ్యాప్త సమ్మెకు ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (ఎఫ్ఓఆర్‌డీఏ) ఆదివారం పిలుపునిచ్చింది. అత్యవసర సేవలు మినహా, దేశవ్యాప్తంగా ఆస్పత్రుల్లో మిగిలిన అన్ని సేవలను నిలిపి వేస్తున్నట్టు ప్రకటించింది. ఎంతో కఠిన పరిస్థి తులు మధ్య ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. 'ఆర్‌జి కర్‌లోని మా సహోద్యోగులకు సంఘీభావంగా సోమవారం దేశవ్యాప్తంగా ఆస్ప త్రులలో సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటిస్తు న్నాము. ఈ నిర్ణయం తేలికగా తీసుకోలేదు, న్యాయం, భద్రతా కోసం లేవనెత్తుతున్న డిమాండ్ల సాధనలో జాప్యం లేకుండా చూడ్డానికి ఇది ఒక అవసరమైన చర్య' అని ఎఫ్ఓఆర్‌డీఓ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా ఎఫ్ఓఆర్‌డిఎ ఐదు డిమాండ్లను లేవనెత్తింది. ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీ ఆస్పత్రి వైద్యుల డిమాండ్‌లను అంగీకరించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలి, అలాగే నిరసన తెలుపుతున్న వైద్యులపై పోలీసుల అణిచివేతలు నివారించాలని, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు గౌరవించాలని డిమాండ్ చేసింది. అలాగే ఈ కేసు విచారణ వేగంగా సాగాలని, బాధిత కుటుం బానికి న్యాయం, తగిన పరిహారం అందించాలని, అలాగే దేశవ్యాప్తంగా అన్ని ఆసుపత్రుల్లో ఆరోగ్య సంరక్షణ, సిబ్బంది భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి ప్రోటోకాల్‌ను జారీ చేయాలి అని డిమాండ్ చేసింది.

నేడు, రేపు నిరసనలు : ఎస్ఎఫ్ఐ

కొల్‌కతా దారుణ ఘటనను నిరసిస్తూ ఆగస్టు 12, 13 తేదీల్లో దేశవ్యాప్త నిరసనలకు భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) పిలుపుని చ్చింది. ఎస్ఎఫ్ఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శి మయూఖ్ బిస్వాస్ ఆదివారం విలేకరులతో మాట్లా డుతూ ఈ విషయాన్ని తెలిపారు.

బాధిత కుటుంబానికి బెదిరింపులు

కొల్‌కతాలో ట్రైనీ డాక్టర్ లైంగికదాడి, హత్యకు గురైన ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతుంది. అయితే ఈ సమయంలో బాధిత కుటుంబానికి అండగా ఉండాల్సిన పశ్చిమ బెంగాల్ పోలీసులు బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.

ఎస్జీటీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి

- ప్రాథమిక పాఠశాలలకు 10 వేల పీఎస్ హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేయాలి : టీపీటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎస్జీటీలకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు వై. అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. ఇందుకోసం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. ఆదివారం వర్చువల్ పద్ధతిలో టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రాథమిక పాఠశాలలకు పీఎస్ హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేసి డీఈడీతో పాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలుగా ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి మాట్లాడుతూ వెంటనే పీఆర్సీ కమిటీ నివేదికను తెప్పించుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖలో కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు పోస్టులను మంజూరు చేయాలనీ, భాషా పండితులు, పీఇటి పోస్టులను అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ఎం.ప్రకాష్ రావు, అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవిందర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి, డి.శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శులు గుంటి ఎల్లయ్య, ఆత్రం భుజంగరావు, ఎస్. కవిత, ఎం.రాములు, వివిధ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

సవరణ

ఆదివారం సంచికలో ప్రచురితమైన 'నిబద్ధ నేత, నిరాడంబర జీవి బుద్ధదేవ్' వ్యాసంలో "ప్రభుత్వ పాత్రను బలపర్చేలా తీర్పు నిచ్చింది" అని వున్న చోట 'సీపీఐ(ఎం) వైఖరిని బలపర్చేలా తీర్పు నిచ్చింది' అని చదువుకోవాలి.

- సంపాదకులు

పత్రికా స్వేచ్ఛ, విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం

- తెలంగాణ మీడియా అకాడమీ చైర్మెన్ కె శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పత్రికా స్వేచ్ఛ, సమాజాభివృద్ధి విద్యతోనే సాధ్యమవుతుందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మెన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎస్టీయూ భవన్‌లో ఆయన మాట్లాడారు. విద్యార్థులను ఉపాధ్యాయులు భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు. సమావేశంలో ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.పర్వత్ రెడ్డి, జి.సదానందం గౌడ్‌లు మాట్లాడుతూ... పే రివిజన్ కమిటీ తన నివేదికను పూర్తి చేసి ప్రభుత్వానికి వెంటనే అందించాలని కోరారు. ఎన్నో అవాంతరాలు ఎదురైనప్పటికి, ప్రభుత్వాన్ని ఒప్పించి, ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీల ప్రక్రియను పూర్తి చేయడంలో తమ సంఘం కీలక పాత్ర పోషించిందన్నారు. త్వరలోనే సర్వీసు రూల్స్ సాధించి, ఎంఈఓ, డిప్యూటీ ఈవో పదోన్నతులు ఇప్పించేందుకు సంఘం కృషి చేస్తుందన్నారు.

ఉపాధ్యాయులకు శాపంగా మారిన 317 జీవోపై నియమించిన కేబినెట్ సబ్ కమిటీ ద్వారా ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు బదిలీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం నాటికి డీఎస్సీ ద్వారా కొత్తగా ఉపాధ్యాయులను నియమించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, బదిలీ అయిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయడానికి కృషి చేస్తామన్నారు. సమావేశంలో 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రకార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

24 గంటల్లో చర్యలు తీసుకోకుంటే దేశవ్యాప్త నిరసనల్లో పాల్గొంటాం

- టీజూడా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తమ డిమాండ్లను 24 గంటల్లో తీర్చేలా చర్యలు తీసుకోకపోతే ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఫైమా)తో కలిసి దేశవ్యాప్త నిరసనల్లో పాల్గొంటామని తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (టీజూడా) హెచ్చరించింది. ఈ మేరకు ఆదివారం జూడా చైర్‌పర్సన్ డాక్టర్ డి.శ్రీకాంత్, అధ్యక్షులు డాక్టర్ కొమ్ము రాహుల్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.ఐజాక్ న్యూటన్ ఒక ప్రకటన విడుదల చేశారు. కోల్‌కతాలో గురైన పీజీ వైద్యవిద్యార్థిని దారుణ హత్యపై నిష్పక్షపాత విచారణ జరిపి, తక్షణం న్యాయం చేయాలని కోరారు. అలాంటి దారుణ ఘటనకు దారి తీసిన క్యాంపస్ పరిస్థితులపై విస్తృతంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

డాక్టర్ల భద్రత, ముఖ్యంగా అన్ని పని ప్రదేశాల్లో మహిళల భద్రతకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మెడికల్ కాలేజ్ క్యాంపస్ లోని సెమినార్ హాల్‌లోనే ఘటన జరగడం, ఆమెపై లైంగికంగా కూడా వేధింపులకు పాల్పడటం మెడికల్ కాలేజీలు, ఆస్పత్రుల్లో భద్రతపై లోతుగా ఆలోచించాల్సిన అవసరాన్ని తెలియజేస్తున్నదని చెప్పారు. యువ వైద్యుల భద్రత కోసం వైద్యులందరూ గళమెత్తాలని కోరారు. కేరళలోనూ ఒక యువ వైద్యుడు కత్తిపోటుకు గురయ్యారని వారు గుర్తుచేశారు.

గంగపుత్ర సంఘం పున:ప్రారంభోత్సవం

- హాజరైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాజీ కార్పొరేటర్ పద్మావతి డీపీ రెడ్డి



నవతెలంగాణ-బాగ్ అంబర్‌పేట్

పోచమ్మ బస్తీలోని గంగపుత్ర సంఘం పున:ప్రారంభమైంది. ఈ కార్య క్రమానికి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు బాగ్ అంబర్‌పేట్ మాజీ కార్పొరేటర్ పద్మావతి డీపీ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వారిని సంఘం సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు రామస్వామి, కూన సుధాకర్, కల్శెట్టి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని తండ్రి,ఇద్దరు కూతుర్ల మృతి



నవతెలంగాణ-మేడ్చల్

రైలు ఢీకొని తండ్రి, ఇద్దరు కూతుర్లు మృతి చెందిన సంఘటన మేడ్చల్ జిల్లా గౌడవెల్లి రైల్వే స్టేషన్‌లో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ పట్టణంలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో నివాసం ఉంటున్న కృష్ణ(38), కవిత దంపతులకు ఇద్దరు కూతుర్లు వర్షిత (10), వర్షిణి (7) ఉన్నారు. కృష్ణ.. గౌడవెల్లి రైల్వే స్టేషన్‌లో ట్రాక్ చెకింగ్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా, ఆదివారం పాఠశాలకు సెలవు కావడంతో తన ఇద్దరు కూతుర్లను తీసుకొని విధులకు వెళ్లాడు. కృష్ణ పనిచేసుకుంటుండగా రైల్వే ప్లాట్‌ఫామ్‌పై ఆడుకుంటున్న తన ఇద్దరు కూతుర్లు ఒక్కసారిగా రైల్వే ట్రాక్‌పైకి వచ్చారు. అదే సమయంలో నిజామాబాద్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్ ఆ పట్టాలపైకి రావడాన్ని గమనించిన కృష్ణ..

ఇద్దరు కుమార్తెలను కాపాడేందుకు ప్రయత్నించాడు. అదే సమయంలో రైలు ఢీకొని ముగ్గురూ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. భర్త, ఇద్దరు కూతుర్లు చనిపోయారన్న వార్త తెలుసుకున్న కవిత రోదనలతో రైల్వే స్టేషన్ పరిసరాల్లో విషాదం అలుముకుంది. కాగా రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

రైతు భరోసా ఆలస్యమేనా?

వానాకాలానికి అందనట్టేనా?

- సబ్ కమిటీ నివేదిక రావాలి
- అసెంబ్లీలో చర్చ.. ఆ తర్వాతే రైతు సాయం



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన రైతు భరోసా (రైతుపెట్టుబడి సాయం) ఆలస్యం కానుందా? ఈ వానాకాలం సీజన్‌కు అందనట్టేనా? తాజాగా రైతుల్లో నెలకొన్న సందేహాలివి. రాష్ట్ర ప్రభుత్వం సబ్ కమిటీ వేయడం, అసెంబ్లీలో చర్చిస్తామని చెప్పడంతో మరింత కాలయాపన అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆ కమిటీ ఇప్పటికే పది జిల్లాల్లో పర్యటించింది. పలువురు మేధావులు, రైతు సంఘాలు, రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించింది. ఇంకా నివేదిక రూపొందించాల్సి ఉన్నది. దాని ఆధారంగా అసెంబ్లీల్లో చర్చించి, తగిన నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు దఫాలుగా చెప్పిన విషయం తెలిసిందే. జూన్ మొదటివారం నుంచి వానాకాలం సీజన్ ప్రారంభమయ్యింది. ఆ సమయంలో వానలు కురిశాయి. విత్తనం నాటడం మొదలైంది. రైతులకు పంట పెట్టుబడి సాయం అవసరమవుతున్నది. మరో రెండు నెలలైతే యాసంగి సీజన్ కూడా వస్తుంది. ఈ నేపథ్యంలో రైతులకు పంట పెట్టుబడి సాయం అందకపోవడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. ఆరుతడి పంటలతోపాటు వరి నాట్లు పూర్తి కావొస్తున్నాయి. కానీ రైతు భరోసా అందలేదు. మరింత ఆలస్యమవుతుందని ప్రభుత్వం సాంకేతాలిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా పేరుతో పెట్టుబడి సాయాన్ని అందిస్తామని చెప్పింది. దానికి అనుగుణంగా రైతుబంధు ఇవ్వడంలో కొనసాగిన లోపాలను సరిదిద్దాలని నిర్ణయించింది. అందులో భాగంగా ముగ్గురు మంత్రులతో కూడిన సబ్ కమిటీని నియమించింది. రైతు బంధు తీసుకుంటున్న రైతుల వివరాలను సేకరించడంతోపాటు విధి, విధానాలను ఖరారు చేయనుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం పాస్‌బుక్ ఉన్న ప్రతీ రైతుకు రైతు బంధు పథకం కింద ఎకరాకు రూ ఐదువేల చొప్పున ఏడాదికి పదివేల రూపాయల పెట్టుబడి సాయం అందజేసింది. దీంతో సాగు చేయని భూములకు, రహదారులు, రియల్ ఎస్టేట్ భూములకు, ఇండ్లకు, ప్లాటింగ్ చేసిన భూములకు రైతు బంధు అందిందని కాంగ్రెస్ ఆరోపించింది. రాష్ట్రంలో 69 లక్షల మంది రైతులు 1.50 కోట్ల ఎకరాల సాగు చేస్తున్నారు. రైతు భరోసా కింద అనర్హులను తగ్గించాలని ప్రభుత్వం భావిస్తున్నది. గత ప్రభుత్వం ప్రతి సీజన్‌కు రూ 7560వేల కోట్ల చొప్పున వానాకాలం, యాసంగి సీజన్లకు కలిపి దాదాపు రూ 15వేల కోట్ల చొప్పున ఇచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎకరాకు రూ.7500 చొప్పున ఏడాదికి రూ 15వేల రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చింది. అందుకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కానీ ఇప్పటికే రుణమాఫీ కోసం రూ 30వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పింది. రెండు దఫాలుగా రుణమాఫీ చేసింది. దీంతో రైతు భరోసాకు కావాల్సిన నిధులు సమకూర్చడం సర్కారుకు పెను సవాల్‌గా మారింది. ప్రభుత్వం అనుకున్న రైతు రుణమాఫీ పూర్తి అయిన తర్వాతే రైతు భరోసాపై దృష్టి సారించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. కొంత ఆలస్యమైనా, రైతులు ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటున్నా ఆ తర్వాత ఎకరాకు సీజన్‌కు రూ. 7500 చొప్పున ఇస్తామని భరోసా ఇస్తున్నది.

డ్రగ్స్‌కి బానిసలైతే భవిష్యత్తు నాశనమే

- సెంట్రల్ జోన్ డీసీపీ, డీవైఎఫ్ఐ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విద్యార్థులు, యువత గంజాయికి, డ్రగ్స్‌కు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సెంట్రల్ జోన్ డీసీపీ ఆక్షాంష్ యాదవ్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ యువతకి పిలుపునిచ్చారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) హైద్రాబాద్ సెంట్రల్ సిటి కమిటి అధ్వర్యంలో 'గంజాయి,డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుకుందాం' వాల్ పోస్టర్‌ను ఆదివారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు . ఈసందర్భంగా డీసీపీ మాట్లాడుతూ అనేకమంది విద్యార్థులు, యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత చదువులకు ఉద్యోగాలకు దూరమై కుటుంబాలకు భారమవుతున్నారని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ కదలికలు ఎక్కడ కనిపించినా వెంటనే పోలీస్ యంత్రాంగానికి సమాచారం ఇవ్వాలని కోరారు. యువత, విద్యార్థులు తమ భవిష్యత్తును నాశనం చేసుకోకుండా ఉపాధి కోసం ప్రయత్నాలు చేయాలని సూచించారు. అనంగంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వినియోగం వలన యువశక్తి పెడదారి పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయాలని పనిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం జరుగుతున్నా డ్రగ్స్ వినియోగం తగ్గడం లేదని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేయాని డిమాండ్ చేశారు. అక్రమ రవాణాను అడ్డుకోవాలనీ, ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ప్రభుత్వాలు, సమాజం అందరూ కలిసి కట్టుగా పోరు సాగిస్తే మాదక ద్రవ్యాల మహమ్మారిని తరిమివే యొచ్చన్నారు.కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఐత విజయ్ హైద్రాబాద్ సెంట్రల్ సిటి జిల్లా అధ్యక్షులు దామెర హష్మీబాబు, జిల్లా కార్యదర్శి ఎండి.జావెద్, జిల్లా మాజీ కార్యదర్శి కొమ్ము విజయ్, జిల్లా ఉపాధ్యక్షుడు జాజల రవి పాల్గొన్నారు.

నెలనెలా నాటి 'కళ'



(మొదటిపేజీ తరువాయి)

సమయంలో నాటికలను ఆదరించే స్థితి ఉంటుందా..? ద్వంద్వ అర్థాల స్కిట్ షోల ముందు అభ్యుదయ నాటికలు నిలుస్తాయా..?? ఇటువంటి ప్రశ్నలకు సమాధానమే ఈ 'నెల నెలా.. వెన్నెల'. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే రాష్ట్రస్థాయిలో ఏకైక నాటిక పరిషత్‌గా ఈ అభ్యుదయ సాంస్కృతిక కదంబం కొనసాగుతోంది. తెలంగాణ తొలితరం అమరుడు అన్నాబత్తుల రవీంద్రనాథ్ పేరిట ఏర్పడిన ఖమ్మం కళా సాంస్కృతిక సంస్థ, ఖమ్మం కళాపరిషత్, ప్రజా నాట్యమండలి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'నెలనెలా.. వెన్నెల' ఏడేండ్లుగా నిర్విరామంగా నాటిక ప్రదర్శనలకు వేదిక అవుతోంది. ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రం హాల్ తప్ప.. ఎటువంటి సదుపాయాలు లేని రోజుల్లో కుర్చీలు, బల్లలు, కర్టేన్‌లు.. ఇలా అన్నింటినీ సమకూర్చుకున్నది మొదలు.. ఈ మూడు కళాసంస్థలు సమన్వయంతో పనిచేస్తూ 'నెల నెలా.. వెన్నెల'ను ఖమ్మం ప్రజానీకానికి అందుబాటులోకి తెచ్చాయి.

'నెల నెలా.. వెన్నెల' నేపథ్యం

2007లో ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఉన్న కె.దేవేంద్ర, అన్నాబత్తుల సుబ్రమణ్యకుమార్ 'నెల నెలా.. వెన్నెల'కు శ్రీకారం చుట్టారు. ఓ ఏడాది పాటు నిర్విరామంగా కొనసాగిన తర్వాత ఆర్థిక ఒడిదొడుకులతో నిలిచిపోయింది. 2009లో ఖమ్మం కళాపరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు వి.అప్పారావు, డాక్టర్ నాగబత్తిన రవి దీని బాధ్యతలు తీసుకున్నారు. సరైన ప్రచారం లేకపోవడంతో ప్రేక్షకుల ఆదరణ లేక నాటికలు నిలిచాయి. ఈ క్రమంలో సుబ్రమణ్యకుమార్ సోదరుడు, తొలితరం తెలంగాణ పోరాట యోధుడు అన్నాబత్తుల రవీంద్రనాథ్ పేరుతో ఖమ్మం కళా సాంస్కృతిక సంస్థను నెలకొల్పారు. దీనికి ప్రజానాట్యమండలి సహకారం, ఖమ్మం కళాపరిషత్ తోడ్పాటు వెరసి 'నెలనెలా..వెన్నెల' 2015 జూన్ నుంచి నిర్విరామంగా కొనసాగుతోంది. నెలలో ప్రతి మూడో ఆదివారం అభ్యుదయ నాటిక ప్రదర్శన ఉంటుంది. కోవిడ్-19 నేపథ్యంలో 23 నెలల పాటు నిలిచింది మినహా ప్రారంభించిన నాటి నుంచి ఎప్పుడూ ఆగలేదు. ప్రతి ఆదివారం నాటికకు ముందు ప్రాచీన కళలు ఒగ్గుకథ, బుర్ర కథ, హరికథ, స్థానిక కళాకారులను ప్రోత్సహించేందుకు పాటలు.. వంటి ప్రదర్శనలు ఓ అరగంట పాటు ఇస్తుంటారు. ఆ తర్వాత ఓ గంట పాటు నాటిక కొనసాగుతుంది. ఈ నాటికలను కూడా ఇతివృత్తం ఆధారంగా.. కళా పరిషత్ ప్రదర్శనలు తిలకించి ఎంపిక చేస్తారు.

దీనిలో భాగంగా ఏడో వార్షికోత్సవం సందర్భంగా రోజుకు మూడు చొప్పున 9 నాటికలను ఎంపిక చేసి ఈనెల 9, 10, 11 తేదీల్లో ప్రదర్శించారు. ప్రతి నాటికకు రూ.25వేల పారితోషికం ఇచ్చారు. మొత్తం వంద మందికి పైగా కళాకారులు ఈ నాటిక ఉత్సవాల్లో పాల్గొన్నారు. మూడు రోజుల పాటు రాత, మూల్యం, రాజుగారి గోచి, దారుణం, అందిన ఆకాశం, సంపద, ఇంద్రప్రస్థం, అనూహ్యం, పాశం నాటికలను ప్రదర్శించారు. రోజుకు 500 నుంచి వెయ్యి మంది ప్రేక్షకులు ఈ నాటికలను తిలకించారు.

ఖమ్మం.. కళాపోషకుల గుమ్మం

నెలనెలా..వెన్నెలతో ఖమ్మం కళాపోషకుల గుమ్మంగా మారిందనడంలో అతిశయోక్తి లేదు. ప్రతినెలా రూ.80వేల నుంచి రూ.లక్ష ఖర్చు వస్తున్నా దాతల సహకారంతో ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతోంది. భాషా సాంస్కృతిక సమాఖ్య దీనిని గుర్తించి ప్రతి సంవత్సరం రూ.2 లక్షలు, 12 నెలలకు 12 మంది నాటిక స్పాన్సర్లు, నెలకు రూ.వెయ్యి నుంచి రూ.5వేల వరకు ఇచ్చే దాతలు పదుల సంఖ్యలో ఉన్నారు. వీరితో పాటు నిర్వాహకులు నాగబత్తిని రవి భార్య మాలతి జ్ఞాపకార్థం ఏటా రూ.1.15 లక్షలు, జగన్‌మోహన్‌రావు రూ.30వేలు, ఏఎస్ కుమార్ ప్రతినెలా రూ.2వేలకు పైగా వెచ్చిస్తున్నారు. ప్రతి సంవత్సరం అకౌంట్స్ ఆడిట్ చేస్తూ పారదర్శకంగా వ్యవహరించుతుండటంతో కళాపోషకులు మరింతగా ముందుకు వస్తున్నారు.

కళారాధకులు.. కళాకారుల తోడ్పాటు..



'నెల నెలా.. వెన్నెల'లో భాగంగా అనేక మంది కళారాధకులు, కళాకారులు ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సహకరిస్తున్నారు. సినీ నటులు తూర్పు జయప్రకాశ్‌రెడ్డి, సుబ్బరాయశర్మ ఈ వేదికపై రెండేసి నాటికల్లో నటించారు. అనేక మంది సినీ ప్రముఖులు పరుచూరి బ్రదర్స్, గొల్లపూడి మారుతిరావు, రాళ్లపల్లి, హాస్యనటుడు శ్రీనివాసరెడ్డి, ఆర్.నారాయణమూర్తి, గంగోత్రి సాయి, మాదాల రవి, రాజ్యలక్ష్మి, వైజాగ్ ప్రసాద్ ఇలా అనేక మంది నెలనెలా వెన్నెలకు అతిథులుగా హాజరయ్యారు. పూర్వ కలెక్టర్ వీపీ గౌతమ్ ఇక్కడి నాటికలను తిలకించి ప్రేరేపితులయ్యారు. ఆయన సతీమణి గౌతమి పులకించి నాట్యమాడారు. ఇదీ నేటి యువతరాన్ని సన్మార్గంలో నడిపించేలా ఉన్న ఈ నాటికలను ప్రతినెలా ఓ కళాశాల విద్యార్థులు 30 మందికి తగ్గకుండా తిలకించాలని గౌతమ్ చర్యలు తీసుకున్నారు.

మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, జిల్లా కలెక్టర్లు అనేక సందర్భాల్లో ఈ నాటికలకు అతిథులుగా హాజరయ్యారు. నాటికలకు వస్తున్న ఆదరణపై నిర్వాహకులు జగన్మోహన్‌రావు, సుబ్రమణ్యకుమార్, కె.దేవేంద్ర, వీవీ అప్పారావు, డాక్టర్ నాగబత్తిన రవి, డాక్టర్ వేల్పుల విజేత, నామా లక్ష్మీనారాయణ, వేముల సదానంద్‌ను అభినందించారు.



అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకం చేపట్టాలి

- కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో విద్యా వాలంటీర్ల నియామకాలు జరిపి రిలీవ్ కానీ ఉపాధ్యాయులను బదిలీ అయిన స్థానాలకు పంపాలని తెలంగాణ రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మ్యాన పవన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నారాయణపేట, వికారాబాద్ జిల్లాలకు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల పేరిట నియమిస్తూ, గౌరవ వేతనం రూ. 15,600గా నిర్ణయించడం హర్షణీయమని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకాలు వెంటనే పూర్తి చేసి రిలీవ్ కానీ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ప్రతి పాఠశాలలో ప్రధానోపాధ్యాయ పోస్టుతో పాటు బోధనేతర పనుల కోసం పాఠశాలలో నాన్ టీచింగ్ పోస్టును మంజూరు చెయ్యాలని విజ్ఞప్తి చేసారు.

కొట్టుకుపోయిన తుంగభద్ర గేటు

(మొదటిపేజీ తరువాయి)

గేట్లనూ ఎత్తి 90 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఏటా డ్యాం గేట్ల వార్షిక తనిఖీ నిర్వహిస్తారు. ఈ ఏడాది మేలో ఇంజనీర్లు ఈ తనిఖీ నిర్వహించారు. గేట్ల నిర్వహణ సక్రమంగా లేదని, ప్రత్యామ్నాయంగా గేట్లు ఏర్పాటు చేసుకోవాలని నిపుణులు హెచ్చరించారు. వాటిని తుంగభద్ర బోర్డు అధికారులు పట్టించుకోకపోవడంతోనే ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. డ్యాం గేట్ కొట్టుకుపోయిన ప్రాంతాన్ని విశ్రాంత ఇంజనీర్ కన్నయ్య నాయుడు పరిశీలించారు. తుంగభద్ర డ్యాం గేట్ల నిర్మాణ పనులు జరిగేటప్పుడు ఆయన ఇంజనీర్‌గా ఉన్నారు. గేటు మరమ్మతులు పూర్తి కావడానికి ఐదు నుండి ఆరు రోజులు సమయం పడుతుందని ఆయన తెలిపారు. డ్యాం నిర్మించిన 71 సంవత్సరాల్లో ఎప్పుడూ ఇలాంటి ఘటన జరగలేదన్నారు. తుంగభద్ర రిజర్వాయర్ నుండి నదిలోకి నీరు వథాగా పోకుండా తుంగభద్ర బోర్డు అధికారులు చర్యలు చేపట్టారు. గేట్ల వద్ద చైన్లకు మరమ్మతు పనులు మొదలెట్టారు. రబ్బరు గేట్ల ఏర్పాటు ద్వారా నీటిని నిలువరించేందుకు అవకాశాలను పరిశీలిస్తున్నారు. జలాశయ నీటి నిల్వ సామర్థ్యం 105.788 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 104.182 టిఎంసిలు ఉన్నాయి. ప్రస్తుతం డ్యాంకు ఇన్‌ఫ్లో 24,500 క్యూసెక్కులు మాత్రమే ఉంది. భవిష్యత్తులో మంచి వర్షాలు కురిస్తే తప్ప మళ్లీ డ్యాం నిండే పరిస్థితి లేదని అధికారులు చెబుతున్నారు. దిగువ ప్రాంతాలైన కర్నూలు జిల్లా కౌతాళం, కోసిగి, మంత్రాలయం, నందవరం మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రంజిత్ బాషా హెచ్చరికలు జారీ చేశారు. ఆయా మండలాల తహశీల్దార్లను అప్రమత్తం చేశారు.

కర్నాటక డిప్యూటీ సీఎం పరిశీలన



తుంగభద్ర డ్యామ్ 19వ గేటును కర్నాటక డిప్యూటీ సీఎం డికె.శివకుమార్ ఆదివారం పరిశీలించారు. గేటు ధ్వంసం అవడానికి కారణాలను ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ తుంగభద్ర డ్యామ్ 19వ గేటు కొట్టుకుపోవడం బాధకరమన్నారు. 17వ గేటు నుంచి 32వ గేట్ల నిర్వహణ బాధ్యత కర్ణాటక ప్రభుత్వం చూస్తోందని తెలిపారు. నిపుణుల బృందం జలాశయాన్ని పరిశీలిస్తోందని చెప్పారు. కేంద్ర జల సంఘం కూడా నిపుణులను పంపిందని తెలిపారు. తుంగభద్ర డ్యామ్‌లో 40 నుంచి 50 టిఎంసిలు నిల్వ ఉంచి మిగతా నీటిని నదికి విడుదల చేస్తే గేటు మరమ్మతులకు ఆస్కారం ఉంటుందన్నారు. వీలైనంత త్వరగా గేటు పునరుద్ధరణ చేస్తామని చెప్పారు. ఈ ఏడాది ఖరీఫ్ పంటలకు మాత్రమే నీళ్లు అందేలా చూస్తామని, రబీ పంటకు నీరు అందించడం కొంచెం కష్టమేనని అన్నారు. రైతులు సహకరించాలని కోరారు. అంతకు ముందు డ్యాంను కర్నాటక మంత్రి శివరాజ్ పరిశీలించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా

తుంగభద్ర డ్యామ్‌లో నీటి వృథాను నియంత్రించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సూచించారు. తుంగభద్ర డ్యామ్ గేటు కొట్టుకుపోయి నీరు వృథాగా పోతున్న నేపథ్యంలో ఆదివారం జలవనరుల శాఖ అధికారులు, మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్‌తో ఆయన సమీక్షించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. నిర్వహణలోలేని పాత గేటు కొట్టుకుపోయిందని ముఖ్యమంత్రికి జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ వివరించారు. డ్యాంలో ఆరు మీటర్ల ఎత్తు వరకు నీరు ఉందని తెలిపారు. స్టాప్‌లాక్ అరేంజ్‌మెంట్ ద్వారా నీరు వృథా కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

తక్షణం ప్రాజెక్టు వద్దకు డిజైన్ టీమును పంపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ఘటనపై తుంగభద్ర డ్యామ్ అధికారులతో మాట్లాడాలని మంత్రి పయ్యావుల కేశవ్‌కు సూచించారు. తాత్కాలిక గేటు ఏర్పాటుపై డ్యామ్ అధికారులతో మాట్లాడాలన్నారు. తగిన సహకారం అందించాలని పయ్యావులకు సూచించారు. తాత్కాలిక స్టాప్‌లాక్ గేటు ఏర్పాటుకు ఇబ్బందులున్నాయని, పాత డిజైన్ కావడం వల్ల స్టాప్‌లాక్ గేట్ ఏర్పాటు చేయలేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రికి పయ్యావుల వివరించారు.

తుంగభద్ర నీటి పరిరక్షణకు చర్యలు : మంత్రి పయ్యావుల కేశవ్

తుంగభద్ర రిజర్వాయర్లోని నీటి పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలనూ బోర్డు అధికారులు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తాను తుంగభద్ర బోర్డు అధికారులతో చర్చించినట్లు, నష్టం జరిగిన ప్రాంతంలో తాత్కాలిక గేట్ల ఏర్పాటుకు రిటైర్డ్ ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి అవసరమైన డిజైన్లను పొందినట్లు తెలిపారు. తాత్కాలిక గేట్ల ఏర్పాటుకు ఇద్దరు కాంట్రాక్టర్లను ఖరారు చేసినట్లు చెప్పారు. వెంటనే గేట్ల ఏర్పాటు పనులు మొదలవుతాయని, అధికారులు కూడా ఆ ప్రాంతానికి చేరుకున్నారని తెలిపారు. గేట్ కొట్టుకుపోయిన ప్రాంతాన్ని అనంతపురం జిల్లా రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, కర్నూలు జిల్లా ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అప్రమత్తం చేయాలని కలెక్టర్లను ఆదేశించాం : మంత్రి నిమ్మల

తుంగభద్ర డ్యామ్ గేటు ఊడిపోయిన ఘటనతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టరును ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాలైన కౌతాలం, కోసిగి, మంత్రాలయం, నందవరం ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. శ్రీశైలం, సాగర్, పులిచింతల ప్రాజెక్టుల అధికారులకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

ఏపీలోనూ గతంలో ఇటువంటి సంఘటనలు

ఏపీలో గతంలో డ్యాం గేట్లు కొట్టుకుపోయిన సంఘటనలు ఉన్నాయి. 2021లో ఆగస్టులో పల్నాడు జిల్లా పులిచింత ప్రాజెక్ట్ క్రస్ట్ గేటు నీటిని విడుదల చేస్తున్న సమయంలో కొట్టుకుపోయింది. 2023 ఆగస్టులో ఈ గేటును పునర్నిర్మించారు. గత ప్రభుత్వంలోనే ప్రకాశం జిల్లాలోగల గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేటు కూడా కొట్టుకుపోయింది. పులిచింతల, గుండ్లకమ్మ ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోయినా వెంటనే స్టాప్‌లాగ్ గేట్ ఏర్పాటు చేయడంతో నీటి వృథాను అరికట్టారు. తుంగభద్ర ప్రాజెక్టుకు స్టాప్‌లాగ్ గేట్ అమర్చే అవకాశం లేకపోవడంతో నీరు వృథాగా పోతోంది.

లాస్ ఏంజెల్స్‌లో మళ్లీ కలుద్దాం..!

(మొదటిపేజీ తరువాయి)

ముగిశాయి. పారిస్‌కు బై బై.., లాస్ ఏంజెల్స్‌కు వెల్‌కమ్ అంటూ క్రీడాకారులు సెలవు తీసుకున్నారు. ఫ్రెంచ్ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టి పడేలా సాగిన ముగింపు వేడుకలు ఔరా అనిపించాయి. రెండు వారాల క్రితం ప్రధాన స్టేడియం వెలుపల జరిగిన ప్రారంభోత్సవ వేడుకలు ఒక ఎత్తు అయితే, ముగింపు వేడుకలు మరో ఎత్తు. ముగింపు సంబరాల్లో కళ్లు మిరుమిట్లు గొలిపే లేజర్ కాంతులతో బాటు సంప్రదాయ బద్ధమైన నృత్యాలు, రకరకాల కళా రూపాలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. ముగింపు సందర్భంగా జరిగిన క్రీడాకారుల మార్చ్‌పాస్ట్‌లో భారత త్రివర్ణ పతాకాన్ని హాకీ గోల్ కీపర్ శ్రీజేష్, యువ షూటర్ మను భాకర్ చేబూని ముందు నడవగా, మిగతా క్రీడాకారులు వారిని అనుసరించార. పారిస్ ఒలింపిక్స్ ముగింపును పురస్కరించుకుని ఒలింపిక్ పతాకాన్ని అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం(ఐఓసి) అధ్యక్షులు థామస్ బాచ్ తదుపరి ఒలింపిక్స్‌కు ఆతిథ్యమిచ్చే లాస్ ఏంజెల్స్ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హాలీవుడ్ నటుడు , నిర్మాత టామ్ క్రూజ్ తదితరులు పాల్గొన్నారు. చివరిలో అథ్లెట్ల పరేడ్ జరిగింది. జులై 26న సీన్ నదిలో ప్రారంభమైన విశ్వక్రీడలు ఆగస్టు 11 రాత్రి జరిగిన ముగింపు ఉత్సవాలతో పూర్తయ్యాయి. 14 రోజుల పాటు సాగిన ఈ విశ్వక్రీడల్లో 206 దేశాలనుంచి 10.714 క్రీడాకారులు పాల్గొన్నారు. 32 క్రీడాంశాలకు గాను 48 ఈవెంట్స్ జరగ్గా.. మొత్తం 329 స్వర్ణ పతకాలను అందజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
సోమవారం | ఆగస్టు 12, 2024 | www.navatelangana.com

హేమలతకు రాణి రుద్రమదేవి లెజెండరీ అవార్డు

నవతెలంగాణ-ఓయూ



గత 10 సంవత్సరాల నుండి విద్యార్థులకు సాధారణ ఫీజులతో ఉత్తమ విద్యను, ఉద్యోగ సేవలు అందిస్తున్న షాపూర్ నగర్, కొంపల్లి క్యాపిటల్ విద్యా సంస్థల డైరెక్టర్ తాటిచర్ల హేమలతకు 78వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాణి రుద్రమదేవి లెజెండరీ అవార్డు-2024ను రవీంద్ర భారతీలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. సంస్థ అధ్యక్షురాలు డా.ఎస్.సరోజనమ్మ ,మాక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ,దైవా జ్ఞ శర్మ చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా హేమలతకు కళాశాల అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

కోడిపందాల
బెట్టింగ్ దారులను అరెస్ట్ చేసిన పోలీసులు

నవతెలంగాణ- కంటోన్మెంట్



బోయిన్‌పల్లి పోలీసులు ఆదివారం సాయంత్రం 9మంది కోళ్ల పందాలు ఆడుతున్న నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుండి మూడు కోడి పుంజులను, ఏడు సెల్ ఫోన్‌లను, 24 చిన్న కత్తులు ఇంకా ఎనిమిది వేలకు పైగా నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బోయిన్పల్లి వాటర్ ట్యాంక్ సమీపంలో ఉన్న టీచర్స్ కాలనీలో కోడిపందాలు ఆడుతున్నారని ఈ పక్కా సమాచారం రావడంతో పోలీసులు దాడి చేసి వారిని అదుపులో తీసుకున్నారు.

అత్యధిక స్టేట్ ర్యాంకులు సాధించిన పీవీజీఆర్ విద్యార్థులు



నవతెలంగాణ -ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ (సీపీజీఈటీ-2024) భౌతికశాస్త్రం ఫలితాలల్లో అత్యధిక స్టేట్ ర్యాంకులు సాధించిన పీవీజీఆర్ విద్యార్థులు తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచారని పీవీజీఆర్ అకాడమీ డైరెక్టర్ కన్యమ్ ఫౌండేషన్ సభ్యులు డా. పవన్ కుమార్ అభినందించారు. కన్యమ్మ ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో ఉచిత శిక్షణ పొందిన విద్యార్థులు, రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించడం ఆనందంగా ఉందన్నారు.

ఈ శుక్రవారం విడుదలైన భౌతికశాస్త్రం పీజీ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో పీవీజీఆర్ ఫిజిక్స్ అకాడమీ విద్యార్థులు వరుసగా ఫాతిమా 1వ, అంజన్న 3వ, కమల్ ప్రసాద్ 5వ, పవన్ సాయి 6వ, రాజేందర్ 7వ, అఖిల్ 19వ, శివాని 24, శృతి 30, కవిత 34, తుకారాం 43, అఖిల 50, నితిన్ 54, రాకేష్ 64, ఉపేందర్ 84, పూజ 86, పృథ్వీ 97,అంకిత 103,అఖిల 106, జశ్వవి 166 రాష్ట్ర స్థాయిలో మెరుగ్గైన ర్యాంకులు సాధించారు. మొదటి పది ర్యాంకుల్లో 5, మొదటి 50 ర్యాంకుల్లో 11 మరియు మొదటి 100 ర్యాంకులలో 15 ర్యాంకులతో పివిజిఆర్ ఫిజిక్స్ అకాడమీ రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి విజయదుంకా మోగించారన్నారు. ఇందుకు సహకరించిన ఫౌండేషన్ సభ్యులకు, ఫిజిక్స్ లెక్చరర్లు సౌజన్య, లావణ్య, డా. మధు, డా. స్వాతి, కృష్ణయ్య, ఇవాంజలి, నాగరాజు, రాజ్ కమల్, భాను ప్రసాద్, డైనమిక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ (మీర్పేట్), హాస్టల్ వార్డెన్స్ లక్ష్మి , శ్రీకాంత్ ల విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులు డా. పవన్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విద్యారంగ సమస్యలపై ఉద్యమించండి

- పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి అల్లూరి విజయ్

నవతెలంగాణ - ఓయూ

నూతన విద్యార్థి, విద్యార్థులకు విప్లవ స్వాగతం పలుకుతూ రాష్ట్రంలోని విద్యారంగంలో నెలకొన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి లోకం ఉద్యమించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి అల్లూరి.విజయ్ పిలుపునిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట ఆదివారం పీడీఎస్‌యూ విద్యార్థుల ఆధ్వర్యంలో కరపత్రాలను విజయ్ ఆవిష్కరించారు. విద్యాలయాల్లో ఏళ్ల తరబడి నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి, విద్యారంగం నేడు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నట్లు చెప్పారు. విద్య అనేది చైతన్యాన్ని పెంచి ప్రశ్నించేటువంటి తత్వాన్ని అసమానులతో తొలగించే సామాజిక స్పృహకు సాధనం కావాలి కానీ నేడు ఉన్నటువంటి విద్యా వ్యవస్థ డబ్బున్న వాడికి విద్య పేదవాడికి విద్య అక్కర్లేదు అన్నట్టు అంగట్లో సరుకులాగా విద్యా వ్యాపారం కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ర్యాంకుల కోసం పాకలాటలో పశువుల కొట్టం లాంటివి హాస్టల్ గదుల్లో విద్యార్థుల్ని కుక్కి ఒక నిర్బంధంలో పోటీ తత్వాన్ని పెంచి మార్కులే జీవితపు కొలమానంగా భ్రమలు కల్పిస్తున్నాయని మండిపడ్డారు. విద్య అనేది అందని ద్రాక్షగా మార్చి కుట్రలను దశల వారీగా పాలకవర్గాలు కొనసాగిస్తున్నాయి. విద్యార్థులు చదువుకునే దశ నుండి నేడు చదువును కొనే పరిస్థితికి నెట్టబడ్డారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులతో ఎప్పుడు మొదలైంది గతంలో కంటే ఎక్కువ కార్పొరేట్ విద్యా సంస్థలకు విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చి వారి ఫీజులతో దోపిడీకి పాలకులు చట్టబద్ధత కల్పించారని ఆరోపించారు. నిబంధనలు పాటించకుండా కనీస మౌలిక వసతులు కల్పించకుండా లక్షలాది రూపాయలు ఫీజుల దోపిడీ యథేచ్ఛగా కొనసాగుతుంది. రాష్ట్రంలో ఉన్నటువంటి



ప్రభుత్వ అధికారులు విద్యాశాఖ అధికారులు మామూలు మత్తులో మునిగితేలుతున్నారు తప్ప విద్యారంగ సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం లేదని నేతలు విజయ్ అన్నారు. ఒకవైపు విద్యాలయాలు సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే మరోవైపు విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్న ప్రభుత్వం బడ్జెట్లో కేవలం నామమాత నిధులను విద్యారంగానికి కేటాయించి తన బూటకపు వాగ్దానాల విధానాన్ని బహిరంగపరిచిందన్నారు.

విద్యావ్యవస్థను పూర్తిగా కార్పొరేటీకరణ చేయడానికి ప్రైవేట్ యూనివర్సిటీలను ప్రోత్సహిస్తుందని దానిలో భాగంగానే యూనివర్సిటీలో బోర్డు కమిటీ నియమించడం జరుగుతుందన్నారు. తద్వారా విశ్వవిద్యాలయాలు స్వయంప్రతిని కోల్పోతున్నాయి అని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులు చదువుతున్న పాఠశాలలకు హాస్టళ్లకు పక్కా భవనాలు లేవన్నారు. ఒకవేళ ఉన్న అవి శిథిలా వ్యవస్థలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటివలన ఎందరో విద్యార్థులు తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారు. అట్లాగే రాష్ట్రంలో విద్యారంగానికి సంబంధించినటువంటి విద్యాశాఖ మంత్రి లేరు, వర్సిటీలో వీసీల నియామకం చేపట్టలేదన్నారు. కమిటీల పేరుతో కళాశాప్యం చేస్తూన్నట్లు చెప్పారు. యూనివర్సిటీలలో విద్యార్థులకు సరిపడా ప్రొఫెసర్స్ గాని నాన్ టీచింగ్ స్టాఫ్ గాని లేరన్నారు. తద్వారా పరిపాలన వ్యవస్థ పూర్తిస్థాయిలో కుంటుపడుతుందన్నారు. హాస్టల్లో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక రకాల ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా మొద్దు నిద్ర వీడి విద్యాశాఖ మంత్రిని, వీసీలను నియమించాలని కోరారు. లేనిపక్షంలో పీడీఎస్‌యూ (విజృంభణ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అందోళన కాబట్టి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ విజయ్, ఏపూరి పవన్, పాలేష్, భద్రం, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

'24న హైబిజ్ టీవీ ఫుడ్ అవార్డ్స్ అందజేత'

- ఈ నెల 18 వరకు ఫుడ్ అవార్డ్స్‌కు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ



నవతెలంగాణ - బంజారా హిల్స్

హైబిజ్ టీవీ ఫుడ్ అవార్డ్స్ 3వ ఎడిషన్ ఈ నెల 24న జరుగబోతోంది. దీనికి సంబంధించిన ట్రోఫీ అండ్ పోస్టర్‌ను ఆదివారం సోమాజిగూడలోని మెర్క్యూర్ హోటల్లో (సీనియర్ వీపీ సేల్స్ అండ్ మార్కెటింగ్ - జెమిని ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా), పి చంద్రశేఖర్ రెడ్డి, హైబిజ్ టీవీ తెలుగు నౌ ఎండి ఎం రాజగోపాల్‌లు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...హైదరాబాద్‌ను గ్రాఫ్లో అత్యున్నత స్థానానికి తీసుకొచ్చేందుకు కృషి చేసిన వ్యక్తులను.. ఫుడ్ అవార్డ్స్ 3వ ఎడిషన్ లో భాగంగా హైబిజ్ టీవీ సత్కరిస్తుందని తెలిపారు. వారితోపాటు హోటళ్లు, రెస్టారెంట్లు, జ్యూస్ ఔట్ లెట్లు, బేకరీలు, మండి మొదలగు విభాగాల్లో సర్వీస్ అందిస్తున్న బ్రాండ్లకు పురస్కారాలను అందజేయనుందన్నారు. తాజ్ డెక్కన్ లో ఆగస్టు 24న జరిగే ఈ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరవుతారని చెప్పారు. హైబిజ్ టీవీ ఇప్పటికే మీడియా, ఉమెన్ లీడర్ షిప్, హెల్త్ కేర్, రియల్టీ, ఎడ్యుకేషన్ అవార్డ్స్‌ను విజయవంతంగా నిర్వహించిందన్నారు. వాటితో పాటు టీ ఛాంపియన్ షిప్, ఐస్ క్రీమ్ టేస్టింగ్ ఛాలెంజ్ ఈవెంట్స్ ను సక్సెస్ ఫుల్‌గా చేపట్టిందని పేర్కొన్నారు. అలాగే ఆహార పరిశ్రమలో ప్రొఫెషనల్స్‌కు ప్రోత్సాహాన్ని అందించేందుకు ఫుడ్ అవార్డ్స్ ప్రదానం చేయాలని నిర్ణయించిందని వెల్లడించారు. ఈ క్రమంలోనే రెండు ఎడిషన్స్‌ను దిగ్విజయంగా పూర్తి చేసిందన్నారు. ఈ సారి మూడో ఎడిషన్ ను నిర్వహిస్తోందని చెప్పారు. దీనిలో భాగంగా 50కి పైగా కేటగిరీల్లో అవార్డులను ప్రదానం చేయనుందని పేర్కొన్నారు. ఇందులో పాల్గొనాలనుకునే వాళ్లు ఈ నెల 18లోగా నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు.హైబిజ్ టీవీకి అందిన నామినేషన్లలో ఉత్తమమైన వాటిని అపార అనుభవం కలిగిన జ్యూరీ సభ్యులు ఎంపిక చేస్తారని తెలిపారు. విజేతలకు ఆగస్టు 24న అవార్డులను అందజేస్తారని అన్నారు. హై బిజ్ టీవీ ఫుడ్ అవార్డ్స్ 3వ ఎడిషన్ కు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 7893293143, 8340974747 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ - (శ్రీ చక్ర మిల్క్)దుర్గా ప్రసాద్, (సీనియర్ వీపీ - మోల్డ్ టెక్ ప్యాకేజింగ్ లిమిటెడ్)సందీప్ ఆదివిష్ణు, ఆపరేషన్స్ హెడ్, జానకి ఫ్రెష్ చికెన్ - విమలా ఫీడ్స్, రామకృష్ణా రెడ్డి,హైబిజ్ టీవీ, ఎండి డాక్టర్ జె. సంధ్యారాణి పాల్గొన్నారు.

శ్రావణమాస అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ - కంటోన్మెంట్

శ్రావణమాస బోనాల జాతరను పురస్కరించుకొని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్..అన్నా నగర్ చౌరస్తా లోని పోచమ్మ, పెద్దమ్మ, రేణుక ఎల్లమ్మ, బీరప్ప ఆలయాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బాపూజీనగర్ శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు సమర్పించిన వొడిబియ్యం తో తయారు చేసిన అన్న ప్రసాద అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ కంటోన్మెంట్ ప్రజలు చల్లగా, సుఖశాంతులతో ఉండాలని అమ్మవార్లను



ప్రార్థించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అజిత్, ప్రేమ్ ముదిరాజ్, దుర్గయ్య, నరేందర్, జహంగీర్, శ్రీకాంత్, మహేష్, బండారి బాలరాజ్ పాల్గొన్నారు.

ఈటలకు వినతి పత్రం అందజేసిన వంజరులు



నవతెలంగాణ -ఓయూ

తెలంగాణ వంజరి సంఘ సమావేశం ఆదివారం తార్నాకలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌కు వంజరి కులస్తులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. తమ ఆత్మగౌరవ భవనానికి నిధులు ఇవ్వాలని, గతంలో తాము ఎస్టీ జాబితాలో ఉన్నామని తిరిగి వంజరులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని రాష్ట్ర ప్రతినిధులు కోరారు. వంజరులకు న్యాయం చేస్తానని ఎంపీ రాజేందర్ అన్నారు. వంజరుల ఐక్యతను, నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమలు ప్రశంసించారు. పేద వంజర విద్యార్థులకు అందజేస్తున్న చేయూత గొప్పదన్నారు. ఈ సమావేశంలో మాజీ ఉప్పల్ బేతి సుభాష్ రెడ్డి, అధ్యక్షుడు కాలేరు నరేందర్, ప్రధాన కార్యదర్శి కందారి వెంకటేశం, కోశాధికారి కాలేరు అమరేందర్, ముఖ్య సలహాదారు సాల్వియారు ముత్తయ్య, కాలేరు సురేందర్, ప్రవీణ్, బానుక మల్లికార్జున్, విజయ్ కుమార్, ఆంజనేయులు, సత్యం, రాజు, జిల్లాలకు చెందిన వంజరులు కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్‌లో
హిందువులపై జరుగుతున్న అరాచకాలపై శాంతియుత ర్యాలీ



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ఆ రహమాత్‌నగర్ డివిజన్‌లోని సామజిక - సమారసత వేదిక ఆధ్వర్యంలో బంగ్లాదేశ్‌లోని హిందువులపై జరుగుతున్న అరాచకాలకు నిరసనగా ఆదివారం రహమాత్ నగర్ గల్లీలో నుంచి చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని పోలీసులు అడ్డుకొని అందరిని అక్రమంగా అరెస్ట్ చేసి పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో తంగేళ్లపల్లి లక్ష్మణ్, భరత్ గౌడ్, గడ్డం శ్రీధర్ ,అనిల్ తదితరులు ఉన్నారు. అనంతరం వీళ్లందర్నీ జూబ్లీహిల్స్ బీజేపీ ఇంచార్జి లంకల దీపక్ రెడ్డి.. పంజాగుట్ట ఏసీపీతో మాట్లాడి విడిపించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ బీజేపీ కన్వీనర్ కుంభల గంగరాజు, అట్లూరి రామకృష్ణ, ప్రేమ్ కుమార్, కిలారి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన
బోరబండ డివిజన్ మహిళలు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

బోరబండ డివిజన్‌కు చెందిన మహిళలు బోరబండ కార్పొరేటర్ మరియు మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ పథకాలు నచ్చి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో వినాయక్ రావు నగర్‌కు చెందిన నాగమణి, మాలతి, కుమారి, పద్మ, అలివేలు ఇంకా అనేక మంది మహిళలు ఉన్నారు.

వరల్డ్ మలయాళీ కౌన్సిల్ ఆధ్వర్యంలో హరితహారం



- హాజరైన మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల

నవతెలంగాణ - కంటోన్మెంట్

వరల్డ్ మలయాళం కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు హరితహారం కార్యక్రమం నిర్వహించారు. బోయిన్‌పల్లి వాయు నగర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమం ప్రారంభించారు.

అనంతరం స్థానిక కమ్యూనిటీ హాల్లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మలయాళీ కౌన్సిలర్ వారిని మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మలయాళీ కౌన్సిల్ ప్రతినిధులు శభాష్టియన్, మాల్విన్ ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల ఘనంగా బోనాల వేడుకలు



నవతెలంగాణ-బేగంపేట్

సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రి ముందున్న మైసమ్మ దేవాలయంలో ఆదివారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కార్పొరేటర్ కొంతం దీపిక పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేందర్, హరి, ప్రసాద్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-బేగంపేట్

రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలో అంబేద్కర్ నగర్ గాలి మైసమ్మ దేవాలయం, ఇంద్రానగర్ కట్ట మైసమ్మ దేవాలయం, వెంగళరావు నగర్ రేణుక ఎల్లమ్మ దేవాలయం, ఉప్పలమ్మ దేవాలయాలలో ఆదివారం నిర్వహించిన బోనాల పండుగ వేడుకలకు అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం దేవాలయ సభ్యులు అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్‌ను శాలువాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు గణేష్, దేవరాజ్, రవి సింగ్, సాగర్, మధుసూదన్, బాల మల్లేష్, నర్సింగ్ రావు, సారయ్య యాకయ్య, రాజు, శ్రీనివాస్, కిరణ్, సాయి శంకర్, వెంకటేష్, విట్టల్, అరుణ్ బట్, చందు, కిషోర్ స్థానిక బస్తీవాసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బేగంపేట్

బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని వక్ఫ్ బోర్డు కాలనీ (రైలు కళారంగ్ సమీప ప్రాంతం) బీజేఆర్‌నగర్, బండ మైసమ్మ నగర్, న్యూ బోయిగూడ , జయ్ నగర్ కాలనీ, సీసీ నగర్ ప్రాంతాలలో ఆదివారం నిర్వహించిన బోనాల పండుగ వేడుకలకు బీజేపీ రాష్ట్ర యువ నాయకులు మర్రి పురురవ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలోని అమ్మవారి ఆలయాలలో మర్రి పురురవ రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు పురురవరెడ్డిని శాలువాలతో సత్కరించారు. తర్వాత అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత మోర్చా కన్వీనర్ పొన్నం ప్రభాకర్, బీసీ మోర్చా నాయకులు మరియు ప్రముఖ న్యాయవాదులు ప్రవీణ్ కుమార్, ఇతర నాయకులు నేతి నర్సింగ్ రావు, గుంటి సత్యనారాయణ, యం. రఘునాథ్ గౌడ్, బి. వికాస్, కె. నరేష్, బొజ్జ నర్సింగ్ రావు, శ్రీమాన్, గంగిరెడ్డి అభినవ్, పార్శి పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నపాటి వర్షానికే రోడ్డుపై నిలిచిన నీరు

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు, ఉద్యోగులు



నవతెలంగాణ- ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఆర్ట్స్ కళాశాలకు ఎడమవైపు ఉన్న ప్రధాన రహదారిపై చిన్నపాటి వర్షం కురిసిన రహదారిపై వర్షపు నీరు నిలుస్తోంది. ఇది ఆర్ట్స్ కళాశాలకు రావడానికి ప్రధాన రహదారియే కాకుండా ఇక్కడే ఉన్న ఎస్బీఐ బ్యాంక్ ఎదుట, మరియు ఉస్మానియా యూనివర్సిటీ గెజిటెడ్ ఆఫీసర్స్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ప్రొఫెసర్స్‌కు సంబంధించిన బ్యాంక్ ఎదుట కూడా ఇలా వర్షపు నీరు నిలిచి పోతుంది. రోడ్డు సమాంతరంగా లేకుండా ఎత్తు పల్లాలు, మరియు చిన్నపాటి గుంటలు గుంటలు ఉండటంతో ఇలా వర్షపు నీరు నిలిచి ప్రొఫెసర్స్ విద్యార్థులు, ఉద్యోగులు, బ్యాంక్‌కు వచ్చిపోయే వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓయూ అధికారులు స్పందించి నూతనంగా రహదారిపై తారు రోడ్డు నిర్మయం చేయాలని, అప్పటి వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టి



వర్షపు నీరు రహదారిపై నిలిచి పోకుండా గుంతలు పూడ్చి వేయాలని కోరుతున్నారు.

ఇంటర్నేషనల్ స్కూల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి



నవతెలంగాణ-కాప్రా

కాప్రా పరిధిలోని వంపుగూడ రాజీవ్ ఎన్‌క్లేవ్‌లో కిండిల్ క్లౌడ్స్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సయ్యద్ కరీముద్దీన్, ప్రిన్సిపాల్ షమీమ్ షేక్, బీఆర్ఎస్ నాయకులు బైరి నవీన్ గౌడ్, మైనారిటీ స్టేట్ లీడర్ బద్రుద్దీన్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఎఫ్టీసీసీఐ కమిటీ చైర్మెన్‌గా అజయ్ కుమార్ అగర్వాల్



నవతెలంగాణ-సిటీబ్యూరో

డాక్టర్ అజయ్ కుమార్ అగర్వాల్‌ను ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ తన పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మెన్‌గా నియమిస్తున్నట్టు ఎఫ్టీసీసీఐ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ సింఘాల్ ప్రకటించారు. ఈ సందర్భంగా అగర్వాల్ మాట్లాడుతూ సంస్థ, ప్రజా సంబంధాల ప్రయత్నాల ప్రతిష్టను మెరుగుపర్చడానికి, తెలంగాణలో పరిశ్రమ, వాణిజ్యానికి ప్రముఖ న్యాయవాదిగా దాని స్థానాన్ని మరింత బలోపేతం చేయడానికి ఎఫ్టీసీసీఐ బంధంతో కలిసి పని చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నట్టు తెలిపారు. చైర్మెన్‌గా డాక్టర్ అగర్వాల్ సమగ్ర ప్రజా సంబంధాల వ్యూహాల అభివృద్ధి, అమలుకు నాయకత్వం వహించడం, పత్రికా ప్రకటనలు, ఇతర కమ్యూనికేషన్ మెటీరియల్‌ల సృష్టి, వ్యాప్తిని పర్యవేక్షించడం, ఎఫ్టీసీసీఐ ఈవెంట్‌లు, చొరవలపై సానుకూల కవరేజీని సులభతరం చేయడానికి మీడియా సంబంధాలపై సలహా ఇవ్వడంపై బాధ్యత వహిస్తారు. ప్రజా సంబంధాల పద్ధతుల అత్యున్నత ప్రమాణాలను నిర్ధారించడానికి పీఆర్ కమిటీ సభ్యులకు మార్గదర్శకం, దిశానిర్దేశం చేస్తారు.

నాచారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-కాప్రా

కాప్రా పరిధిలోని నాచారం డివిజన్ భవానీనగర్‌లో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు ఉప్పల్ ఎమ్మెలల్యే బండారి లక్ష్మారెడ్డి, నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్‌తో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవానీనగర్‌తో పాటు వీఎస్టీ కాలనీలో కూడా రూ.10లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు ఉన్నారు.

సీఐటీయూ ఆఫీసులో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కాప్రా

కమలానగర్‌లోని సీఐటీయూ ఆఫీస్‌లో పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్, కాప్రా, ఏఎస్‌రావు నగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మెన్ చనమోలు వరప్రసాద్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తమ ట్రస్టు ద్వారా పేదలకు నిరంతరం సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ క్యాంపులో కమలానగర్ ప్లానెట్ ఆప్టికల్స్ డాక్టర్ అనిల్ బృందం కండ్ల పరీక్షలు, ట్రస్ట్ డాక్టర్లు జనరల్, గైనిక్ పరీక్షలు చేశారు. డాక్టర్ శ్రావణ్ దంతపరీక్షలు, ఫీజియోథెరపీ పరీక్షల చేశారు. క్యాంపులో 134 మంది పాల్గొని వివిధ రకాల పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందారు. 11 మందికి కండ్లకు ఆపరేషన్లు చేయించారు. క్యాంపులో ట్రస్ట్ సెక్రెటరీ ఉదయ్ భాస్కర్, కోశాధికారి చందన్ రాజు, జీవీరావు తోపాటు ఉమామహేశ్వరరావు, క్లబ్ అధ్యక్షులు శ్రీదేవి ,సునీల్, దినేశ్ ఉన్నారు.

బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మీర్‌పేట్, నవోదయనగర్, కైలాసగిరి కాలనీలలోని అమ్మవారి ఆలయాల్లో జరుగుతున్న బోనాల ఉత్సవాలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

మల్లాపూర్ డివిజన్‌లో..



మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్, సూర్యనగర్, మల్లికార్జున్ నగర్, అన్నపూర్ణ కాలనీల్లో నిర్వహించిన బోనాల ఉత్సవాలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ ఆలయాల్లోని అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆయన వెంట స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో నిర్మిస్తున్న గ్రంథాలయ భవన నిర్మాణానికి మున్సిపల్ చైర్మెన్ కొండల్ రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ..పలువురు స్థానికులు, దాతలు గ్రంథాలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేస్తున్నారని తెలిపారు. ఎంతో మంది యువకులకు విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయాలను ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఈ గ్రంథాలయ నిర్వహణకు ఎలాంటి అవసరం వచ్చినా తాను అండగా నిలుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, మాజి సర్పంచ్ నర్సింహా గౌడ్,నాయకులు శేఖర్,సత్తి రెడ్డి, బిక్కు నాయక్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫూలే, అంబేద్కర్‌కు జ్ఞానమాల సమర్పణ



నవతెలంగాణ-కాప్రా

కాప్రా మండల పరిధిలోని జమ్మిగడ్డ ప్రాంతం బీజేఆర్ కాలనీలోని అంబేద్కర్, జ్యోతిబాఫూలే, బాబు జగ్జీవన్‌రాం విగ్రహాలకు జ్ఞానమాల టీం సభ్యులు ఆదివారం జ్ఞానమాల సమర్పించారు. ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడు అవుతాడని జ్ఞానమాల టీం ఆర్గనైజర్ తాడూరి గగన్ కుమార్ తెలిపారు. జ్ఞానమాల కార్యక్రమం చేపట్టి 115వ వారం అవుతున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఎస్.ఏ రహీం, నర్సింహ్మా చారి, నరేందర్ రావు, రవి నాయక్, అనిల్ కుమార్, వెంకటయ్య పాల్గొన్నారు.

గుంతలమయంగా రోడ్లు

- ప్రజలకు, వాహనదారులకు తప్పని తిప్పలు
- అధికారులకు పట్టదు.. పాలకులు స్పందించరు..
- రోడ్డుపై గుంతల్లో నిలిచిన నీరు





నవతెలంగాణ-ఉప్పల్

హైదరాబాద్ నగర నడిబొడ్డున ఉన్న ఉప్పల్‌లో రోడ్లను చుస్తే, వాహనదారులు, ప్రజలు బేంబేలు ఎత్తుతున్నారు. ఉప్పల్ నుండి అలీ కేఫ్ వెళ్లే ప్రధాన రహదారిలో, జెర్సీ వద్ద రోడ్డు మొత్తం పెద్ద, పెద్ద గుంతలుగా ఏర్పడి, వాహనదారులు, ప్రజలు, ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రజలకు కనీస మౌలిక వసతులను కల్పించడంలో పాలకులు, అధికారులు ఘోరంగా విఫలం చెందారు. పాలకులకు, అధికారులకు ప్రజా సమస్యలు పట్టవా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల పన్నులతో జీతాలు తీసుకుంటూ అధికారులు పట్టించుకోరు.. ఎన్నికలు వచ్చాయంటే మేము మీకు అండగా ఉంటామని చెప్పే నాయకులు సమస్యలు వస్తే ఎవరూ స్పందించడం లేదు. సమస్యల వైపు తొంగి చూసే నాయకులు కరువయ్యారు. దీంతో తమ గోడు ఎవరికి చెప్పుకోలేక ఎన్నాళ్ళు ఈ అవస్థలు పడాలని దేవేందర్ నగర్ కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొంత కాలంగా ఉప్పల్ నుండి అలీ కేఫ్‌కు వెళ్లే ప్రధాన రహదారి భారీగా వాహనాల రాక పెరగడంతో జెర్సీ వద్ద అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులకు, పాలకులకు ఫిర్యాదులు చేసినా తమ సమస్యలు ఎక్కడ వేసినా గొంగిడి అక్కడే ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారుల స్పందించి రోడ్లపై ఏ ర్పడిన గుంతలు పూడ్చాలని కోరుతున్నారు.

ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదు



ఉప్పల్ నుండి అలీకేఫ్ వెళ్లే బై పాస్ రోడ్డుపై పెద్ద, పెద్ద గుంతలు ఏర్పడి, అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. దేవేంద్రనగర్, నుండి కేసీఆర్, కేటీఆర్ నగర్‌లకు వెళ్లే రోడ్డు వరకు కనీసం వీధి లైట్లు కూడా వెలుగటం లేదు. ప్రాణ నష్టం జరిగే వరకు పట్టించుకోనే స్థితిలో పాలుకులు ఉన్నారు. కాలనీ పక్కనే వైన్ షాపు ఏర్పాటు చేయడంతో అక్కడి నుండి వేళలంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

- భీష్మాచారి, సీపీఐ(ఎం) ఉప్పల్ జోన్ కార్యదర్శి

పీఎం జన ఔషధి పథకం పేదలకు వరం





- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

దేశంలో ప్రతి మనిషి డబ్బు లేక ఆరోగ్యం క్షీణించి ప్రాణాలు కోల్పోకూడదనే ఉద్దేశంతో ప్రధానమంత్రి భారతీయ జనఔషధిక్ కేంద్రాలనకు ఏర్పాటు చేస్తున్నారని, ఈ పథకం పేద, బడుగు, బలహీన వర్గాల వారికి ఒక వరం లాంటిదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని మధురానగర్ సైనిక్ విహార్ కాలనీలో ఆదివారం బీజేపీ రాష్ట్ర మాజీ సైనికుల విభాగం కన్వీనర్ గోపు రమణారెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ కేంద్రాన్ని ఈటల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 12 వేల 4 వందలకు పైగా కేంద్రాలు ఉన్నాయని, ఈ కేంద్రాలలో దాదాపు 50 నుండి 90 శాతం మార్కెట్ ధరలు కన్నా నాణ్యత కలిగిన మందులు, బ్రాండెడ్‌తో సమానమైన క్వాలిటీ కలిగి ఉన్నాయన్నారు. అన్ని పరీక్షలు జరిగిన తర్వాత ఈ కేంద్రాలకు కేంద్ర ప్రభుత్వం మందులు సరఫరా చేస్తోందన్నారు. ఈ స్కీం కింద పీఎం జన్ ఔషధ కేంద్రాలు పనిచేస్తున్నాయని, ఈ కేంద్రాలలో బీపీ, షుగర్, లివర్ క్యాన్సర్, అనేక రకాలైన జబ్బులకు మార్కెట్ ధరల కన్నా దాదాపు 50 నుండి 90 శాతం తక్కువ మందులు అందిస్తున్నారని పేర్కొన్నారు. పీఎం జన ఔషధీ కేంద్రాల్లో మందులు కొనుక్కొని డబ్బు ఆదా చేసుకోవాలని తెలిపారు. అనంతరం గోపురమణారెడ్డి మాట్లాడుతూ 27వ జన ఔషధీ కేంద్రం మధుర నగర్ కాలనీలో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మరింత సేవ చేయాలని తపన ఉందని పేర్కొన్నారు. మహిళలు వాడుకునే సానిటరీ పాడ్స్ ఒక్క రూపాయికి ఒకటి అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ప్రతీ మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్ర రావు, మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్, వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, మాజీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు గీత మూర్తి, జన ఔషధీ కేంద్రాల నిర్వహకురాలు గోపు లక్ష్మి, నేరేడ్‌మెట్ డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ బాబు, బీజేపీ వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, సైనిక్ విహార్ కాలనీ అసోసియేషన్ సభ్యులు,బీజేపీ పార్టీ నాయకులు, మహిళలు, స్థానికులు, పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

నవతెలంగాణ - ఘట్కేసర్ రూరల్

ఘట్కేసర్ రూరల్‌లోని మర్రిపల్లి గూడలో ఆదివారం పోచమ్మ బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రావణమాసంలో నిర్వహించిన బోనాలను గ్రామంలోని అన్ని కులస్తుల వారు కలిసిమెలిసి నిర్వహించారు. భక్తులు డప్పు చప్పుళ్ల మధ్య వేపాకులు పట్టుకుని పూనకాలతో సిగం ఊగారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి బోనాలు నైవేద్యంగా సమర్పించారు. అవుషాపూర్, అంకుషాపూర్, ఎదులాబాద్, మరిపెల్లి గూడ, ఘనపూర్, మర్పల్లిగూడెం, కాచవాని సింగారం గ్రామాల్లో బోనాలు పండుగను నిర్వహించారు.

సత్యానగర్ కాలనీ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎస్.హరి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని సత్యానగర్ కాలనీ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎస్.హరి ఎన్నికయ్యారు. ఆదివారం కాలనీలోని అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సభ్యులందరూ మూడోసారి ఎస్.హరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు, కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలోని సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి తాను చేసిన కృషితో మరోసారి అధ్యక్షుడిగా ఎన్నుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఉపాధ్యక్షుడు మోసే దయాన్, కార్యదర్శి ఖాజా రఫీ ఉద్దీన్ అహ్మద్‌లు మాట్లాడుతూ.. కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్నా కలిసి కట్టుగా సమస్యల పరిష్కారానికి కృషి చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు లింగారెడ్డి, సురేష్ కుమార్, సునీల్, వెంకటేశ్వర్లు, సాయిరాం కుమార్, కిష్టయ్య, ప్రభాకర్, శీతల్ కుమార్, ఉమేష్, శ్రీనివాస్, విట్టల్ రావు, కిష్టయ్య, ప్రదీప్,రాజారావు, శివ గణేష్, రాజబాబు నాయుడు, శివశంకర్, డేనియల్ విజయరాజ్, హనుమాన్ నాయక్ ఆదర్శపాఠక్‌లు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభల సన్నాహక సమావేశం



నవతెలంగాణ-కాప్రా

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభల సన్నాక సమావేశాన్ని జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కుషాయిగూడ ఇండస్ట్రియల్‌లోని జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యాలయంలో నిర్వహించామని జిల్లా కోశాధికారి జెన్ని తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ముప్ప శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఆనంద్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర మహాసభలను మేడ్చల్ జిల్లా కమిటీ నిర్వహిస్తున్నందుకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మహాసభల నిర్వహణ ద్వారా జిల్లావ్యాప్తంగా జనవిజ్ఞాన వివిధ ఉద్యమం విస్తరించేలా ప్రణాళికలతో ముందుకెళ్లాలని వారు సూచించారు.ఈ రాష్ట్ర మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి 350 మంది డెలిగేట్స్ హాజరవుతారని, ఈ మహాసభల్లో గత రెండు సంవత్సరాలుగా జన విజ్ఞాన వేదిక చేసిన కార్యక్రమాలపై సమీక్షించుకుంటామని తెలిపారు. అనంతరం నూతన రాష్ట్ర కమిటీని ఈ మహాసభలకు హాజరైన డెలిగేట్స్ ద్వారా ఎన్నుకుంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ.. ఈ రాష్ట్ర మహాసభలను సెప్టెంబర్ 14, 15 తేదీల్లో అణుపురం కమ్యూనిటీ హాల్, డాక్టర్ ఎస్ రావు నగర్‌లో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ మహాసభలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో, కళాశాలల్లో, సెమినార్లు, వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు, సైన్స్ ప్రదర్శనలు వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ మహాసభలను విజయవంతం చేసేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న జనవిజ్ఞాన వేదిక నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ సన్నాహక సమావేశానికి జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు సిహెచ్ ప్రభాకర్, శివప్రసాద్, అండాలి, దుర్గాచారి, సోమయాచారి, దినేష్, జి శంకర్ పటేల్ నర్సింలు, కీసర, మల్కాజిగిరి, కాప్రా మండల కమిటీల నాయకులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపనలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి





నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని ఆర్‌కెపురం సంతోష్ కాలనీలోని నల్ల పోచమ్మ దేవాలయంలో ఆదివారం విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ.. దేవాలయాల సందర్శనతో మానసిక ప్రశాంతత దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నేరేడ్‌మెట్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్‌కు వినతి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మౌలాలి డివిజన్ గోకుల్ నగర్‌లోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం గోకుల్‌నగర్ కాలనీ వాసులు మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్‌ను ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. త్వరలోనే గోకుల్ నగర్‌లో పర్యటించి తన దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోకుల్ నగర్ వాసులు జగదీష్ యాదవ్, భరత్, భూషణ్ యాదవ్, రాజు, దాసు, తిరుపతయ్య కృపాదేవి, తదితరులు పాల్గొన్నారు.

బోనాలతో అమ్మవార్లను పూజించడం తెలంగాణ సంస్కృతి





- యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు కాయిత రాజు యాదవ్
- అంబేద్కర్‌నగర్‌లో ఘనంగా బోనాలు

నవతెలంగాణ -జవహర్‌నగర్

స్త్రీ శక్తికి ప్రతిరూపంగా నిలిచే గ్రామ దేవతలకు బోనాల ద్వారా అమ్మవార్లను పూజించడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనమని శ్రీకృష్ణ యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు కాయిత రాజు యాదవ్ అన్నారు. ఆదివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ నగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి డోలు చప్పుళ్ళు, డప్పు వాయిద్యాలు, శివసత్తుల, నడుమ బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా కాయితరాజు యాదవ్ మాట్లాడుతూ.. జవహర్ నగర్ ప్రజలందరిపై అమ్మవారి చల్లని దయ, కృపా కటాక్షాలు ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. జవహర్ నగర్ ప్రజలను చల్లగా చూడు తల్లి అంటూ, ప్రతి శ్రావణ, ఆషాడ మాసంలో వచ్చే సీజనల్ వ్యాధుల నుంచి తమ కుటుంబాలను కాపాడాలని కోరుతున్నట్లు తెలిపారు. తరతరాలుగా తెలంగాణ ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో పసుపు, కుంకుమలతో బోనాన్ని అలంకరించి కొబ్బరికాయలు పరమాన్నంతో సమర్పించేది బోనం అని వివరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు పంతంగి కుమార్ యాదవ్, గౌరవ అధ్యక్షులు సిద్దులు యాదవ్, సాయిలు, రామస్వామి, తొట్టె మల్లేష్, ఉపాధ్యక్షుడు సతీష్ నాగరాజు, సోమయ్య, మహేందర్, కోశాధికారి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి రాములు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



చిన్నారులు బోనాలు ఎత్తుకొని అమ్మవారి ఆలయానికి రావడంతో పలువురు ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ బోనాల ప్రత్యేకత తెలుసుకోవాలని, హిందూ సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.
నవతెలంగాణ - జవహర్‌నగర్

శ్రీ శిరీష రెడ్డి ఫ్యాషన్ వరల్డ్ బొటిక్ ప్రారంభం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ
బాలాజీనగర్ డివిజన్‌లోని బాలాజీ నగర్ ఓమ్ని హాస్పిటల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శిరీష రెడ్డి ఫ్యాషన్ వరల్డ్ బొటిక్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ బాబురావులు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ కార్యదర్శి వెంకటేష్ చౌదరి, సీనియర్ నాయకులు సుభాష్ గౌడ్, అనిల్ కుమార్, రామచందర్, రమేష్, సుశీల్, భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో.. స్వామివారి దర్శనాలకు తెలంగాణ ఎమ్మెల్యేల సిఫారసు లేఖలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఆయన కోరారు. ఇందుకు సీఎం చంద్రబాబు నాయుడు కూడా సానుకూలంగా స్పందించారు.
నవతెలంగాణ-కూకట్‌పల్లి

కాలనీ సమస్యల పరిష్కారానికి సంక్షేమ సంఘాలు పనిచేయాలి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
131 - కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ సంక్షేమ సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులు మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైనందున ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ని, మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుసగా మూడవసారి అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన మహేష్, ఖలీల్ లను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ సంఘాల సభ్యులు ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు వారధిగా ఉంటూ కాలనీలలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్, కోశాధికారి జె.రాజేష్, సలహాదారులు ప్రవీణ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు సురేష్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



131 - కుత్బుల్లాపూర్ డివిజన్ సూర్య నగర్ నందు ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో.. నూతనంగా ఏర్పాటుచేసిన "లిటిల్ సోల్జర్స్ కిడ్స్ ఫోటో స్టూడియో" ను ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "జీవితంలోని మధు రస్మృతులను పది కాలాలపాటు పదిలంగా ఉంచేది ఫోటోగ్రఫీ" అని అన్నారు. అందులో పిల్లల కోసం వినూత్న సెట్టింగులను ఏర్పాటు చేస్తూ చేసే ఫోటోగ్రఫీ కొత్త ట్రెండ్‌ను సృష్టించింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు సురేందర్ రెడ్డి, సత్యనారాయణ యాదవ్, నజీర్, కిరణ్ యాదవ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



132 - జీడిమెట్ల డివిజన్ అంగడిపేటలోని హై టెన్షన్ లైన్ నందు రమేష్, సత్యదేవ్‌ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన 'దూవుప్' ఇంటీరియర్ డిజైన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేపట్టిన ఇంటి నిర్మాణానికి మరింత అందాన్ని ఇచ్చేది ఇంటీరియర్ డిజైనర్లు అని, నేటి రోజుల్లో ఇంటీరియర్ డిజైన్ అనేది వ్యాపార రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్, సమ్మయ్య నేత, కాలే నాగేష్, కాలే గణేష్, బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలో నిర్వహించిన బోనాల వేడుకల కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారికి నైవేద్యం సమర్పించి, చీడ పీడల నుంచి మమ్మల్ని కాపాడు తల్లి అంటూ భక్తులు గ్రామ దేవతను మొక్కుకుంటూ ఘనంగా నిర్వహించే వేడుక బోనాలు అని అన్నారు. అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సంతోషంగా, ఆయురారోగ్యాలతో జీవించాలి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, నిజాంపేట్ కార్పొరేటర్లు కాసాని సుధాకర్, గాజుల సుజాత, రవి కిరణ్, కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, క్రిష్ణ, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ -దుండిగల్



దుండిగల్ మున్సిపాలిటీలోని భౌరంపేట బంగారు మైసమ్మ బోనాల వేడుకల కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా వివేకానంద్ మాట్లాడుతూ అమ్మవారి చల్లని చూపు, దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మెన్ సర్గారి రంగారెడ్డి, పాక్స్ డైరెక్టర్ సత్తిరెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, నాయకులు యాదిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, భీం రెడ్డి, యాదయ్య గౌడ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ, బౌరంపేట్ బీఆర్ఎస్ నాయకులు ఆకుల బాబు పుట్టినరోజు సందర్భంగా... ఆదివారం ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజుని కలిశాడు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ యాదవ్, హన్మంత్‌రావ్, దయానంద్, వెంకటేష్, గణేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-దుండిగల్



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ వార్డు కార్పొరేటర్ కర్నాటి రాజేశ్వరి, బాల వెంకటయ్య చౌదరి పుత్రిక వివాహం సందర్భంగా... కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జగన్ యాదవ్, సాయి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-దుండిగల్

గోకరాజు రంగరాజు కళాశాలలో అంతర్జాతీయ వ్యాయామ దినోత్సవం



● హాజరైన పాల్గొన్న కేఎస్ఆర్
నవతెలంగాణ-దుండిగల్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గోకరాజు రంగరాజు కళాశాలలో ఆదివారం అంతర్జాతీయ వ్యాయామ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజాంపేట్ పతాంజలి యోగ గ్రూప్ వారు ఆరోగ్యమే మహాభాగ్యం అనే పథకం ద్వారా బి.పి, బ్లడ్ చెకింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథి గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డ హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి సైతం పాల్గొని బీపీ, బ్లడ్ చెకింగ్ చేయించుకోవడం జరిగింది. యోగా సభ్యులు శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సత్కరించి, వారి అభిమానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్, మల్లిఖార్జున్, కొలన్ లక్ష్మారెడ్డి, నగేష్ (సన్నీ), శ్రీలక్ష్మి, గిరి, అనిల్ పతాంజలి యోగా గ్రూపు వారు పాల్గొన్నారు.

క్యాపిటల్ విద్యాసంస్థల డైరెక్టర్ తాటిచెర్ల హేమలతకు అరుదైన పురస్కారం



● రాణి రుద్రమదేవి లెజెండరీ అవార్డు-2024 ప్రదానం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్, కొంపల్లిలో గల క్యాపిటల్ విద్యాసంస్థల డైరెక్టర్ తాటిచెర్ల హేమలతకు అరుదైన పురస్కారం లభించింది. ఈ మేరకు శనివారం నగరంలోని రవీంద్రభారతి ఆడిటోరియంలో అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆమె ఎంపిక య్యారు. విద్యార్థులకు తక్కువ ఫీజులతో ఉత్తమ విద్య, ఉద్యోగ సేవలను గత పది సంవత్సరాలుగా అందిస్తున్నందుకుగాను 'రాణి రుద్రమదేవి లెజెండరీ అవార్డు 2024'ను సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ఎస్.సరోజినమ్మ చేత తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి పాలమూరు జిల్లా మక్తల్ శాసన సభ్యులు వి.శ్రీహరి, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సంస్థ ప్రతినిధులు అవార్డు ప్రధాన ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాపిటల్ విద్య సంస్థల డైరెక్టర్ తాటిచెర్ల హేమలత మాట్లాడుతూ విద్యారంగంలో తాను చేస్తున్న సేవలను గుర్తించి ఇంతటి అరుదైన గౌరవంతో సత్కరించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. కళాశాల స్థాపించిన నాటి నుండి విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా అనుభవజ్ఞులైన లెక్చరర్లచే విద్యతో పాటు ఉపాధి కల్పిస్తూ అన్ని విధాలుగా వారిని ప్రోత్సహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో కూడా సేవలు అందిస్తారని ఆమె స్పష్టం చేశారు. అనంతరం కళాశాలలో కుటుంబ సభ్యులు, కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు.

'సామాన్యులకు అండగా లయన్స్ క్లబ్ సేవలు'



● నూతన కమిటీ నియామకం
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
సామాన్యులకు అండగా లయన్స్ క్లబ్ ఆఫ్ కుత్బుల్లాపూర్ సేవలు విస్తృతం చేయాలని పూర్వ డిస్టిక్ గవర్నర్ లయన్ పిసి.ఓబులారెడ్డి,రీజియన్ చైర్ పర్సన్ లయన్ జీవి.రమణారెడ్డిలు అన్నారు. ఆదివారం చింతల్ డివిజన్ పరిధి హెచ్ఎంటి కాలనీలోని వ్యాక్సన్ ఇంటర్నేషనల్ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కుత్బుల్లాపూర్ నూతన కార్యవర్గ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కుత్బుల్లాపూర్ సభ్యులు సేవలు అందించాలని వారికి సూచించారు.ఈ క్లబ్ సభ్యులు గత కొంతకాలంగా చేస్తున్న సేవలకు గాను జిల్లా స్థాయిలో ఎనిమిది, వ్యక్తిగతంగా ఆరు అవార్డులు మొత్తం 12 అవార్డులు రావడం శుభ పరిణామం అన్నారు.క్లబ్ సేవలు గుర్తించి ప్రోత్సహించిన అప్పటి రీజియన్ చైర్పర్సన్ పుల్లారెడ్డి,గవర్నర్ లక్ష్మి లకు వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ క్లబ్ లో సభ్యులుగా కొనసాగుతున్న లయన్ కట్టా కుమారి అధ్యక్ష బాధ్యతలు తీసుకోవడం పట్ల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ కుత్బుల్లాపూర్ 2024-25 నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షురాలిగా లయన్ కుమారి కట్టా,ప్రధాన కార్యదర్శిగా లయన్ విశాల్ బందేలా, కోశాధికారిగా లయన్ కృష్ణ గోరపర్తి, మెంబర్షిప్ చైర్ పర్సన్‌గా లయన్ దున్నాల సత్యనారాయణ, పూర్వ అధ్యక్షులు, ఎల్.సి.ఐ.ఎఫ్. కోఆర్డినేటర్‌గాలయన్ కళ్యాణ్‌రావు పాటిల్, ద్వితీయ ఉపాధ్యక్షులుగా లయన్ రామచంద్ర నాయుడు కట్టా,సంయుక్త కార్యదర్శిగా లయన్ చర్లపల్లి కుందన్ కుమార్, క్లబ్ మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్‌గా లయన్ పి.శ్రీహరి, డైరెక్టర్ సహాయ కోశాధికారిగా జి. బాలయ్య,క్లబ్ సర్వీస్ చైర్ పర్సన్ లయన్‌గా ఎం.విజయ బాబు, ఉమెన్ ఇంప్రూవ్మెంట్ పర్సన్‌గా లెక్కల లావణ్యలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కటకం జయరాం పాల్గొన్నారు. నూతనంగా నియమితులైన వారు మాట్లాడుతూ అందరిని కలుపుకుపోతూ లయన్స్ క్లబ్ ఆఫ్ కుత్బుల్లాపూర్ ఆధ్వర్యంలో నిస్వార్థంగా సేవలందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం నూతనంగా నియమితులైన వారికి లయన్స్ క్లబ్ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.



బాచుపల్లిలో శ్రావణ మాస బోనాల పండగ సందర్భంగా పలు అమ్మవారి ఆలయాలలో ప్రత్యేక పూజల నిర్వహణలో భాగంగా...ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కూనశ్రీశైలం గౌడ్, మైనంపల్లి హన్మంత్ రావు, నిజాం పేట్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డీ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-దుండిగల్

ప్రగతి టెక్ అకాడమీలో వివిధ కోర్సులకు శిక్షణ



నవతెలంగాణ-దుండిగల్
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌లోని సుందరయ్య భవనం కేంద్రంలో వివిధ ఫోరమ్స్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆదివారం ప్రగతి టెక్ అకాడమీ నిర్వహణలో కంప్యూటర్ బేసిక్స్, ఇంగ్లీష్, తెలుగు టైపింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, టాలీ, సి లాంగ్వేజెస్, పైతాన్, ఫోటోషాప్, ఎడిటింగ్ వివిధ కోర్సులు పూర్తి చేసిన నేపథ్యంలో వారికిప పీటీప డైరెక్టర్ అనిత, ప్రగతి స్టడీ రూమ్ కన్వీనర్ రాజ్ కుమార్, సుందరయ్య భవనం కన్వీనర్ సిహెచ్ ఎం.చారి సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో 90 మంది పాల్గొన్నారు. అనంతరం చారి మాట్లాడుతూ సుందరయ్య భవనంలో ప్రగతి టెక్ అకాడమీ ద్వారా పేద మధ్య తరగతి ప్రజలకు తక్కువ ఫీజులతో ఉపాధి అవకాశాలనిచ్చే కోర్సులను ఏర్పాటు చేశామని తెలిపారు. పరిసర ప్రాంతాల ప్రజల నుంచి మంచి ఆదరణ వస్తుందని అన్నారు. పీటీప డైరెక్టర్ అనిత మాట్లాడుతూ ఆధునిక పద్ధతులలో సాంకేతిక విద్యను అందిస్తూ...క్రమశిక్షణ, కమ్యూనికేషన్ స్కిల్స్ పై ఓరియంటేషన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించటంలో రాందేవ్ రావ్ హాస్పిటల్ ముందంజ



● అబ్స్టెట్రిక్ అండ్ గైనిక్ హెచ్‌ఓడీ డాక్టర్ ఛాయాదేవి
నవతెలంగాణ-కేపీహెచ్‌బీ
సమాజానికి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించటంలో రాందేవ్ రావ్ హాస్పిటల్ ఎల్లప్పుడూ ముందుంటుందని అబ్స్టెట్రిక్ అండ్ గైనిక్ హెచ్‌ఓడి డాక్టర్ ఛాయా దేవి అన్నారు. సర్వైకల్ క్యాన్సర్ పట్ల రాందేవ్ రావ్ హాస్పిటల్ గత సంకాలం నుండి 2500 మంది వరకు వాక్సినేషన్ చేయటం జరిగింది. దీనిలో 1500 మంది 9 నుంచి 14 సం ఉన్న పిల్లలకు ఫ్రీ వాక్సినేషన్ ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రథమ సంవత్సరంఅయిన సందర్భంగా ఆదివారం రాందేవ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో అవగాహన రన్, వాక్‌ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాందేవ్ రావ్ హాస్పిటల్ కన్సల్టెంట్ డాక్టర్స్ (స్పెషలిస్ట్ మరియు సూపర్ స్పెషలిస్ట్), డ్యూటీ డాక్టర్స్, అడ్మిన్ మేనేజర్లు, ఇతర పారామెడికల్ సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఛాయా దేవి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ తీసుకొని ఈ వ్యాధిని జీవిత కాలం మొత్తం నివారించాలి అని తెలిపారు. దీనిని పెద్ద ఎత్తున సమాజం లోనికి తీసుకు వెళ్ళటానికి ప్రయత్నాలు చేస్తున్న రాందేవ్ రావ్ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. జనరల్ , లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాసులు పచమట్ల మాట్లాడుతూ హాస్పిటల్‌లో పని చేస్తున్న ప్రతి ఒక్క సిబ్బంది ఆరోగ్యం గా ఉండటం వలన సమాజానికి మంచి ఆరోగ్యాన్ని అందించగలుగుతామని ఆయన పేర్కొన్నారు. హాస్పటల్ మెడికల్ డైరెక్టర్. కమలాకర్ మాట్లాడుతూ ఈ వాక్సినేషన్ కార్యక్రమాన్ని సమాజంలో మరింత ముందుకు తీసుకువెళ్ళాలి అని సూచించారు. ఈ ఫ్రీ వాక్సినేషన్ కార్యక్రమానికి సహకరిస్తున్న విక్రమ్ దేవ్‌కి, మీరా రావ్‌కి, అపర్ణ రావ్‌కి, ప్రశాంత్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. హాస్పటల్ సీఈఓ డాక్టర్ యోబు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ 5 కె రన్, వాక్ లో కన్సల్టెంట్‌లు డాక్టర్ లోకేష్ రెడ్డి, డాక్టర్ ఆదిత్య, డాక్టర్. ప్రమోదినీ, డాక్టర్ పావని, డాక్టర్ .మంజుల (ఆప్తమోలజీ), డాక్టర్ మంజుల (ఆబ్స్ట్రిక్),డాక్టర్ సుధా రాణి (అనస్థీషియా), డాక్టర్ సుప్రియ, డ్యూటీ డాక్టర్స్ డాక్టర్ లావణ్య ,డాక్టర్ శృతి, డాక్టర్ ప్రిన్సీ,డాక్టర్ శృతి విద్యార్థులు, గ్రేడ్ 4 సిబ్బంది పాల్గొన్నారు.

దేవమ్మ బస్తీలో అన్నదానం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
అమ్మవారి దయఉంటే అన్నీ ఉన్నట్లేనని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్ అన్నారు.జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని దేవమ్మ బస్తీలో బోనాల పండుగ సందర్భంగా భక్తులు అమ్మవారికి సమర్పించిన ఓడిబియ్యంతో ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంతో పాటు,డివిజన్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.అన్నదానం ఏర్పాటు చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు,మహేందర్ గౌడ్, రాములు, కిట్టు, గూడ సత్యరాజు, మైలారం రాజు, శ్రీకాంత్, కమిటీ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

నందానగర్‌లో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని నందానగర్‌లోగల శ్రీ వీర ఆంజనేయ స్వామి ఆలయంలో కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతనమైన శ్రీ వీర ఆంజనేయస్వామి దేవాలయంలో ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో శుభదాయకమన్నారు. నందా నగర్, చుట్టుపక్కల ఉన్న బస్తీ వాసులకు ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు కలిగించాలని భగవంతుని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు హరిబాబు, ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ, సంక్షేమ సంఘం అధ్యక్షులు బూడిద కార్తీక్ గౌడ్, బస్తి సీనియర్ నాయకులు శంకర్, దాసు, బాబుమియా తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

శాలిబండలోని వెంకట్ రావు మెమోరియల్ హై స్కూల్ 2005 బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగావిద్యార్థులు హెచ్ఎం రేణుక ఉపాధ్యాయులను సన్మానించారు ఈ కార్యక్రమంలో కిరణ్, కవిత, సరిత, శ్రీకాంత్, శివ కుమార్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సిద్ధియాంబర్ బజార్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మోడల్ బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రజాపక్షా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందించి.. బ్యాంక్ చైర్మెన్ అగిరి బుచ్చిబాబు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖాతా దారులకు మెరుగైన సేవలు అందించాలని బ్యాంక్ యజమానాన్ని కోరారు. ఈ సందర్భం గా యాజ మాన్యాన్ని అభినందిం చారు. ఈ కార్యక్రమంలో మోడల్ బ్యాంక్ బ్రాంచ్ సి ఈఓ వి.మురళి, మేనేజర్వి. శివ కుమార్ బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ వి.గోపి సిబ్బంది పాల్గొన్నారు.
నవతెలంగాణ-సుల్తాన్ బజార్

విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- డీవైఎఫ్ఐ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం
- సెంట్రల్ జోన్ డీసీపీ ఆక్షాంష్ యాదవ్
- 'సే నో టు డ్రగ్స్' పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థులు, యువత గంజాయి, డ్రగ్స్‌కి బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సెంట్రల్ జోన్ డీసీపీ ఆక్షాంష్ యాదవ్ ఐపీఎస్ యువతకి పిలుపునిచ్చారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ అధ్వర్యంలో ఆదివారం 'గంజాయి, డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుకుందాం' వాల్ పోస్టర్‌ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీసీపీ ఆక్షాంష్ యాదవ్ మాట్లాడుతూ అనేకమంది విద్యార్థులు, యువత గంజాయికి డ్రగ్స్‌కు బానిసలుగా మారి.. బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకొని ఉన్నత చదువులకు ఉద్యోగాలకు దూరమై కుటుంబాలకు భారమవుతున్నారన్నారు. ఎక్కడ గంజాయి, డ్రగ్స్ కదలికలు కనిపించిన వెంటనే పోలీస్ యంత్రాంగానికి సమాచారం ఇవ్వాలన్నారు. యువత, విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా ఉపాధి కోసం ప్రయత్నాలు చేయాలనీ, సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సూచనలు ఇచ్చారు. డీవైఎఫ్ఐ యువజన సంఘం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వినియోగం వలన యువశక్తి పెడదారి పడుతుందని, యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయాలన్నారు. మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని సర్కారు ప్రకటించిందని గుర్తుచేశారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారం జరుగుతున్నా.. వాటి విని యోగం తగ్గడం లేదన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేయాలన్నారు. అదే విధంగా అక్రమ రవాణాను అడ్డుకోవాలని, ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ప్రభుత్వాలు, సమాజంలోని అందరూ కలిసి కట్టుగా పోరు సాగిస్తే మాదక ద్రవ్యాలు మహమ్మారిని తరిమివేయడం సాధ్యం అవుతుందన్నారు. డీవైఎఫ్ఐ నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. డీవైఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఐత విజయ్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత గంజాయి డ్రగ్స్‌కు బానిసలు కాకుండా మంచి ఉన్నతమైన చదువులు చదివి సమాజాభివృద్ధికి పునాదులు వెయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ హైదరాబాద్ సెంట్రల్ సిటీ జిల్లా అధ్యక్షులు దామెర హష్మీబాబు, జిల్లా కార్యదర్శి ఎండీ జావెద్, డీవైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి కొమ్ము విజయ్, జిల్లా ఉపాధ్యక్షులు జాజల రవి పాల్గొన్నారు.

మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి



- ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్

నవతెలంగాణ-ముషీరాబాద్

మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ లేబర్ కోడ్‌లను వారికి అనుకూలంగా సవరణ చేస్తూ కార్మిక వర్గాన్ని విస్మరిస్తున్నారని కార్మిక వ్యతిరేక విధానాల పై ఉద్యమించాలని ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో టి.శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ.. దేశంలో మోడీ ప్రభుత్వం గతం నుండే కార్మిక వర్గ అన్ని రకాల హక్కులను నిరాకరిస్తూ ప్రభుత్వ రంగ పరిశ్రమలను ఒక్కొక్కటి కార్పొరేట్ల వశం చేస్తున్నారని అన్నారు. జాతీయ కార్మిక సంఘాలు కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించాలని అనేక సమ్మెలు నిర్వహించిన్న ఆల్ ఇండియా లెవెల్‌లో డిమాండ్స్ అన్ని యథావిధిగా పెండింగ్‌లో ఉన్నాయని ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదని అన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లు కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే అమలుకు పూనుకోబోతున్నారని, వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించడంను విమర్శించారు. కార్మిక చట్టాలు ఉన్న ఆ హక్కులు తమకు వర్తిస్తాయో లేదో తెలియని పరిస్థితిలో కార్మిక వర్గం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాన్ని పెంచి పోషిస్తూ వారికి ఉద్యోగ భద్రత కల్పించకుండా, వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని, వీరందరిని పర్మినెంట్ చేయాల్సిన బాధ్యత మోడీ ప్రభుత్వం పై ఉందని అన్నారు. వీరు చాలీచాలని జీతాలతో నలిగిపోతున్నారని, కనీస వేత నాలను రూ.26 వేలకు అమలు చేయడం లేదని, దేశంలో 90 శాతం పైగా ప్రభుత్వ రంగ సంస్థలలో ఉన్నారని అన్నారు. క్రిమినల్ చట్టాలను జూలై 1 నుంచి అమలు చేస్తున్నారని వలసవాద చట్టాల కంటే భయంకరంగా ఉన్నాయని అన్నారు. ఆగస్టు 15 నుంచి 30 వరకు ప్రచార క్యాంపెన్‌లు, సెప్టెంబర్ 1 నుంచి 20 వరకు ప్రాంతీయ సదస్సులు, సెప్టెంబర్ 27న చలో హైదరాబాద్ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్, ఉపాధ్యక్షులు అరుణ, భూమన్న, గంట నాగయ్య, సారంగపాణి, సూర్యశివాజీ, ఎం.డి.చాంద్ పాషా, ఎ.వెంకన్న, ఆకుల రామన్న తదితరులు పాల్గొన్నారు.

మతి భ్రమించి మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

- మాల మహానాడు జాతీయాధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మాల సామాజిక వర్గానికి చెందిన జి.వెంకటస్వామి (కాకా), మల్లు అనంత రాములు, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కుటుంబాలపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మతి భ్రమించి, విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ విమర్శించారు. ఆదివారం మాల మహానాడు రాష్ట్ర కార్యాలయంలో మాల మృతవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పబ్బతి శ్రీకృష్ణ మాట్లాడుతూ వారి కుటుంబాలపై మందకృష్ణ మాదిగ విషం చిమ్మటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అనేక మంది పేదలకు గుడిసెలు వేయించి శాశ్వత నివాసం ఇచ్చి తన ఇంటి పేరు కంటే గుడిసెల వెంకటస్వామిగా ఆయన పేరు అందరికీ పరిచయమని గుర్తు చేశారు. ఐదు దశాబ్దాల నుంచి కాంగ్రెస్ పార్టీని బతికించడంలో మల్లు కుటుంబం, మల్లికార్జున ఖర్గే కుటుంబాలు ఉన్నాయని, అదే విధంగా జడ్చర్ల నుంచి మల్లు రవి ఎమ్మెల్యేగా గెలుపొందిన విషయాలు మందకృష్ణ మరిచిపోయారని, జి.వెంకటస్వామి(కాకా) జనరల్ సీట్లలో గెలుపొందిన చరిత్ర మందకృష్ణ మరిచిపోయిన ప్రజలు మరిచిపోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా మందకృష్ణ మాదిగ మాలలపై విషం కక్కడం మానుకోవాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు మారేడు కృష్ణ, బి.శంకర్, బి.వీరన్న తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌బీ ఫస్ట్ ఛాంపియన్‌షిప్‌ను ఘనంగా నిర్వహిస్తాం



- ఆర్గనైజింగ్ సెక్రెటరీ కేపీ హనుమంత్

నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ స్టేట్ టైక్వాండో కేఎల్‌బీ ఫస్ట్ ఛాంపియన్‌షిప్‌లో క్యూరుగి, పూమసేను ఆగస్టు 25న అత్యంత ఘనంగా నిర్వహిస్తామని ఆర్గనైజింగ్ సెక్రెటరీ కేపీ హనుమంత్ అన్నారు. ఈ పోటీలు ఎదులాబాద్ ఘట్కేసర్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జరుగుతాయని.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రాండ్ మాస్టర్ జయంత్ రెడ్డినీ ఆహ్వానించామని తెలిపారు. ఈ సందర్భంగా కేపీ హనుమంత్ మాట్లాడుతూ.. ఈ ఛాంపియన్‌షిప్‌ని విజయవంతం చేయాలి అని కోరారు. ఇలాంటి పోటీలు అంతర్జాతీయంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచర్స్ నాగరాజు, గుండే అర్జున్, లోకేష్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి



- పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్స్ మెస్ చార్జీలు పెంచాలి
- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ

నవతెలంగాణ-ముషీరాబాద్

పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్స్ మెస్ చార్జీలు పెంచాలి అని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యానగర్ బి.సి భవన్ నుంచి విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వేముల రామకృష్ణ మాట్లాడుతూ. రాష్ట్రంలోని 20 లక్షల మంది ఇంజనీరింగ్, మెడిసిన్, పీజీ, డిగ్రీ విద్యార్థుల మొత్తం ఫీజుల బకాయిలు 7 వేల కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉండటంతో కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. మొత్తం ఫీజులు విద్యార్థులు కట్టిన తర్వాతనే సర్టిఫికెట్లు ఇస్తామంటున్నారని తెలిపారు. రెండవ సంవత్సరం మూడవ సంవత్సరం విద్యార్థులకు కూడా ఫీజులు కట్టాలని ఒత్తిడి తెస్తున్నారు. ఫీజులు కట్టలేక పోతే క్లాసులకు రానివ్వడం లేదన్నారు. సంక్షేమ హాస్టల్లో గ్రీన్ ఛానల్ పద్ధతిలో మిస్ ఛార్జీలు పెంచి చెల్లించాలి అన్నారు. 6 సంవత్సరాల క్రితం ఆనాటి ధరల ప్రకారం నిర్ణయించిన మిస్ చార్జీలు కొనసాగిస్తున్నారు. ఇటీవల నిత్యవసర వస్తువుల ధరలు 3 రెట్లు పెరగడంతో హాస్టల్ విద్యార్థులకు నాసిరకం ఆహారం పెడుతున్నారు. అద్దె భవనాలలో హాస్టల్లో కొనసాగుతున్నాయి తక్షణమే సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అర్జున్, ప్రవీణ్, రుద్ర, అభి, చరణ్, వినయ్, తేజస్ పాల్గొన్నారు.

లోకో పైలట్ల సమస్యలు పరిష్కరించాలి



- ఆలిండియా లోకో పైలట్ అసోసియేషన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ హనుమయ్య

నవతెలంగాణ-ముషీరాబాద్

లోకో పైలట్ల సమస్యలను పరిష్కరించాలని ఆలిండియా లోకో పైలట్ అసోసియేషన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ హనుమయ్య అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ సెంట్రల్ క్లాసెస్‌లు నిర్వహించారు. ఈ క్లాసులను సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి వినయ్ కుమార్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ హనుమయ్య మాట్లాడుతూ... రైల్వేలో ఉండే కార్మికులకు ముఖ్యంగా ట్రైన్లు నడిపే లోకో పైలట్ల డ్రైవర్లకు వాళ్లకు ఉండే బాధ్యతలను వాళ్ళు చేసే పనిని ఈ క్లాసులలో క్లుప్తంగా తెలియజేస్తామన్నారు. ట్రైన్ డ్రైవర్లు తీవ్రస్థాయిలో పని ఒత్తిడికి గురవుతున్నారని వీక్లీ ఆఫ్‌లు లేకుండా రాత్రనకా, పగలనకా డ్రైవర్లలు విధులు నిర్వహిస్తుండడంతో ప్రమాదాల సంభవిస్తున్నాయన్నారు. ఈ సమస్య పార్లమెంట్లో కూడా చర్చకు వచ్చిందన్నారు. ఈ సమస్యపై ప్రధానంగా రెండు కమిటీలను వేసి చర్చిస్తున్నారని తెలిపారు. లోకో పైలట్లకు రైల్వే కార్మికులకు ఉండాల్సిన హక్కులు వాటి పరిరక్షణకు ఏ విధంగా కృషి చేయాలో ప్రత్యేకంగా చర్చించి, వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ సెక్రెటరీ సయ్యద్ జిలాని భాష, ఆలిండియా లోకో పైలట్ స్టాఫ్ అసోసియేషన్ సికింద్రాబాద్ ప్రెసిడెంట్ మూర్తి, కోశాధికారి సుధీర్, సికింద్రాబాద్ కోశాధికారి హనీష్ కుమార్, ఎంటి రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వినాయక మండపాలు నిర్మించేటప్పుడు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి



- చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య

నవతెలంగాణ-ముషీరాబాద్

వినాయక మండపాలు నిర్మించేటప్పుడు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి అని చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య అన్నారు. రానున్న గణేష్ ఉత్సవాల నేపథ్యంలో.. ఆదివారం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ సీతయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండప నిర్వాహకులు మండపాలు నిర్మించేటప్పుడు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు ఘనంగా చేయాలని తెలిపారు. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

మేరు కులస్తులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

- 18న మేరకుల సంఘం ఎన్నికలు
- మేరు కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కీర్తి రాజగోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన మేరు కులస్తులకు అని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రాథమిక కల్పించాలని మేరకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కీర్తి రాజగోపాల్ అన్నారు. ఈ మేరకు ఆగస్టు 18న మేరు కుల సంఘం ఎన్నికలు జరుగుతాయని ప్రతి ఒక్కరూ పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్యకి విజ్ఞాన కేంద్రంలో మేరు కుల సంఘం ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కీర్తి రాజగోపాల్ హాజరై మాట్లాడుతూ.. మేరు కులస్తులు ఐక్యంగా ఉంటేనే ఆర్థికంగా నిలదొక్కుకోవడంతో పాటు మన హక్కులను సాధించుకోగలమన్నారు. బేషజాలకు పోకుండా మేరు కులస్తులు అంతా ఏకమై ఒక తాటి పైకి రావాలని కోరారు. కుట్రలు కుతంత్రాలకు స్వస్తి పలికి ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడక్ కమిటీ కన్వీనర్ ఆడప వెంకటేశ్వరరావు, కోకన్వీనర్ తాల్ల వెంకటేశ్వరావు, ఉపాధ్యక్షులు గంగా కిషన్, డికొండ నరసింగరావు, ఎస్‌బి సంగెవార్, వెంకటేష్, సత్యనారాయణ, అన్ని జిల్లాల నుంచి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్యానెల్‌లోని సభ్యులందరూ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆత్మ రక్షణ కోసం శిక్షణ పొందాలి

- గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

మహిళలు ఆత్మ రక్షణ కలలో శిక్షణ పొందాలని గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అన్నారు. గాంధీనగర్ జీహెచ్ఎంసీ, ప్లే గ్రౌండ్‌లోని హైదరాబాద్ టైక్వాండో మార్షల్ ఆర్ట్, మాస్టర్ బి.కృష్ణ ఆధ్వర్యంలో.. బెల్ట్ గ్రేడింగ్, కలర్స్, బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పరేటర్ పావని వినయ్ కుమార్, మీర్ వహాజ్ అలీ ఖాన్ రాష్ట్ర జెన్ సెక్రటరీ, హాజరయ్యారు. 80 మంది పైగా, కలర్ బెల్ట్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. టైక్వాండో రాష్ట్ర కార్యదర్శి మీర్ వహాజ్ అలీ ఖాన్, సర్టిఫికెట్ పొందిన వారిని అభినందించారు.ఈ సందర్భంగా కార్పరేటర్ పావని వినయ్ కుమార్, మాట్లాడుతు విద్యార్థులు చదువుతోపాటు ఈ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుం టే రక్షణ కొరకు ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళలు కూడా దీంట్లో శిక్షణ నేర్చుకుంటే చదువుతో పాటు ఆత్మ రక్షణ వల్ల ఉపయోగకరంగా ఉంటుంది పేర్కొన్నారు. ఎగ్జామినర్ సంజయ్ సింగ్, కోచస్లు మనీష్, రఘు, ఎస్.స్వామి, టి.రాకేష్, డి.ప్రభు క్రీడాకారులు పాల్గొన్నారు.

హైదరాబాదుకు రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించాలి



- కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి

నవతెలంగాణ-మెహదీపట్నం

నిధుల కేటాయింపులో హైదరాబాద్‌కు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాదుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరిన్ని నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. నాంపల్లి నియోజకవర్గంలోని గుడిమల్కాపూర్ ఎస్బిఐ కాలనీలో తన ఎంపీ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదు నగరం దేశంలోనే అత్యంత ప్రాముఖ్యమైన నగరం అని ఈ నగరాన్ని అభివృద్ధి చేయడానికి అందరం కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన అన్నారు. హైదరాబాద్ నగరం నుంచి రాష్ట్ర ప్రభుత్వం అధిక ఆదాయం పొందుతుందని కానీ దాని అభివృద్ధికి నిధుల కేటాయింపులో వివక్షత చూపుతుందని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం హైదరాబాద్ పాత నగర అభివృద్ధి పైన దృష్టి పెట్టడం లేదని ఆయన స్పష్టం చేశారు. హైటెక్ సిటీ ప్రాంత అభివృద్ధిపై చూపిస్తున్న శ్రద్ధ పాత నగరం పైన చూపించడం లేదని ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నగర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించి అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నగరంలోని అన్ని ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధి, త్రాగునీరు, డ్రయినేజీ, పార్కులు తదితర మౌలిక వసతుల విస్తరణ చేపట్టి నగరాన్ని మరింతగా అభివృద్ధి చేయాలని ఆయన కోరినారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

కంటి సంరక్షణే లక్ష్యం

- వాసన్ ఐ కేర్ సీఈఓ వికాస్ జైన్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

దేశ ప్రజలకు నాణ్యమైన కంటి సంరక్షణను అందించడమే తమ ఆస్పత్రి లక్ష్యమని వాసన్ ఐ కేర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సీఈఓ వికాస్ జైన్ అన్నారు. ఆదివారం హిమాయత్ నగర్‌లో వాసన్ ఐ కేర్ ఆస్పత్రి 7వ బ్రాంచీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని తొలి కార్పోరేట్ కంటి ఆస్పత్రి వాసన్ ఐ కేర్ అని అన్నారు. దేశంలోని 83 నగరాల్లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వహిస్తున్న వాసన్ కంటి ఆస్పత్రికి దేశంలో 161 బ్రాంచీలు ఉన్నాయన్నారు. వాసన్ ఐ కేర్ ఆస్పత్రిని ఏర్పాటు చేయడంలో తమ ముఖ్య ఉద్దేశ్యం ప్రతి ఒక్కరికి జ్ఞానం, సామాజిక, ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా ప్రపంచ స్థాయి నేత్ర సంరక్షణ సౌకర్యాలను అందించడమేనని ఆయన తెలిపారు. వైద్యులు, పారా మెడికల్ సిబ్బందికి శిక్షణా కేంద్రంగా కూడా తమ ఆస్పత్రి పని చేస్తుందన్నారు. కావున తాము తెలంగాణలోని ఇతర నగరాల్లో నాణ్యమైన కంటి సంరక్షణను అందించడం కోసం అన్ని జిల్లాలలో వాసన్ ఐ కేర్ ఆస్పత్రులను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. రెండు దశాబ్దాలకు పైగా వాసన్ ఐ కేర్ దేశంలోని ప్రజలకు నాణ్యమైన కంటి సంరక్షణ అందిస్తోందని, ప్రతి సంవత్సరం లక్షలాది మంది రోగులకు వైద్యం అందిస్తుందని, కంటి నాణ్యత ప్రమాణాలు రోగులు, వారి కుటుంబాలు ఎల్లప్పుడూ కంటి సంబంధిత సమస్యలకు ఉత్తమ చికిత్స పొందేలా వాసన్ ఐ కేర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని పేర్కొన్నారు. కంటికి సంబంధించిన అన్ని క్లిష్టమైన నయం కాని వ్యాధులను ఈ సూపర్ స్పెషాలిటీ కంటి ఆస్పత్రిలో మా నిపుణులు గుర్తించి చికిత్స అందిస్తారని, కంటి శుక్లాం, గ్లాకోమా, లాసిక్, డయాబెటిస్ రెటినోపతి, ఓక్యులో ప్లాస్టి, కార్నియా, స్క్వింట్, పీడియాట్రిక్, న్యూరో ఆప్తమాలజీ అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసన్ ఐ కేర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కె.రత్నకుమార్, డాక్టర్ ఖలీద్ లతీఫ్, సర్జన్ డాక్టర్ లతీఫ్ ఖాన్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ ఆశిష్ రెండర్, డాక్టర్ ఫాతిమా సాజియా, డాక్టర్ నలిని కాంత్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి : చైర్మెన్ రియాజ్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రాష్ట్రంలో ఉన్న పౌర గ్రంథాలయాల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కార్యాచరణ, ప్రణాళికను రూపొందించేందుకు సమావేశం నిర్వహించడం జరిగిందని తెలంగాణ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ డాక్టర్ రియాజ్ అన్నారు. ఆదివారం అఫ్జల్ గంజ్‌లోని కేంద్ర గ్రంథాలయంలోని ఆడిటోరియం తెలంగాణ పబ్లిక్ లైబ్రేరీస్ డెవలప్మెంట్ ఫారం (టీపీఎల్డీ ఎఫ్) సమావేశం నిర్వహించారు. డాక్టర్ రియాజ్, మాజీ ఐఏఎస్ అధికారి మురళీ, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, ఉస్మానియా విశ్వవిద్యాలయ గ్రంథాలయ శాఖ ప్రొఫెసర్లు లక్ష్మణ్ రావు, సుదర్శన్ రావు, సిటీ కళాశాల గ్రంథ పాలకులు రవి కుమార్, మంచి పుస్తకం పబ్లిషర్ సురేశ్, మాజీ గ్రంథ పాలకులు కె.దేవేందర్, సోమ శివయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ సెంట్రల్ ఫారం అధ్యకులు ఆయోధ్య, కె.ప్రభాకర్, పౌర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ ఎం.వి.ఎన్.రాజులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, పాఠకులను ఆకట్టుకునేందుకు సరి కొత్త పుస్తకాలు, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డిజిటల్ లైబ్రేరి, ఆగిపోయిన మొబైల్ లైబ్రేరీల పునరుద్ధరణ, అవసరమున్న కాలనీల్లో నూతన లైబ్రేరిల నిర్మాణం వంటి వాటిపై పలు సూచనలు, సలహాలను తెలిపారు. దీనిపై స్పందించిన చైర్మెన్ డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ... గ్రంథాలయ సంస్థ చరిత్రలో ఇలా మొదటిసారి కవులు, రచయితలు, మేధావులు, గ్రంథ పాలకులతో కలిసి లైబ్రేరీల అభివృద్ధి కోసం వర్క్ షాప్ నిర్వహించడం తనకెంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. మేధావులు లైబ్రేరీల అభివృద్ధి కోసం సూచించిన పలు అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళుతానన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మాజీ గ్రంథపాలకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ ఉప్పలమ్మ ఆలయంలో శ్రావణమాస బోనాలు



నవతెలంగాణ-ముషీరాబాద్

గాంధీనగర్ డివిజన్, జవహర్ నగర్‌లోని, శ్రీ లక్ష్మీ ఉప్పలమ్మా దేవాలయంలో శ్రావణమాసం బోనాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ బోనాల వేడుకలకు గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీకాంత్, పి.నర్సింగ్ రావు, ఎం.ఉమేష్, శివ కుమార్, ఆనంద్‌రావు పాల్గొన్నారు.

నవతెలంగాణ
హైదరాబాద్
HMDA
సోమవారం | ఆగస్టు 12, 2024 | www.navatelangana.com

బీఆర్ఎస్ మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా భాస్కర్ యాదవ్

నియామక పత్రం అందజేసిన మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజు



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా భాస్కర్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. తనపై నమ్మకంతో మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించిన మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా తన నియామకానికి సహకరించిన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని,కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్ ఉన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన స్కూల్ ఎడ్యూకేషన్ నేతలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్.భానుచందర్ సోదరి రాధిక వివాహం అరుణ్‌కుమార్‌తో సోమాజిగూడలోని జయగార్డెన్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు టీఎస్జీవోస్ జిల్లా సహాధ్యక్షుడు, స్కూల్ ఎడ్యూకేషన్ యూనిట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్ కుమార్, కార్యదర్శి ఎం.భాస్కర్ హాజరై నూతన వధూవరులు రాధిక, అరుణ్ కుమార్లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. సంగీత, శ్రీనివాస్, రమేష్, ఎం.బాలాజీ, రాజవర్ధన్ నూతన వధూవరులను ఆశీర్వదించారు.

సమాజంలో బలహీన వర్గాలను ఆదుకోవాలి



● రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-కల్చరల్

కుల ప్రాతిపదికనగానే కాకుండా సమాజంలో బలహీన వర్గాలను ఆదుకోవాలని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సర్వాయి పాపన్న బలహీనుల పక్షాన నిలిచి పోరాడారని, ఆయన స్ఫూర్తిని అందుపుచుకోవాలని కోరారు. రవీంద్ర భారతి ప్రధాన వేదికపై జై గౌడ ఉద్యమం జాతీయ కమిటీ సర్దార్ పాపన్న మహారాజ్ ధర్మ పరిపాలనా సంస్థ నిర్వహణలో పాపన్న గౌడ్ మహారాజ్ 374వ జయంతి నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని గౌడ్ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. ముఖ్య అతిథిగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో కుల వృత్తులు కనుమరుగయ్యే ప్రమాదం వచ్చిందన్నారు. నూరు శాతం విద్య అందరూ నేర్చుకోవాలన్న లక్ష్యంతో ప్రస్తుత ప్రభుత్వం ఉందన్నారు. ఎక్సైజ్ కాంటాక్ట్స్ గౌడ కులం వారికి ఎక్కువ శాతం అందే విధంగా అలాగే కల్లు దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్ తరహాలో రూపొందిస్తామన్నారు. పాపన్న గౌడ్ జయంతి అధికారికంగా నిర్వహిస్తామని చెప్పారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్థికంగా సహాయపడి నాయకత్వం వహించే గౌడ కులస్తులను పార్టీలకు అతీతంగా ఎన్నుకోవాలని కోరారు.

వట్టికూటి రామారావు మాట్లాడుతూ.. పాపన్న విగ్రహం నగరంలో ప్రతిష్ఠించాలన్నారు. పాఠ్య పుస్తకాలలో ఆయన జీవిత చరిత్ర నేటి తరాలకు తెలుసేలా పొందుపరచాలని కోరారు. వేదికపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, జోగి రమేష్, వీరేంద్ర గౌడ్, హరిప్రసాద్ గౌడ్, విక్రమ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ నిస్వార్థ సామాజిక సేవకురాలు



నవతెలంగాణ-కల్చరల్

తెలుగు రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తున్న సమయంలో గోదావరి జిల్లాలలో రోజూ వందల మంది అన్నార్తులకు ఆహారం అందించిన డొక్కా సీతమ్మ నిస్వార్థ సామాజిక సేవా పరాయణ అని సీబీఐ న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నాగ మారుతీ శర్మ కొనియాడారు. ఆదివారం శ్రీ త్యాగరాయ గాన సభలోని కళా వేదికపై జరిగిన గాన సభలో డొక్కా సీతమ్మ యాదిలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ నాగ మారుతీ శర్మ మాట్లాడుతూ అధికారం, పదవీ లేనప్పటికీ సేవా గుణం ఉంటే పదిమందికి సహాయ పడవచ్చని సీతమ్మ నిరూపించారన్నారు. ఉన్న ఆస్తి అంతా దాన ధర్మాలకు వెచ్చించి చివరి దశలో పేదరికం అనుభవించినా ఏనాడూ సీతమ్మ బాధ పడలేదని వివరించారు. జర్నలిస్ట్ జయసూర్య కీలక ప్రసంగంలో డొక్కా సీతమ్మ జీవిత కథను ఆసక్తి కరంగా తెలిపారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమానికి అభినందన భవాని, సామాజిక కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

త్రివర్ణ పతాక రూప శిల్పి పింగళి వెంకయ్య జయంతి



నవతెలంగాణ-కల్చరల్

భారతదేశ ఆత్మగౌరవానికి ప్రతీక స్వతంత్ర సమరయోధులు పింగళి వెంకయ్య అని విశ్రాంత న్యాయ మూర్తి బూర్గుల మధుసూదన్ అన్నారు. పింగళి వెంకయ్య కళా సమితి ఆధ్వర్యంలో పింగళి వెంకయ్య జయంతి వేడుకలను ఆదివారం త్యాగరాయ గానసభలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులకు జోహర్లు శీర్షికన వివిధ రంగాల ప్రముఖులకు పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి బూర్గుల మధుసూదన్ హాజరై వివిధ రంగాల్లో నిష్ణాతులైన పలువు రికి పింగళి వెంకయ్య విశిష్ట పురస్కారాలను ప్రదానం చేసి మాట్లాడారు. పింగళి వెంకయ్య తెలుగు జాతికి గర్వ కారణం అన్నారు. వివిధ రంగాలలో రాణిస్తున్న పలు వురిని గుర్తించి పురస్కారాలతో సత్కరించడం అభినందనయమన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ రంజిత్, శ్రీనివాసాచార్యులు, మూస ఆలీఖాన్, బ్రహ్మా నందం, చందు ఆంజనేయు లు, బి క్కనాథ్ నాయక్, గుర్రపు వి జయ్ కుమార్, నాట్య గురువులు హంస వేణి, సాయిలక్ష్మి, భరణి కాంతి, పావని, కనకరత్నం, సంధ్యారాణి, డాక్టర్ కేశబోయిన కాశీనాథ్, వెన్నెల వెంకన్న, రమేష్ తేజ, లక్ష్మినంద, డైరెక్టర్, ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

శైలజా మిత్ర సాహిత్యం సామాజిక కోణం



నవతెలంగాణ-కల్చరల్

శైలజా మిత్ర కథ రాసిన కవిత సాహిత్యం అంతా సామాజిక కోణంలో ఉంటుందని ప్రముఖులు పేర్కొన్నారు. చిక్కడపల్లిలోని సిటీ కల్చరల్ సెంటర్‌లో విమల సాహితీ సమితి నిర్వహణలో శైలజా మిత్ర రచించిన జన్మించటమే కవిత్వం కవితా సంపుటి, వస్తి కథా సంపుటిల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. కవయిత్రి మంజుల సూర్య కవితా సంపుటిలోని భావాలు, లోతైన అర్థాలు ద్యోతక మవుతాయని అన్నారు. భాషలో స్పష్టత ఉంటే భావాలు స్పష్టతతో ఉంటాయని వివ రించారు. కుసుమ ధర్మన్న పీఠం అధ్యక్షురాలు రాధా కుసుమ వస్తి కథా సంపుటి లోని కథలు మధ్యతరగతి స్త్రీల జీవితాలలోని చీకటి వెలుగులు తెలుపుతాయనీ అన్నారు. కవి బిక్కి కృష్ణ కవులు సమాజంలో జరుగుతున్న పరిణామాలు, నిరంతర అధ్యయనం చేయాలని సూచించారు. సంస్థ నిర్వాహకులు జెల్ది విద్యాధర రావు మాట్లాడుతూ..ఎందరో రచనలు చేస్తున్నా అవి పాఠక లోకానికి చేరువ కావటం లేదన్నారు. అందుకే ఇట్టి గ్రంథ పరిచయ సమావేశాలు అవసరం అన్నారు. కార్యక్రమానికి రాధా కుసుమ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు.

మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించకపోతే 30 ఏండ్ల పోరాటం వృథా

● ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పిడమర్తి రవి



నవతెలంగాణ - బాలానగర్

తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించకపోతే 30ఏండ్ల వర్గీకరణ ఉద్యమం వృథా అవుతుందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఆదివారం బంజారాహిల్స్, బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో నిర్వహించిన తెలంగాణ మాదిగ సంఘాల సదస్సులో పిడమర్తి రవి మాట్లాడుతూ 30 ఏండ్ల క్రితం ప్రారంభమైన ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ 1994 జనాభా లెక్కల ప్రకారం మాదిగలు ఏడు శాతం ఉన్నారని, కానీ ప్రస్తుత 2014లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో మాదిగలు 12 శాతంగా ఉన్నారని అన్నారు. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు న్యాయమైన 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. 12 శాతం రిజర్వేషన్ కల్పించకపోతే మూడు దశాబ్దాలుగా మాదిగల చేస్తున్న ఉద్యమానికి తీరని అన్యాయం జరుగుతుందన్నారు. సుప్రీంకోర్టు 7 సభ్యులతో కూడిన ధర్మసనం ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చని తీర్పునివ్వడం స్వాగతిస్తున్నామని, తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నిర్వహించే విద్య, ఉద్యోగ, రాజకీయ, సంక్షేమ రంగాలలో మాదిగలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అతి త్వరలో తెలంగాణ రాష్ట్రం లో 10 లక్షల మంది మదిగలతో హైదరాబాద్ నగరంలో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు ఏ చంద్రశేఖర్, ఏబిసీసీ ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్, ప్రజా సంఘాల జేఏసీ చైర్మెన్ గజ్జలకాంతం, ఆరేపల్లి మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ మాదిగ, డాక్టర్ చారకొండ వెంకటేష్, ప్రముఖ గాయకులు ఏపూరి సోమన్న, ఎమ్మార్పీఎస్ నాయకురాలు మేరీ మాదిగ, అంబేద్కర్ సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు రాపోలు రాములు, ప్రొఫెసర్ దయాకర్, ప్రొఫెసర్ ముత్తయ్య, ప్రొఫెసర్ పురుషోత్తం, మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు గద్దె యాదయ్య, జాతీయ దళిత సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బూదాల బాబూరావు, మాదిగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మైస ఉపేందర్, మహా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నరసింహారావు, మాదిగ శక్తి రాష్ట్ర అధ్యక్షులు సురేందర్ సన్నీ, తెలంగాణ దళిత దండు రాష్ట్ర అధ్యక్షులు బచ్చలకూర బాలరాజు, డాక్టర్ బొల్లికొండ వీరేందర్, బోరెల్లి సురేష్, నక్క మహేష్, మోగులయ్య, దేవరకొండ నరేష్, జోగు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.No.3706 of 2024

Between:
1.Logamwar Vijaya W/o Late Logamwar Vithoba, Aged about: 65yrs, Occ:Household, R/o H.No. 17-2-258/V/1, Shahilal Bagh, Kurmaguda, Saidabad, Hyderabad-500059.
2.Logamwar Babitha @ Babitha Katam D/o Late Logamwar Vithoba, W/o Narasimhulu Katam, Aged about: 45yrs, Occ: House hold, R/o H.No.17-2-258/V/1, Shahilal Bagh, Kurmaguda, Saidabad, Hyderabad-500059.
3.Logamwar Vinod Kumar S/o Late Logamwar Vithoba, Aged about: 44yrs, Occ: Private Service, R/o H.No.17-2-258/V/1, Shahilal Bagh, Kurmaguda, Saidabad, Hyderabad-500059.
4.Logamwar Rajitha @ Rajitha Devarasetty, D/o Late Logamwar Vithoba, W/o Ramu Devarasetty, Aged about: 42yrs, Occ: House hold, R/o H.No.37/1194-1-18-2, Chinnachowk, Cuddapah, Andhra Pradesh-516002. ...Plaintiffs

AND

1.The Tahsildar, Saidabad Mandal, Saidabad, Hyderabad.
2. All concerned ...Defendants

To
ALL CONCERNED
Take Notice that the Plaintiffs filed the above suit for Declaration declaring the Plaintiffs are the legal heirs and successors of the deceased Late Logamwar Vithoba and Suit is posted to 05-09-2024. IF any person or persons having any objection or claims they may appear on **05-09-2024 at 10.30 a.m.,** before the Hon'ble Court either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

//BY ORDER OF THE COURT//
SMT.T.NAGA JYOTHI,
Advocate
#16-1-24/350 LCH,
Saidabad Colony, Saidabad,
Hyderabad-500059.
Cell # 9949426166

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD
O.S. No. 3393 OF 2024

Between:
Younus Ahmed, S/o. Khader Shareef, Aged about 71 years, Occ: Business, R/o. H. No. 17-8-231, Chowni Nade Ali Baig, Yakutpura, Charminar, Hyderabad-500023. ...Plaintiff

AND

1) Mohammed Inayathullah Khan, S/o. Mohammed Naimathullah Khan, Aged about 55 years, Occ: Business, R/o. H. No. 16-8-192/A/A, Phisal Banda, Indira Nagar, Hyderabad-500059.
2) The Thasildar Office, Charminar, Hyderabad.
3) All Concerned ...Defendants

Whereas the Plaintiff above named field the case against the Defendants herein under to declare the Plaintiff as the Legal Heir of the Late SHAKUNTALA BANGALORE LINGAIAH, @ Ayesha who died on 11-03-1442H corresponding to 28-10-2020G at Beisha, Kingdom of Saudi Arabia, and the same was posted to **22-08-2024**. The **"ALL CONCERN"** is therefore directed to appear before the above court either in person or through your pleader with your defense if any at 10.30 AM on the above said date, failing which the above suit will be heard and determined ex-parte.

// BY ORDER OF THE HON'BLE COURT //
M/s. N. PRABHAT,
R. VENKAT DAS, Advocates,
O/o. Flat No. 203, 2nd Floor,
D. No 1-424 to 426, Sai Plaza,
Union Bank of India Building,
Mettuguda, Secunderabad – 500017. Cell No. 9885041402.
COUNSEL FOR THE PLAINTIFF

IN THE COURT OF THE MV ACT CUM HON'BLE XXVI ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT : HYDERABAD
O.P.NO.2398 of 2022

Between:
S.Yadagiri ...Petitioner.

AND

Zoom Car India Pvt Ltd and another ...Respondents

To,
Zoom Car India Private ltd, Rep by Sarvesh M Chillvanth, R/o. South Part, 4th Floor, P.No.197, Kavuri Hills, Madhapur, Serilingampally, Ranga Reddy, Telangana. ...Respondent No.1

Please take notice that the above Case Vide OP no.2399/2022 is filed by the petitioner ie., S.Yadagiri, seeking compensation for the injuries sustained to him, in a Road Accident occurred **on 05-10-2021. on 05-10-2021,** while the petitioner was proceeding in a Car from Srishailam towards her village and on the way when the said car reached at outskirts of Domalapenta Village, Nagar kurnool, one Car No.TS 07 UF 8596, belongs to you, ie., Zoom car India Pvt Ltd, You the owner i.e., Respondent No.1, respondent No.3, who is the driver of the car, dashed to petitioner's car and she sustained grievous injuries. You, Respondent No.1, is the owner of the said Car No.TS 07 UF 8596, is hereby directed you to appear before the Hon'ble XXVI Addl Chief Judge, City Civil Court at Hyderabad, **on 14-08- 2024 at 10.30 PM,** or else you remain exparte and the case will be heard in your absence.

//By order of the Court.//
T.Prashanth Singh,
Advocate,
Chaitanyapuri, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE II ADDUITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-VI ADDL. METROPOLITAON MAGISTRATE MEDCHAL MALKAJGIRI DISTRICT, AT: L.B.NAGAR
O.S.No.2657 OF 2022

BETWEEN:
Mr.N.V.P.R.Durga Prasad. ...Petitioner/Plaintiff

And

Smt.Radha Bai, and Five Others. ...Respondents/Defendants

TO
1.Smt.Radha Bai, W/o Sri Kalyan Prasad, R/o H.No.17-154/28, Nethaji Defence Colony, Jawahar Colony, Ranga Reddy District.
2.Mohammed Ghouse Pasha, S/o Mohd. Afzal Hussain, R/o H.No. 12-1-508/15/1, Lakshminagar, Lalapet, Secunderabad.
3.Bashakarla Yakaiah, S/o Basha karla Narsaiah, R/o H.No.3-16-10 3/1/2, Venkat Reddy Nagar, Ramanthapur, Hyderabad
4.Smt.Chiramsetty Vasantha, W/o C.Upender, R/o H.No.8-76, Sai nagar, Peerjadiguda Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District.
5.Bashakarla Venkateshwar, S/o Bashakarla Laxmi Narayana, R/o H.No.3-16-103/1/2/, VenkatReddy Nagar, Ramanthapur, Hyderabad
6.Smt.Battula Anitha, W/o Battula Ganesh, R/o H.no.8-96/1, New Sai Nagar, Peerjadiguda Village, Ghatkesar Mandal, Medchal Malkajgiri District.
...Respondents/Defendants.

Please Take Notice that, in the above Suit filed by the above named Plaintiff against you seeking Declaration to Declare him as the true and absolute Owner and Possessor of the suit schedule property covered under the Registered Sale Deed no.8749 of 1989, dated 29.04.1989 and also for other reliefs As per the Orders of the Hon'ble Court, this is to give Notice to you, that you are directed to appear before this Court **on the 3rd Day of September, 2024,** in default of your appearance the above I.A.No.149 of 2021 will be heard and determined in your absence.

SUIT SCHEDULE PROPERTY
All that the part and parcel of the Residential Plot bearing No.97 admeasuring 210 Sq.Yards 210 situated in Survey No.3 part of Chengicherla Village Now known as Mallikarjuna Nagar, Ghatkesar Mandal, (the then Ranga Reddy District) Medchal Malkajgiri District bounded by:-
NORTH: 30 Feet Wide Road
SOUTH: Plot No.106
EAST Plot No.98
WEST: 25 Feet Wide Road

//BY THE ORDER OF THE HON'BLE COURT//
Sd/-
G.A.PADMANABHA RAO.
Counsel for Plaintiff.
#11-12-222, Road No.4, Sri Ramakrishnapuram,
HYD-500 102. Cell: 9885836922.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CHAVELLA
O.S.No.305 OF 2024

Between:-
1.Raheemunnisa Begum W/o.late Sri.Mohd.Razzaque, Aged about 46yrs, Occ: Household, R/o.10-5-317/A/B, First Lancer, Syed Nagar, Asifnagar, Hyderabad.
2.Uzma Begum D/o.late Mohammad Razzak, aged about 21yrs, Occ: Nill , R/o.10-5-317/A/B, First Lancer Syed Nagar, Asif Nagar, Hyderabad.
3.Najma Begum D/o.late Mohammad Razzak, aged about 21yrs, Occ:Nill, R/o.10-5-317/A/B, First Lancer Syed Nagar, Asif Nagar, Hyderabad.
4.Mohammad Salman S/o.late Mohammad Razzak, aged about 27yrs, Occ: Business, R/o.10-5-317/A/B, First Lancer Syed Nagar, Asif Nagar, Hyd. ...Plaintiffs.

AND

1.All concerned
2.Mandal Revenue Officer Moinanad, R.R.District.
3.The Mandal Revenue Officer, Asifnagar Mandal, Hyderabad. ...Defendants

To,
All concerned .
Please take notice that the above case is filed by the plaintiffs to declare the Plaintiffs as the legal heirs of late Mohd Razzaque and successors of the suit schedule property and if any person/s have any objection they may approach before the Hon'ble Court **on 30-08-2024 at 10.30 am** along with their advocate or personally and file their objections if any, failing which the matter will be decided as per law.

SCHEDULE OF PROPERTY
All that the Open Plot in Sy.No. 287/AA, Plot No.3, an extent of 253.00 Sq.yards equivalent to 211.53 Sq. meters situated in " Sree Venella Colony" Peddamangalaram Village, Peddamangalaram Grampanchayat, CHEVELLA Mandal, Ranga Reddy District , Registration Sub-District Shankarpally, Ranga Reddy District and bounded by :-
NORTH :- Plot No.2.
SOUTH :- Plot No.4.
EAST :- 30 feet wide Road.
WEST :- Land of Neighbours.

//BY ORDER OF THE COURT//
Sd/
A.MURALIDHAR REDDY
K.KUMAR
ADVOCATES.
No. 204, M.S.Arcade,
Malakpet, Hyderabad.
9948349969 .

IN THE COURT OF THE HON'BLE II ADDUITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-VI ADDL.. METROPOLITAQN MAGISTRATE MEDCHAL MALKAJGIRI DISTRICT :: AT: L.B.NAGAR.
I.A.No.149 OF 2021
IN
O.S.No.2657 OF 2022

BETWEEN:
Mr.N.V.P.R.Durga Prasad. ...Petitioner/Plaintiff

And

Smt.Radha Bai, and Five Others. ...Respondents/Defendants.

TO
1.Smt.Radha Bai, W/o Sri Kalyan Prasad, R/o H.No.17-154/28, Nethaji Defence Colony. Jawahar Colony, Ranga Reddy District.
2.Mohammed Ghouse Pasha, S/o Mohd. Afzal Hussain, R/o H.No. 12-1-508/15/1, Lakshminagar, Lalapet, Secunderabad.
3.Bashakarla Yakaiah, S/o Basha karla Narsaiah, R/o H.No.3-16-10 3/1/2, Venkat Reddy Nagar, Ramanthapur, Hyderabad
4.Smt.Chiramsetty Vasantha, W/o C.Upender, R/o H.No.8-76, Sai nagar, Peerjadiguda Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District.
5.Bashakarla Venkateshwar, S/o Bashakarla Laxmi Narayana, R/o H.No.3-16-103/1/2/, VenkatReddy Nagar, Ramanthapur, Hyderabad
6.Smt.Battula Anitha, W/o Battula Ganesh, R/o H.no.8-96/1, New Sai Nagar, Peerjadiguda Village, Ghatkesar Mandal, Medchal Malkajgiri District.
...Respondents/Defendants.

Please Take Notice that, in the above matter filed by the above named Petitioner/Plaintiff against you seeking Injunction restraining from alienating the Suit Schedule Property pending disposal of the Suit. As per the Orders of the Hon'ble Court, this is to give Notice to you, that you are directed to appear before this Court **on the 3rd Day of September, 2024,** in default of your appearance the above I.A.No.149 of 2021 will be heard and determined in your absence.

SUIT SCHEDULE PROPERTY
All that the part and parcel of the Residential Plot bearing No.97 admeasuring 210 Sq.Yards 210 situated in Survey No.3 part of Chengicherla Village Now known as Mallikarjuna Nagar, Ghatkesar Mandal, (the then Ranga Reddy District) Medchal Malkajgiri District bounded by:-
NORTH: 30 Feet Wide Road
SOUTH: Plot No.106
EAST Plot No.98
WEST: 25 Feet Wide Road

//BY THE ORDER OF THE HON'BLE COURT//
Sd/-
G.A.PADMANABHA RAO.
Counsel for Plaintiff
#11-12-222, Road No.4.
Sri Ramakrishnapuram,
HYDERABAD-500 102.
Cell No: 9885836922.

IN THE COURT OF THE HON'BLE PRL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT:L.B.NAGAR
O.S.NO.20 OF 2020

BETWEEN:
M/S.N.G.INVESTMENTS ...Petitioner/Plaintiffs

AND

G.Babaiah and Others ...Respondents/Defendants

TO,
1.Vadthiya Ravi, S/o.Balu,, Age Major, Occ: Business, R/o.H.No.1-4 9, Lokya Thanda Village, Kushu mandhi Mandal, Khammam Dist. ...Defendant No.-7
2.Vangala Damodar Reddy, S/o.Late V.Venkata Narsimha Age Major, Occ:House Hold R/o.H.No. 4-9-77 4/20, Rajarejeshwari Nagar Hayathnagar, R.R.Dist. ...Defendant No.-9
3.Gajji Venkatesh, S/o.G.Mallaiah, Age Major, Occ:Business, R/o.H.No. 4-4-12, Kammari Basti Near Ayappa Temple, Hayathnagar,Hyd ...Defendant No.-11
4.Komma Raju Raja Sree, W/o. K.Srinivas Rao Age Major, Occ: House Hold, R/o.H.No.4-9-528, Raja rajeshwari Nagar, Hayathnagar, R.R.Dist ...Defendant No.-13
5.A.Venkata Narayana Reddy,S/o. Late A.Damodhara Reddy Age:Major Occ:Business, R/o.H.No.2-2-1164/3/6-7, New Nallakunta, Tilaknagar,Hyd ...Defendant No.14
6.T. Anand Kishore Sing,S/o.Ganesh Singh Age Major, Occ: Business, R/o.Plot No.25, H.No. 5-61, Maruthi Nagar, Tattiannram, R.R.Dist. ...Defendant No.-15
7.Smt.Thakur Padmini, W/o.Thakur Anand Kishore Singh, Age Major, Occ: House Hold, R/O.H.No.5-60, Plot No.25, Maruthi Nagar, GSI Post, Tattiannaram Village,R.R.Dist. ...Defendant No.-16
8.A Nagi Reddy, S/o.A.Ratna Reddy Age Major, Occ:House Hold, R/o.H. No.2-2-1105/1/A/2, Tilaknagar, Hyd ...Defendant No.-17
9.Mohd.Sadullah Ahmed Khan, S/o. Md.Shafi Ahmed Khan, Age Major, Occ: Major, R/o.H.No.19-2-168, Bhadurpura,Hyd ...Defendant No.-18
10.Y.Veeramani, W/o.Y.Suresh Kumar, Age Major, Occ: House Hold, R/o.Plot No.216, Vijayasree Colony, Mansurabad Road, Vanastalipuram, Hyd ...Defendant No.-19
11.Smt.Edunoori Jyothi, W/o. E.Subhash Reddy Age Major, Occ: House Hold, R/o.H.No.1-27/1, Gandhinagar, Tirumalagiri, Nalgonda Dist. ...Defendant No.-20
12.Samala Usha Tejaswini, D/o. S.Ramesh Age Major,Occ:Student R/o.H.No.1-8-1, MIG-I, Block No.13, Flat No.4, Bagh lingampally, Hyd ...Defendant No.-23
13.Smt.R.Manjula, W/o.R.Vishnu vardanAge Major, Occ: business, R/o.Sakalapally Village,Kesampet Mandal, Mahabubnagar District. ...Defendant No.27

Please take notice that the above petitioner/plaintiff had filed the above suit for declaration of title and to declare the regd. sale deeds as null and void and not binding on the plaintiff and the Case is posted **on 03-09-2024 at 10-30 a.m.**, for your appearances. Hence you may appear **on 03-09-2024 at 10-30 a.m.**, personally or through counsel failing which the matter will be decided on merits

(By order of the Hon'ble court)
Y. AMARENDER REDDY
T.SHILAJA RANI &
Y.PRAGNA REDDY
ADVOCATES,
PLOT.NO.94, B.N.Reddy Colony,
Vanasthalipuram, R.R.District-70
Ph.NO. 9848845566

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XXIV M.M.COURT; R.R.DIST, AT: HAYATHNAGAR
O.S.NO.605 OF 2024

BETWEEN:
1.Ramdaspalli Sham Raj;S/O.Late Ramulu Aged about 65yrs Occ: Rtd; R/O.H.No.16-2-148/B/2 Daya nand Nagar, Opposite adarsh Vidya Mandir, New Malakpet, Malakpet Colony, HydPIN:500036
2.Ramdaspalli Nagraj, S/O.Late Ramulu; Aged about 59yrs, Occ. R/O.H.No.11-10-369/403 Tele phone Colony, L.B.Nagar, VTC: Saroornagar, R.R.Dist., T.S-35.
3.Ramdaspalli Subhadra, C/O. R.Sai Raj; Aged about 67yrs Occ: House hold; R/O.H.No.16-2-145/4 Dayand nagar, New Malakpet, malakpet colony, Hyd-500036.
4.Rambatla Sushma, W/O. R. Venkat Rao; aged about 39 yrs Occ:House hold; R/O.H.No.1-8-6 61; FNO 406, B Block PBR Esta tes, Padma Colony, Nallkunta Veg table Market, Nallakunta, Hyd-44.
5.Ramdaspalli Susheel Kumar, S/O.R.Subhadra; aged about 35 yrs; Occ:R/O.H.No.16-2-145/4, Dayand nagar, New Malakpet. malakpet colony, Hyd-500036 ...Plaintiffs

AND


1.Koru Srinivas, S/O.Mallaiah, aged about 40yrs, Occ; Business, R/O.H.NO.2-47, Koheda village, Abdullapurmet mandal, R.R.
2.All concerned ...Defendants

TO,
All concerned
Please take notice that the above plaintiffs have filed the above suit for Declaration to declare the plaintiffs are the legal heirs of the Late Ramdaspalli Ramulu, s/o. R.Ramana who died on 05-07-2003, and to declare the plaintiffs are the owners and possessors of the suit schedule property i.e., all that open land bearing Plot NO. 95 admeasuring 244 sq yards in Sy.No 122, situated at KOHEDA village & Grampanchayath Abdulla purmet mandal previous Hayath nagar revenue mandal, Ranga Reddy Dist. bounded by: NORTH: Plot No. 96, SOUTH: Plot No. 94, EAST: part of Plot NO. 97, part of Plot NO. 108, WEST: 40' wide Road, being Successors of deceased late Ramdaspalli Ramulu S/O. R. Ramana who died on 05-07-2003, and the above case is posted **on 06-09-2024 at 10-30 a.m.**
That if any person or persons having any objections, claims, interest they may appear before the Hon'ble PRL.JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS; R.R.DIST, AT: HAYATHNAGAR, either in person or through an Advocate **on 06-09-2024 at 10-30 a.m.**, failing which the matter will be decided basing on the documents available on record.

Y.AMARENDER REDDY
K.KOTESHWER REDDY &
T.SAILAJA RANI
ADVOCATES
Office: Plot No. 94, B.N.Reddy Colony Vanasthalipuram,
R.R.Dist-70. Ph.9848845566

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
12
ఎల్బీనగర్ -మహేశ్వరం
సోమవారం | ఆగస్టు 12, 2024 | www.navatelangana.com

కార్మికుల, కర్షకుల, శ్రామికుల పత్రిక 'నవతెలంగాణ'



నవతెలంగాణ- బడంగ్‌పేట్

సమాజంలో అణగారిన వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న పత్రిక నవతెలంగాణ. పూర్వ కాలం నుండి భూస్వాముల చేత అణిచివేతకు గురైన కార్మికుల, శ్రామికుల, కర్షకుల హక్కుల విముక్తి కోసం అనేక ఉద్యమాలు చేసి ప్రజలకు హక్కుల పరిరక్షణ, పోరాటాలకు వారధిగా నిలిచి ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య అనుసంధానంగా పనిచేస్తున్న పత్రిక నవతెలంగాణ. అనేక భూపోరాటాలు చేసి పేద ప్రజలను చైతన్యం చేసి వారికి కూడు, గూడు కల్పించటం కోసం ఈ పత్రిక పనిచేస్తుంది. నిరంతరం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఈ పత్రిక ముందు ఉంటుంది. ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా పేద ప్రజల హక్కుల పరిరక్షణ కోసం పనిచేసేది నవతెలంగాణ పత్రిక. నవ వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు హార్దిక శుభాకాంక్షలు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్

13న ఎమ్మార్పీఎస్ భారీ ర్యాలీ

రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి బొర్ర రవి మాదిగ



నవతెలంగాణ - బడంగ్‌పేట్

ఈ నెల 13న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ హైదరాబాద్‌కు వస్తున్న సందర్భంగా నిర్వహించే ఎమ్మార్పీఎస్ భారీ ర్యాలిని విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి బొర్ర రవి మాదిగ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ మండలాలతో పాటు బాలాపూర్ మండలంలో ఉన్న మాదిగ, మాదిగ ఉప కులాలు అందరూ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమయ్యే భారీ ర్యాలీలో పాల్గొనాలని కోరారు. గత 30సంవత్సరాలు ఎమ్మార్పీఎస్ ఏబీసీడీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఎంతో కృషి చేశారని కొనియాడారు.

నాగోలు డివిజన్‌లోని సమస్యలు పరిష్కరిస్తా



• మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

నవతెలంగాణ- నాగోల్

నాగోలు డివిజన్‌లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి.. తగిన నిధులను మంజూరు చేయించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు. నాగోల్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో అసోషియేషన్ వారు వారి సొంత నిధులతో నిర్మించిన నూతన కమ్యూనిటీ హాల్‌ను ఆదివారం కార్పొరేటర్ చింతల అరుణ-సురేందర్ యాదవ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ ప్రభుత్వ నిధులకు ఎదురు చూడకుండా సమిష్టిగా కలిసికట్టుగా మెలుగుతూ సొంత నిధులతో కమ్యూనిటీ హాల్‌ను నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. సాయినగర్ కాలనీలోని డ్రైనేజీ, రోడ్ల, తాగునీరు సమస్యలకు ప్రభుత్వం ద్వారా నిధులను మంజూరు చేయించి.. వీలైనంత తొందరగా పూర్తి అయ్యే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్, సాయినగర్ కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు మల్లప్ప, జనరల్ సెక్రటరీ యుగంధర్ రెడ్డి, ట్రెజరర్ కృష్ణారెడ్డి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి



• మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 28వ డివిజన్ 9 హిల్స్ కాలనీలో శ్రీ రాధిక మల్టీ స్పెషల్ హాస్పిటల్, బాలాపూర్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ సుర్జగంటి అర్జున్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, అందుకోసం ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ శిబిరంలో దాదాపు 2 వందల మందికి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులను పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధిక ఆస్పత్రి వైద్యులు డాక్టర్ విష్ణు, డా.రాధిక, వైద్య సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు గట్టు బాలకృష్ణ, నరేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణలో
ప్రజల భాగస్వామ్యం అవసరం

• ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ



నవతెలంగాణ - చంపాపేట్

శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరం అని సంతోష్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కే. సత్యనారాయణ అన్నారు. సీఐగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు సంతోష్ నగర్ డివిజన్‌లోని పలు నాయకులు, పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి, ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు సరే..
మరి కొత్తవారేరీ..?

- ఎల్బీనగర్ జోన్‌లో టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారుల కొరత
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు
- పట్టించుకోని ఉన్నత అధికారులు
- ఎల్బీనగర్ సర్కిల్‌లో పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ దరఖాస్తులు



ఎల్బీనగర్ జోన్ టౌన్‌ప్లానింగ్ విభాగంలో అధికారుల కొరత నెలకొన్నది. జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోన్‌లో టౌన్ ప్లానింగ్ విభాగంలో బదిలీపై వెళ్లిన అధికారుల స్థానంలో తిరిగి అధికారులను ఉన్నత అధికారులు నియమించడం లేదు. బదిలీ వెళ్తున్నారు కానీ కొత్త అధికారులను తిరిగి నియమించడం లేదు. ఎల్బీనగర్ జోనల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో గందరగోళం నెలకొన్నది. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు.

ఇద్దరు ఉండాల్సిన చోట ఒక్కరే..

సంవత్సరం నుండి ఎల్బీనగర్ సర్కిల్‌లో ఒకే ఒక టౌన్ ప్లానింగ్ అధికారి ఉన్నారు. ఉన్న అధికారి బదిలీపై వెళ్లడంతో ఎల్బీనగర్ సర్కిల్ కార్యాలయంలో ఒక్క సూపర్వైజర్ కూడా లేకుండా పోయారు. ఎల్బీనగర్ సర్కిల్‌లో భవన నిర్మాణ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. శ్రీదేవి బదిలీపై 20 రోజులు క్రితం వెళ్లిపోయిన కొత్త అధికారి ఇంతవరకు రాలేదు. దీంతో ఎల్బీనగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం ఖాళీగా ఉంది. సర్కిల్‌లో 10 నెలల క్రితం టిపిఎస్ ఉమా అవినీతి అధికారులకు చిక్కడంతో సస్పెండ్ అయ్యారు. ఇంతవరకు కొత్త అధికారిని నియమించలేదు. పని విభాగంలో ఇద్దరు సూపర్వైజర్లు ఉండాల్సిన చోట ఒక్కరే పని చేస్తున్నారు. ఇద్దరు సూపర్వైజర్లు చేయాల్సిన పనులను ఒకే సూపర్వైజర్ చేయడంతో అధికారులపై పనిభారం నెలకొన్నది.

నవతెలంగాణ- ఎల్బీనగర్

జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోన్ పరిధిలోని హయత్ నగర్, సరూర్ నగర్, ఎల్బీనగర్, సర్కిల్స్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారుల కొరత ఉంది. జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులకు ముందు చూపు లేకపోవడంతో బదిలీపై వెళ్లిన అధికారుల స్థానంలో తిరిగి కొత్త అధికారులను నియమించడం లేదు. ఉన్నతాధికారులు బదిలీ చేస్తున్నారు కానీ.. కొత్త అధికారులను వారి స్థానంలో నియమించడం లేదు. దీంతో ఎల్బీనగర్ జీహెచ్ఎంసీ జోనల్ పరిధిలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారుల కొరత వలన హయత్ నగర్, ఎల్బీనగర్, సరూర్ నగర్ సర్కిల్లో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లాగా వెలుస్తున్నాయి. పట్టించుకునే అధికారులు లేకపోవడంతో అక్రమ నిర్మాణాలు జరుగు తున్నాయి. ఎల్బీనగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ శ్రీదేవి 15 రోజుల కిందట సంగారెడ్డి మున్సిపాలిటీకి బదిలీపై వెళ్లారు. ఇంత వరకు అక్కడ కొత్త అధికారి రాలేదు. గతంలో ఇక్కడ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్‌గా పనిచేస్తున్న నిహారిక సంవత్సరం క్రితమే సెలవుపై వెళ్ళిపోయారు. ఇంత వరకు కొత్త అధికారి రాలేదు.

మూడు సర్కిళ్లకు ఆరుగురు కానీ.. ఇద్దరే ఉన్నారు.

నాగోల్, మన్సూరాబాద్, హయత్ నగర్, బీఎన్‌రెడ్డి డివిజన్‌లో టౌన్ ప్లానింగ్ పనులను ఒకే అధికారి నిర్వహించడంతో తీవ్రమైన పనిభారం నెలకొన్నది. సరూర్‌నగర్ సర్కిల్లో గత సంవత్సరం టిపిఎస్ శ్రీధర్ బదిలీపై వెళ్లారు. ఇంతవరకు శ్రీధర్ స్థానంలో కొత్త అధికారిని నియమించలేదు. దీంతో సరూర్‌నగర్ సర్కిల్లో ఒకే అధికారితో టౌన్ ప్లానింగ్ విభాగం కొనసాగుతుంది. మూడు సర్కిళ్లకు ఆరు మంది టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్స్ ఉండాల్సిన చోట. ప్రస్తుతం ఇద్దరే టిపిఎస్ అధికారులు కొనసాగుతున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో పెరుగుతున్న పని భారాన్ని ఒత్తిడిని అధికారులు తట్టుకోలేకపోతున్నారు. అదేవిధంగా జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోన్ కార్యాలయంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాజేందర్ యాదవ్ పదవి విరమణ చేశారు. వారి స్థానంలో కొత్త ఏసీపీని ఉన్నతాధికారులు నియమించలేకపోయారు. పది రోజుల క్రితం జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోన్‌లో సిటీ ప్లానర్ ప్రసాదరావును బదిలీపై హెచ్ఎండీకి వెళ్లారు. ఇంతవరకు కొత్త అధికారిని ఉన్నతాధికారులు నియమించకపోవడంతో భవన నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. ఉన్నతాధికారులకు ముందుచూపు లేకుండా బదిలీ చేస్తున్నారు. బదిలీపై వెళ్లిన వారి స్థానంలో కొత్త అధికారులను నియమించకపోవడంతో గందరగోళం నెలకొన్నది. జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోన్ విభాగంలో అధికారుల కొరత నెలకొన్నది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే బదిలీపై వెళ్లిన వారి స్థానంలో కొత్త అ ధికారులను నియమించి.. ప్రజలకు, అధికారులను అందుబాటులో ఉండే విధంగా చూడాలని పలువురు కోరుతున్నారు.

చింతల్ బస్తీలో ఘనంగా తీజ్ ఉత్సవాలు



నవతెలంగాణ - చంపాపేట్

ఐఎస్‌సదన్ డివిజన్‌లోని చింతల్ బస్తీలో బంజారా తీజ్ ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు రఘుపతి నాయక్, కృష్ణ, సోమ్లా నాయక్, దేవ్ సింగ్ నాయక్, లచ్చురాం నాయక్, బాలు నాయక్, దేవిలాల్, శేఖర్, మహేష్, నాగరాజ్, వినోద్, రవి పాల్గొన్నారు.

'వయనాడు బాధితుల కోసం విరాళాల సేకరణ'



నవతెలంగాణ -నాగోల్

కేరళ రాష్ట్రంలో కొండ చర్యలు విరిగి సర్వం కోల్పోయిన ప్రజలకు తోచిన సహాయ సహకారాలు అందించి అండగా నిలుద్దామని రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ కోశాధికారి జి. చైతన్య, సరూర్‌నగర్ సర్కిల్ సీఐటీయూ కన్వీనర్ మల్లెపాక వీరయ్యలు పిలుపునిచ్చారు. ఆదివారం సరూర్‌నగర్ సర్కిల్ న్యూ నాగోల్ భవన నిర్మాణ కార్మిక యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఎండి లతీఫ్ అధ్యక్షతన కేరళ వయనాడు బాధితులకు ప్రజల నుండి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగోలు, న్యూ నాగోలు, కొత్తపేట తదితర ప్రాంతాలలోని వ్యాపార సంస్థలు, దుకాణాలలో తిరుగుతూ విరాళాలను సేకరించినట్టు తెలిపారు. ఈ విరాళాలను రాష్ట్ర కమిటీ ద్వారా బాధితులకు పంపనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ నాగోల్ భవన నిర్మాణ కార్మికుల కమిటీ సభ్యులు ఎల్ శంకర్, కే చంద్రయ్య, ఎండి రహీమత్, జె రామస్వామి, ఎస్ వెంకటయ్య, పురుషోత్తం, ఏ శ్రీను, బి బాలగౌడ్, వి పెద్ద సైదులు, ఎన్ ఎల్లయ్య, హనుమంతు, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల ఘనంగా బోనాల వేడుకలు



నవతెలంగాణ -వనస్థలిపురం

బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని భవాని ఎంక్లేవ్ పోచమ్మ ఆలయం, హస్తినాపురం దుర్గా పోచమ్మ ఆలయాల్లో బోనాల పండుగ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, భరత్, చిన్నా యాదవ్, కౌశిక్, భార్గవ్ తేజ, అనీల్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -చంపాపేట్



బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని ఆలయ చైర్మెన్ నక్క శ్రీనివాస యాదవ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ కర్మన్‌ఘాట్ పరిధిలోని పోచమ్మ ఆలయ గ్రౌండ్ పరిధిలో ఆదివారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాచకొండ డీసీపీ శ్రీనివాసులు ఆదేశం మేరకు ఎల్బీనగర్ ట్రాఫిక్ సీఐ సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్ద అంబర్‌పేట్

పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీలో పరిధిలోని పెద్ద అంబర్‌పేట్, కుంట్లూర్ గ్రామాల్లోని పలు వార్డులలో బోనాల పండుగ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతలకు బోనాలు



సమర్పించారు. పెద్ద అంబర్‌పేట్‌లోని పోచమ్మ దేవాలయంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.

నవతెలంగాణ- కొత్తపేట



కొత్తపేట్ శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో ఆలయ చైర్మెన్ వజీర్ ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. సత్యా నగర్ నల్ల పోచమ్మ టెంపుల్ రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో లింగాల నిఖిల్ గౌడ్ ,రఘు, పులికంటి వెంకట్, ప్రేమ్ కుమార్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చంపాపేట్



రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్‌ఘాట్‌లో ఆలయ చైర్మెన్ ఎరుకల విశ్వనాథ్ గౌడ్ ఆధ్వర్యంలో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మెన్ మద్ది కరుణాకర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్, కందుకూరు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చంపాపేట డివిజన్ పరిధిలోని మాధవనగర్ కాలనీలో బోనాల వేడుకలు

నవతెలంగాణ - హస్తినాపురం



హస్తినాపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలో నిర్వహించిన బోనాల పండుగ వేడుకలకు కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ హాజరయ్యారు. భూపేష్ గుప్త నగర్‌లోని నల్ల పోచమ్మ ఆలయంలో కాలనీ అధ్యక్షుడు నారగొని శ్రీనివాస్ యాదవ్ సమక్షం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట నాయకులు గోపిరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి ఉన్నారు.

నవతెలంగాణ -చంపాపేట్



కర్మన్‌ఘాట్ నల్ల పోచమ్మ ఆలయంలో నిర్వహించిన బోనాల వేడుకలకు కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి హాజరై.. అమ్మవారికి బోనం సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు.

10కే రన్‌లో ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ-నాగోల్

గోల్కొండలో కేఎస్ఆర్ సైక్లింగ్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ హిస్టారికల్స్ 10కే రన్, రైడ్ ప్రారంభ కార్యక్రమాన్ని ఆదివారం టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరుగులో అన్ని విభాగాలకు చెందిన 200 మంది పాల్గొన్నారని తెలిపారు. అనంతరం వారికిబహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఉటోపియా సాయి కిరణ్, వందే మాతరం ఫౌండేషన్ మాధవ రెడ్డి, మేకలస్ వెంటురేస్ భరత్, టీం రఘు, శ్రీనివాస్ వాక్ ఫిట్ మాధవి, హెచ్‌సిజి రవీందర్, యశోద ఆస్పత్రి టీం, పోలీస్ టీం, జీహెచ్ఎంసీ టీం తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ - చంపాపేట్

మలక్‌పేట్ నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ పరిధిలోని సైదాబాద్ మాధవ నగర్ సరస్వతీ శిశు మందిర్‌లో 2003-04 సంవత్సరానికి చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. దాదాపు 20సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. ఈ సందర్భంగా వారు నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ పి.ఆశ, 2003-04 బ్యాచ్ పూర్వ విద్యార్థి హనుమాన్ సినిమా డైరెక్టర్ ప్రశాంత్ వర్మ , కె వంశీకృష్ణ, బి శ్రావణి, ఎన్ ప్రత్యూష , హరికృష్ణ, హరిప్రియ, జి దినేష్ తదితరులు పాల్గొన్నారు.



సాధారణంగా ముస్లిం అమ్మాయిలు చాలా వరకు హిజాబ్ ధరించి ఇంటికే పరిమితమై ఉంటారు. కానీ వాళ్ళు కేవలం ఫుట్‌బాల్‌ను మాత్రమే కాదు పితృస్వామ్యాన్ని కూడా తరిమి కొడుతున్నారు. స్వాతంత్ర్య భావాన్ని పొందుతున్నారు. అయితే ఒక మహిళా కోచ్ లేకుండా వారు ఇంతటి విజయం సాధించడం సాధ్యం కాదు. అలాగే కొన్ని స్వచ్ఛంద సంస్థలు సమాజాన్ని, మతపెద్దలను ఎదిరించి మరీ ఈ అమ్మాయిలకు సహాయం చేస్తున్నాయి. ఆ వివరాలు నేటి మానవిలో...

పితృస్వామ్యాన్ని బద్దలు కొడుతూ...







ముంబైలోని ముంబ్రా మైదానంలో ఓ మహిళా కోచ్ ముఖంపై పిడిగుద్దులు కురిపించారు. ఢిల్లీలోని సీమాపురిలోని ప్లేగ్రౌండ్‌లోకి ప్రవేశించకుండా స్థానికులు బెదిరింపులతో అడ్డుకున్నారు. ఇలా ముస్లిం బాలికలను ఫుట్‌బాల్ ఆడకుండా నిరోధించడానికి సంఘ పెద్దలు అడుగడుగునా బెదిరింపులకు, హింసకు పాల్పడ్డారు. భారత్‌లో ఫుట్‌బాల్ ఆడాలనుకునే అమ్మాయిలకు ఇలా ఏదో ఒక రూపంలో ప్రతిఘటన ఎదురవుతూనే ఉంది. ఇక వాళ్ళు ముస్లింలు అయితే పరిస్థితి మరింత దారుణం. అయితే పైన చెప్పినట్టు సనాతన ముస్లిం కుటుంబాల నుండి వచ్చి, హిజాబ్ ధరించి, సవాళ్లను అధిగమించి అందమైన ఆటను ముగించిన అమ్మాయిలూ ఉన్నారు. వారు తమ ప్రతి కిక్‌తో మూస పద్ధతులను, సనాతనధర్మాన్ని, పితృస్వామ్యాన్ని సైతం బద్దలు కొడుతున్నారు.

సాధికారత కల్పించే సాధనం

ఫుట్‌బాల్ ఇప్పుడు భారతదేశం అంతటా ముస్లిం బాలికలకు సాధికారత కల్పించే సాధనంగా మారింది. మైదానం వెంట పరుగెత్తుతూ, ఎన్నడూ అనుభవించని ఆనందం, స్వేచ్ఛ, విశ్వాసాన్ని రుచి చూస్తున్నారు. అత్యంత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఆడపిల్లలు ఫుట్‌బాల్ ఆడటాన్ని మగవారు వ్యతిరేకించినా ఇంట్లోని మహిళలు, ముఖ్యంగా తల్లులు తమ కుమార్తెలకు అండగా నిలిచారు. ఈ అమ్మాయిల ప్రతి కథ వీరోచితమే. నేలపై వారు వేసే ప్రతి చిన్న అడుగు శతాబ్దాల పోరాటంలో ఒక ఎత్తు. బెంగాల్‌లోని రాజా బజార్‌లోని ఇమామ్ ఇంటికి విద్యుత్ సరఫరాను నిలిపివేసారు. కానీ అతన్ని అడ్డుకోవడంలో మాత్రం విఫలమయ్యారు. అతను ఎంతో దృఢంగా నిలబడ్డాడు. అతని కుమార్తె క్రమం తప్పకుండా ఫుట్‌బాల్ ఆడటం ప్రారంభించింది. ముంబ్రాలోని మహిళా కోచ్ ఈ విషయాన్ని పోలీసులకు చేరవేసి, బాలికలకు శిక్షణ ఇవ్వడం కొనసాగించింది. ఢిల్లీలోని సీమాపురిలోని అమ్మాయిలు స్థానిక అబ్బాయిలను ఫుట్‌బాల్ ఆటకు సవాలు విసిరారు, వారిని ఓడించారు.

సీక్విన్ సహకారంతో...

ఢిల్లీలోని సీమాపురిలోని బాలికలకు 2009లో సారా అబ్దుల్లా పైలట్, లోరా కృష్ణమూర్తి ప్రభు స్థాపించిన సెంటర్ ఫర్ ఈక్విటీ అండ్ ఇన్‌క్లూజన్ (సీక్విన్) అనే ఎన్‌జీఓ ద్వారా మద్దతు లభించింది. సెక్విన్ బాలికలు బహిరంగ ప్రదేశాలకు స్వేచ్ఛగా వెళ్లడంతో పాటు వారిపై జరుగుతున్న హింసను నిరోధించడంలో సహాయం చేస్తుంది. ఈ సంస్థ 2011లో ఢిల్లీలోని జామియా ప్రాంతంలోనూ ప్రారంభించారు. ఇప్పుడు హర్యానాలోని మేవాత్ ప్రాంతానికి విస్తరించింది. సెక్విన్ భారతదేశంలోని మహిళల ఫుట్‌బాల్ జాతీయ కూటమికి కన్వీనర్ కూడా. లింగ మూస పద్ధతులను సవాలు చేయడంలో ఆ బాలికలకు సహాయపడుతుంది.

ఫుట్‌బాల్‌తో ముందుకు

ముంబైలోని మ్యాజిక్ బస్, బీహార్‌లోని సుకన్య క్లబ్‌లు కూడా ఆడపిల్లల సాధికారత కోసం ఫుట్‌బాల్‌ను ఉపయోగిస్తాయి. 'మేము గృహ హింస, బాల్య వివాహాలపై కూడా పని చేయడం ప్రారంభించాం. తర్వాత మేము ఫుట్‌బాల్‌తో ముందుకు సాగాము.



అమ్మాయిలు ఆడాలని మేము కోరుకుం టున్నాం. కేవలం వృత్తిగా కాకుండా అమ్మాయిలు ఇంటి నుండి అడుగు బయట పెట్టాలని మేము కోరుకుంటున్నాం' అని రోష్ని యూత్ గ్రూప్ వ్యవస్థాపకురాలు షాహినా జావేద్ పంచుకున్నారు. ఈమె సంస్థ పశ్చిమ బెంగాల్‌లో ఉంది. ఇది గణనీయమైన ముస్లిం జనాభా కలిగిన రాష్ట్రం. మొదట్లో అయిష్టంగా ఉన్నప్పటికీ తన ఇంట్లోనే మొదటి కోచ్‌ని కనుగొన్నానని ఆమె చెప్పారు. 'మేము ఫుట్‌బాల్ కోసం పిచ్ చేయడం ప్రారంభించి నప్పుడు మొదట నా సోదరుడు ఫుట్‌బాల్ బాగా ఆడేవాడు. అమ్మాయిలకు శిక్షణ ఇవ్వడంలో మాకు సహాయం చేశాడు. మొదట్లో అతను కూడా కొంచెం అయిష్టంగా ఉన్నాడు. కానీ మేము అతన్ని ఒప్పించాము' అని ఆమె పంచుకున్నారు.

తల్లులు సహకరించారు

ఆడపిల్లలు ఫుట్‌బాల్ ఆడేలా ఇంట్లో వారిని ఒప్పించే బాధ్యత కూడా సంస్థనే తీసుకుంది. తండ్రులు వ్యతిరేకించినా తల్లులు ఈ అమ్మాయిలకు ఎంతో అండగా నిలబడ్డారు. అయితే చాలా మంది తల్లి దండ్రులు తమ కుమార్తెలు కొత్త రంగంలోకి అడుగు పెట్టడం పట్ల ఆందోళన చెందుతున్నారు. వారు తమ సంఘ పెద్దలకు, ఫుట్‌బాల్ ఆడే అమ్మాయిలకు ఎదురుదెబ్బలు తగిలినప్పుడు మరింత భయపడేవారు. కానీ తల్లులు మాత్రం పూర్తి మద్దతు ఇచ్చారు. ముంబైలోని మైదానం అంతటా ఇదే నిజమైంది. 'ఇప్పుడు, ఎక్కువ మంది బాలికలు తమ కుటుంబాల మద్దతుతో బయటకు వెళ్లి ఆడుకోగలుగుతున్నారు' అని పర్వత్ చెప్పారు.

ఫుట్‌బాల్ సహాయపడుతుంది

'మేము ఆడుకోవడానికి బయటకు వెళ్ళినప్పుడు ప్రజలు మమ్మల్ని మింగేసేలా చూసేవారు. ఎక్కడికి వెళ్తున్నారు, ఎందుకు ఇంటికి ఆలస్యంగా వస్తున్నారు అనే ప్రశ్నలు ఆ చూపుల్లో మాకు కనిపించేవి' అని ఓ అమ్మాయి పంచుకుంది. ఫుట్‌బాల్ వారి వ్యక్తిత్వాన్ని పెంపొందించడంలో సహాయపడింది. జట్టుగా పని చేసేలా చేసింది. అమ్మాయిలు ఇప్పుడు అందరి ముందు నవ్వుతూ, స్వేచ్ఛగా మాట్లాడుతున్నారు. 'మేము మత పెద్దలను కలిశాము. మేము వారి ప్రశ్నలన్నింటికీ ఒక్కొక్కటిగా సమాధానమిచ్చాము. మా కార్యాలయాన్ని సందర్శించి ప్రాజెక్ట్ ఎలా అభివృద్ధి చెందుతుందో చూడటానికి వారిని ఆహ్వానించాం. మేము మా ఆరోగ్య శిబిరాలు, ఇతర కార్యక్రమాల కోసం స్థానిక మత పెద్దలతో భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాం. సంఘం నాయకులతో నమ్మకాన్ని పెంచుకున్నాము. కాస్త ఆలస్యమైనా వారితో మాకు మంచి సంబంధాలు ఏర్పడ్డాయి. అయితే వారు అమ్మాయిలను ఆడేటపుడు హిజాబ్ ధరించాలని కోరారు' అని సెక్విన్ సభ్యులు లోరా కె ప్రభు చెప్పారు.

ఆత్మ విశ్వాసం పెరిగింది

బాలికలు ఆటను కొనసాగించడంతో కొందరు జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో గెలుపొందారు. దీంతో వారితోపాటు వారి తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరిగింది. ఇక భారతదేశంలోని ముస్లిం బాలికలపై ఫుట్‌బాల్ పరివర్తనా ప్రభావాన్ని చూపింది. ఢిల్లీకి చెందిన మమత సెక్విన్‌తో తన ఫుట్‌బాల్ ప్రయాణాన్ని ప్రారంభించింది. చుట్టూ డ్రిబ్లింగ్ చేయడం వల్ల ఆత్మవిశ్వాసం పెరిగిందని చెప్పింది. అయితే బట్టల ఎంపిక పెద్ద సమస్యగా మారింది. 'అమ్మాయిలు ఫుట్‌బాల్ ఆడుతున్నప్పుడు షార్ట్‌లు ధరిస్తారు. దీన్ని అర్థం చేసుకోవడానికి మా ఇంట్లో వాళ్లు కొంత సమయం తీసుకున్నారు. ఇప్పుడు మా అత్తగారే ధరించమని అడుగుతారు' అని కొన్నేళ్ల కిందట వివాహం చేసుకున్న మమత చెప్పింది. 'ఆమె నా పతకాలు, ట్రోఫీలను ఇంటికి వచ్చే అతిథులకు సంతోషంగా చూపిస్తుంది. నా అత్తమామలు ఇప్పుడు నా వైపు ఉన్నారు' అంటూ ఆమె ముసిముసి నవ్వులతో జతచేస్తుంది. ■

అమ్మాయిలకు మద్దుతు

టీనా ఫుట్‌బాల్ ద్వారా జీవనోపాధిని పొందింది. ఆమె అమ్మాయిగా ఆడటం ప్రారంభించింది. ఇప్పుడు సెక్విన్‌తో కోచ్‌గా ఉంది. 'ఇది నేను చేసిన ఇతర ఉద్యోగాల కంటే మెరుగైనది. ఇది నాలాంటి ఇతర అమ్మాయిలకు మద్దతునివ్వడంలో నాకు సహాయపడుతుంది. ఇప్పుడు మేము మా కోసం మాట్లాడుతున్నాం. ఇతర అమ్మాయిలను కూడా ఆడమని ప్రోత్సహిస్తున్నాం. మేవాత్‌లో ఆడటానికి వచ్చిన కొత్త అమ్మాయిలకు మద్దతు ఇవ్వడానికి మేము ప్రయత్నిస్తాం' అని టీనా చెప్పింది.



నట్వర్ సింగ్ ఇక లేరు


(ఫైల్)

న్యూఢిల్లీ : కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కేంద్ర విదేశాంగ శాఖ మాజీ మంత్రి కె.నట్వర్ సింగ్ (93) శనివారం కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత సమస్యలతో గురుగ్రామ్‌లోని మేదాంత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాజస్థాన్‌లో 1931లో జన్మించిన ఆయన 22 ఏళ్ల వయసులోనే ఇండియన్ ఫారిన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్)కు ఎంపికయ్యారు. ఇంగ్లండ్, జాంబియా, పాకిస్తాన్ వంటి దేశాల్లో రాయబారిగా పనిచేశారు. 1984లో భరత్‌పూర్ నుంచి ఎంపిగా ఎన్నికయ్యారు. రాజీవ్‌గాంధీ హయాంలో ఉక్కు, బొగ్గు, గనుల, వ్యవసాయ శాఖ సహాయ మంత్రిగానూ, మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో విదేశాంగశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 'ఆయిల్ ఫర్ ఫుడ్' పథకంలో ఆరోపణలతో మంత్రి పదవికి రాజీనామా చేశారు. దౌత్య సంబంధాల్లో సేవలకు గాను 1983లో పద్మ విభూషణ్, 1984లో పద్మ భూషణ్ అవార్డులు అందుకున్నారు.

6లక్షల ఎకరాలకు నీరందించడమే లక్ష్యం

మంత్రులు ఉత్తమ్, తుమ్మల, పొంగులేటి
సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్-2
ట్రయల్ రన్ విజయవంతం



నవతెలంగాణ-ములకలపల్లి

సీతారామ ప్రాజెక్టుతో ప్రతి ఏడాది ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 6 లక్షల ఎకరాలకు సాగునీరందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం కమలాపురం, పూసుగూడెంలోని ప్రాజెక్టు పంపుహౌస్-2కు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో కలిసి ఆయన స్విచ్ ఆన్ చేసి ట్రయల్ రన్ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఉత్తమ్ మాట్లాడుతూ.. 2028 ఆగస్టు 15 నాటికి ఆయకట్టులోని ప్రతి ఎకరానికి నీరు ఇస్తామని వెల్లడించారు. సీతారామ ప్రాజెక్టులో పూసుగూడెం పంపుహౌస్ ట్రయల్‌రన్ విజయవంతమైందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఈరోజు చారిత్రాత్మకమైన రోజని, ఇది చరిత్రలో నిలిచిపోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాకే ఈ ప్రాజెక్టుకు 60 టీఎంసీల నీటి కేటాయింపు జరిగిందని స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని, ఎంత ఖర్చు అయినా ఈ ప్రాజెక్టు విషయంలో వెనకడుగు వేసేదేలేదన్నారు. సీతారామ ప్రాజెక్టు వైరా ప్రాంత రైతులకు వరంగా మారనుందని తెలిపారు. గోదావరి జలాలు ఖమ్మం జిల్లాలో పారుతుంటే ఆనందంగా ఉందన్నారు. సీతారామప్రాజెక్టులోని 2,3 లిఫ్ట్ ఇరిగేషన్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15న ప్రారంభిస్తారని తెలిపారు. మరోవైపు పంద్రాగస్టు నాడే రూ.2లక్షల రుణమాఫీ ప్రకటిస్తామన్నారు.

బీఆర్ఎస్ పాలకుల రీ డిజైన్ పేరుతో రూ.8వేల కోట్లు వృథా : మంత్రులు తుమ్మల, పొంగులేటి

గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు రీడిజైన్ పేరుతో రూ.8వేల కోట్లు వృథా చేశారని, అయినా పనులు నత్తనడకన సాగాయని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. భద్రాచలం పరిసర ప్రాంత నియోజకవర్గాల రైతులకు కూడా ఈ ప్రాజెక్టు నుంచి నీళ్లు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ ప్రాజెక్టుతో లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలంగా మారుతుందని, వ్యవసాయ సాగు సైతం విస్తరిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. పంపుహౌస్‌ల పరిధిలో డిస్ట్రిబ్యూటరీ కాలువలు త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. సీతారామ మూడు పంపుహౌస్‌లు ప్రారంభమవు తుండటం సంతోషంగా ఉందన్నారు. మంత్రి ఉత్తమ్‌కి ఉమ్మడి జిల్లా రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జూలూరుపాడు టన్నెల్ పూర్తయితే పాలేరు వరకు గోదావరి జలాలు పారతాయని వెల్లడించారు.

అమెరికా వల్లే ప్రభుత్వ పతనం

(మొదటిపేజి తరువాయి)

విద్యార్థులను తాను ఎప్పుడూ రజాకార్లు అని పిలవలేదని ఆమె స్పష్టం చేశారు. విద్యార్థులను రెచ్చగొట్టడానికి తన వ్యాఖ్యలను వక్రీకరించారని, పూర్తి వీడియోను చూడాలని ఆమె అభ్యర్థించారు.

'అవామీ లీగ్‌కు చెందిన పలువురు నాయకులు హత్యకు గురయ్యారని, కార్యకర్తలు వేధింపులకు గురవుతున్నారని, వారి ఇళ్లను తగులబెట్టారని వార్తలు వస్తున్నాయి. అవి చూసి నా గుండె రోదిస్తున్నది. అల్లా దయతో నేను త్వరలో తిరిగి వస్తాను. సవాళ్లతో పోరాడిన తర్వాత అవామీ లీగ్ మళ్లీ నిలబడేలా చేస్తాను. బంగ్లాదేశ్ భవిష్యత్తు కోసం అల్లాను ప్రార్థిస్తున్నాను. నా గొప్ప తండ్రి కలలు కన్న, దాని కోసం కృషి చేసిన దేశం. నా తండ్రి, కుటుంబం తమ ప్రాణాలను అర్పించిన దేశం." అని మాజీ ప్రధాని షేక్ హసీనా లేఖలో తెలిపారు.

బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై దాడులు ఆందోళనకరం : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో

(మొదటిపేజి తరువాయి)

భద్రతకు, వారి ఇళ్ల, ప్రార్థనా స్థలాల రక్షణకు తక్షణమే గట్టి చర్యలు తీసుకోవాలని పొలిట్‌బ్యూరో డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం దీనిని బంగ్లాదేశ్‌లోని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కూడా సిపిఎం కోరింది.



కమలా హారిస్‌కే ఆధిక్యం

తాజా పోల్స్‌లో ట్రంప్ కంటే 4పాయింట్లు అధికం
మూడు కీలక రాష్ట్రాల్లో పెరిగిన మద్దతు

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయబోతున్న ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ బలం పుంజుకున్నారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్‌పై నాలుగు పాయింట్ల ఆధిక్యంలో ఉన్నట్లు తాజా పోల్స్‌లో వెల్లడైంది. మూడు కీలకమైన రాష్ట్రాలు విస్కాన్సిన్, పెన్సిల్వేనియా, మిచిగాన్‌లలో ట్రంప్ పై ఆధిక్యత సాధించారు. నవంబర్ ఐదవ తేదీన జరిగే ఎన్నికల్లో ఎవరికి ఓటెయ్యాలనుకుంటున్నారన్న అంశంపై న్యూయార్క్ టైమ్స్ / సియానా కాలేజ్ పోల్ ఈ నెల 5-9 మధ్య మూడు రాష్ట్రాల్లోని 1,973 మంది ఓటర్ల అభిప్రాయాన్ని సేకరించింది. దీనిలో కమలాహారిస్‌కు 50 శాతం, డోనాల్డ్ ట్రంప్‌కు 46 శాతం మంది మద్దతు లభించింది. మిన్నెసోటా గవర్నర్ టిమ్ వాల్జ్‌ను ఉపాధ్యక్షుడిగా ప్రకటించిన అనంతరం ఈ సర్వే చేపట్టారు. సర్వే ప్రకారం.. పెన్సిల్వేనియాలో 4.2 పాయింట్లు, మిచిగాన్‌లో 4.8 శాతం, విస్కాన్సిన్‌లో4.3 పాయింట్లు ఆధిక్యంలో కమలా హారిస్ ఉన్నారని పేర్కొంది. డెమొక్రాట్ల నుంచే వ్యతిరేకత వ్యక్తం కావడంతో అధ్యక్ష ఎన్నికల నుంచి ప్రస్తుత అధ్యక్షుడు బైడెన్ తప్పుకున్న సంగతి తెలిసిందే. కమలా హారిస్‌ను అధ్యక్ష అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం సర్వేలకు, అంతకు ముందటి సర్వేలకు మధ్య స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. పెన్సిల్వేనియాలో ఆమె పట్ల అనుకూలత గణనీయంగా పెరిగింది. మంచి మేధావి, వ్యక్తిత్వం కలిగిన కమలా హారిస్ అధ్యక్షురాలిగా సమర్థవంతంగా సేవలందిస్తారని స్వతంత్ర ఓటర్లు ఆశిస్తున్నారు.

తుస్సు..

(మొదటిపేజి తరువాయి)

ప్రారంభించబడిన పీఎం కుసుమ్ పథకాన్ని రెండుసార్లు ప్రస్తావించారు. "2022 నాటికి రైతుల ఆదాయాలను రెట్టింపు చేయాలనే లక్ష్యంతో మా ప్రభుత్వం కట్టుబడి ఉన్నది. కుసుమ్ పథకం రైతులను డీజిల్, కిరోసిన్‌పై ఆధారపడటాన్ని తొలగించింది. మరో 15 లక్షల మంది రైతులకు వారి గ్రిడ్-కనెక్ట్ చేయబడిన పంపు సెట్‌లను సోలారైజ్ చేయటంలో సహాయం చేస్తాం" అని పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ పర్యవేక్షించాల్సిన పథకం గురించి కేంద్ర మంత్రి చెప్పారు. 2019లో 2022 వరకు మొత్తం రూ. 34,422 కోట్లతో కేంద్ర మద్దతుతో ప్రకటించిన ఈ పథకం.. 2022 నాటికి 30,800 మెగావాట్ల సౌర సామర్థ్యాన్ని జోడించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. అయితే, ఆర్టీఐ ప్రశ్నకు సమాధానంగా మంత్రిత్వ శాఖ వెల్లడించిన ప్రకారం.. పథకం ప్రారంభించిన నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం కేవలం రూ. 1,515 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ముఖ్యాంశాలుగా చేసిన ప్రకటనలో ఇది 5 శాతం కంటే తక్కువ.

ప్రధాన మంత్రి శ్రామ్-యోగి మంధన్

ఫిబ్రవరి 2019లో సమర్పించిన మధ్యంతర బడ్జెట్‌లో.. అప్పటి ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ ప్రధాన మంత్రి శ్రామ్-యోగి మంధన్ (అసంఘటిత కార్మికుల కోసం కార్మిక మంత్రిత్వ శాఖ) ద్వారా అమలు చేయబోయే పెన్షన్ పథకాన్ని ప్రకటించారు. నెలవారీ ఆదాయం రూ. 15,000 వరకు ఉన్న అసంఘటిత రంగ కార్మికుల కోసం 'ప్రధాన్ మంత్రి శ్రమ-యోగి మంధన్' అనే మెగా పెన్షన్ యోజనను ప్రారంభించాలని కేంద్రమంత్రి ప్రతిపాదించారు. ఈ పెన్షన్ యోజన వారి పని వయస్సులో తక్కువ మొత్తాన్ని నెలవారీ సహకారంతో 60 సంవత్సరాల వయస్సు నుంచి వారికి రూ. 3,000 నిశ్చయమైన నెలవారీ పింఛను అందజేస్తుంది. దీంతో కనీసం 10 కోట్ల మంది కార్మికులు, అసంఘటిత రంగంలోని కార్మికులు ప్రయోజనం పొందుతారనీ, వచ్చే ఐదేండ్లలో 'ప్రధాన మంత్రి శ్రమ-యోగి మంధన్' ప్రయోజనం ప్రపంచంలోని అతిపెద్ద పెన్షన్ పథకాలలో ఒకటిగా మారుతుందని అంచనా. అయితే పథకం డ్యాష్‌బోర్డ్ ప్రకారం ఇప్పటివరకు కేవలం 45 లక్షల మంది మాత్రమే నమోదు చేసుకున్నారు.

జల్ జీవన్ మిషన్

జల్ జీవన్ మిషన్ అమలు కూడా ఆందోళన కలిగిస్తున్నది. ఫిబ్రవరి 1, 2021న తన బడ్జెట్ ప్రసంగంలో సీతారామన్ జల్ జీవన్ మిషన్ (అర్బన్)ను ప్రకటించారు. జల్ జీవన్ మిషన్ ప్రకటించిన రెండు సంవత్సరాల తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో నల్లా నీటి లభ్యతను పెంచటంపై ప్రాథమిక దృష్టి సారించింది. ఇది పునరుజ్జీవనం, పట్టణ పరివర్తన కోసం అటల్ మిషన్ 2.0(అమృత్ 2.0)గా ప్రారంభించబడింది. ఇది 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి ఐదు సంవత్సరాలలో రూ. 2,87,000 కోట్ల మొత్తం సూచనాత్మక వ్యయంతో ప్రారంభించబడింది. దీనిని గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అమలు చేయాల్సి ఉన్నది. 2.86 కోట్ల గృహ కుళాయి కనెక్షన్లతో మొత్తం 4,378 పట్టణ స్థానిక సంస్థల్లో సార్వత్రిక నీటి సరఫరా, అలాగే 500 అమృత్ నగరాల్లో ద్రవ వ్యర్థాల నిర్వహణను ఇది లక్ష్యంగా పెట్టుకున్నది. రూ. 2,87,000 కోట్లతో ఐదేండ్లలో దీన్ని అమలు చేయనున్నట్టు కేంద్ర మంత్రి చెప్పారు. అయితే, కేంద్ర వ్యయం కేవలం రూ.76,760 కోట్లు. ప్రకటించిన మొత్తంలో ఇది 26 శాతం. రాష్ట్రాలు 74 శాతం ఆర్థిక భారాన్ని భరించవలసి వచ్చింది.

నిలిచిపోయిన హాస్టళ్లు

సీతారామన్ తన తాజా బడ్జెట్ ప్రసంగంలో.. మరిన్ని వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను నెలకొల్పటానికి ప్రభుత్వం ప్రయివేట్ సంస్థలను ప్రోత్సహిస్తుందని చెప్పారు. 1972 నుంచి శ్రామిక మహిళలకు మద్దతుగా హాస్టల్ నిర్మాణం, ఉద్యోగ అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో విస్తరణ కోసం ఒక పథకం అమలులో ఉన్నది. అయితే ప్రభుత్వ పనితీరు పేలవంగా ఉన్నది. వర్కింగ్ ఉమెన్ హాస్టల్ స్కీమ్ 2017లో సఖి నివాస్ పథకంగా పేరు మార్చబడింది. దీనిని అమలు చేసే బాధ్యత డబ్ల్యూసీడీ మంత్రిత్వ శాఖపై ఉన్నది. అయితే, గత రెండేండ్లలో కొత్తగా వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను మంజూరు చేయలేదనీ, గడిచిన ఐదేండ్లలో 13 సఖి నివాస్ హాస్టళ్లను మాత్రమే నిర్మించామని కేంద్రం ఈ ఏడాది జులై 24న ఒక ప్రశ్నకు సమాధానంగా రాజ్యసభకు తెలియజేసింది. మార్చి 16, 2022న ఒక రాజ్యసభ ఎంపీకి ప్రభుత్వం ఇచ్చిన సమాధానం ప్రకారం భారత్‌లో 500 సఖీ వర్కింగ్ ఉమెన్ హాస్టల్‌లు ఉన్నాయి.

పీఎం మిత్ర.. గడువుల పొడిగింపు

ఫిబ్రవరి 2021 ప్రసంగంలో నిర్మలా సీతారామన్ టెక్స్‌టైల్ పరిశ్రమను పెంపొందించటానికి, పెట్టుబడులను ఆకర్షించటానికీ, ఉపాధిని కల్పించటానికి మెగా ఇన్వెస్ట్‌మెంట్ టెక్స్‌టైల్స్ పార్క్స్(మిత్ర) పథకాన్ని ప్రకటించారు. మూడేండ్లలో ఏడు పార్కులు స్థాపించబడతాయి. ఏడు నెలల తర్వాత, క్యాబినెట్ ఈ పథకానికి ఆమోదం తెలిపింది. రూ. 4,445 కోట్లతో ఐదేండ్లలో ఇటువంటి ఏడు పార్కులను ఏర్పాటు చేయనున్నట్టు పత్రికా ప్రకటనలో పేర్కొన్నది. అయితే, గత నెలలో, ఏడు పీఎం మిత్రా పార్కుల స్థాపన కాలక్రమం మళ్లీ మార్చబడిందనీ, దానిని ఏడేండ్లకు పొడిగించిందని కేంద్రం రాజ్యసభకు తెలియజేసింది.

అటువంటి ఏడు పార్కులు 21 లక్షల ఉద్యోగాలను సృష్టిస్తాయనీ, ఒక్కో పార్కులో 1 లక్ష ప్రత్యక్ష, 2 లక్షల పరోక్ష ఉద్యోగాలు, మొత్తంగా ఒక్కో పార్కుకు 3 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని వివరించింది. ఈ సంఖ్య వెనుక ఉన్న పద్ధతి గురించి అడిగినప్పుడు.. వస్త్ర పరిశ్రమ శ్రమతో కూడుకున్నదనీ, ప్రతి ఎకరం 200 ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టిస్తుందని 'ఊహించిందని' సంబంధిత శాఖ కేంద్ర మంత్రి పేర్కొనటం గమనార్హం.

సహజ వ్యవసాయం.. అధిక ఆశలు, తక్కువ పంటలు

రాబోయే రెండేండ్లలో దేశవ్యాప్తంగా 1 కోటి మంది రైతులు ధృవీకరణ, బ్రాండింగ్ మద్దతుతో సహజ వ్యవసాయంలోకి ప్రవేశించనున్నారనీ, శాస్త్రీయ సంస్థలు, సిద్ధంగా ఉన్న గ్రామ పంచాయతీల ద్వారా అమలు చేయబడుతుందని సీతారామన్ గత నెల తన బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. కానీ ఆమె ఫిబ్రవరి 2023 బడ్జెట్ ప్రసంగం, అదే లక్ష్యాలను కలిగి ఉన్నది. రెండు ప్రసంగాల మధ్య 18 నెలల వ్యవధిలో ఏ రైతు కూడా సహజ వ్యవసాయాన్ని ప్రారంభించలేదని దీని అర్థం. 2023-24 బడ్జెట్‌లో సహజ వ్యవసాయం కోసం జాతీయ మిషన్‌కు రూ. 469 కోట్లు కేటాయించారు. అయితే అదే సంవత్సరం సవరించిన అంచనాలలో ఈ మొత్తాన్ని రూ. 100 కోట్లకు తగ్గించారు. ఖర్చులో తగ్గింపు 78 శాతం ఉండటం గమనార్హం.

డీప్ ఓషన్ మిషన్.. నిస్సారమైన వాగ్దానాలు

ఐక్యరాజ్యసమితి 2021-2030 దశాబ్దాన్ని సుస్థిర అభివృద్ధికి సముద్ర విజ్ఞాన దశాబ్దంగా ప్రకటించింది. ఫిబ్రవరి 2021 లో తన బడ్జెట్ ప్రసంగంలో సీతారామన్ మాట్లాడుతూ.. "మన మహాసముద్రాలు సజీవ, నిర్జీవ వనరుల నిల్వ. ఈ రంగాన్ని బాగా అర్థం చేసుకోవటానికి, ఐదేండ్లలో రూ. 4,000 కోట్ల కంటే ఎక్కువ బడ్జెట్‌తో డీప్ ఓషన్ మిషన్‌ను ప్రారంభిస్తాం. ఈ మిషన్ లోతైన సముద్ర సర్వే అన్వేషణ, లోతైన సముద్ర జీవవైవిధ్య పరిరక్షణ కోసం ప్రాజెక్టులను కవర్ చేస్తుంది" అని అన్నారు.

అయితే ఈ ప్రకటనకు సంవత్సరాల ముందు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో విడుదల ఈ మిషన్ జనవరి 2018లో ప్రారంభించబడుతుందని పేర్కొన్నది. లోహాలు, ఖనిజాల అన్వేషణతో సహా బహుమితీయ లక్ష్యాలతో సముద్రపు లోతులను అన్వేషించడానికి రూ. 8,000 కోట్ల ప్రణాళికను ప్రారంభించింది.

భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖ ఈ పథకానికి బాధ్యత వహించింది. ఈ మిషన్‌కు ఐదేండ్లలో రూ. 4,077 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేయబడింది. మొదటి దశ, 2021-22 నుంచి 2023-24 వరకు మూడు సంవత్సరాల పాటు, రూ. 2,823.4 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. ప్రభుత్వం 2021-22 నుంచి అక్టోబర్ 2023 వరకు ప్రకటించిన వ్యయంలో కేవలం రూ. 335 కోట్లు అంటే, 5.5 శాతం మాత్రమే ఖర్చు చేసింది.

నేషనల్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ

ఫిబ్రవరి 1, 2020న బడ్జెట్ ప్రసంగంలో ప్రభుత్వం నేషనల్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీని ప్రకటించింది. మోడీ దీనిని "లక్షలాది మంది యువకులకు వరం" అని కొనియాడారు. అయితే ప్రకటన వెలువడి నాలుగేండ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక్క పరీక్ష కూడా నిర్వహించలేదు. సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ ద్వారా ప్రాంతీయ కేంద్రం ఏదీ స్థాపించబడలేదు. 2020లో ప్రారంభమయ్యే మూడేండ్ల కాలానికి ఏజెన్సీ కోసం కేంద్రం రూ.1,517.57 కోట్లు మంజూరు చేసింది. అయితే, గత మూడేండ్లలో రూ.38.85 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్టు ప్రభుత్వం పార్లమెంటుకు తెలియజేయటం గమనార్హం.

మందులేవీ..?

సగం బయట..
సగం హాస్పిటల్స్‌లో..

- ఉస్మానియా, గాంధీలో మందుల కొరత
- ప్రయివేటు మెడికల్ షాపులను ఆశ్రయిస్తున్న రోగులు





ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్‌లో మందుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స కోసం ఇక్కడికి వస్తున్న వారికి చుక్కెదురవుతోంది. చికిత్సలో భాగమైన మందులు పూర్తి స్థాయిలో దొరకడం లేదు. డాక్టర్లు రాసిచ్చిన ప్రిస్క్రిప్షన్‌తో హాస్పిటల్ ఫార్మసీకి వెళ్తే మందులు ఉంటాయో లేదో తెలియని పరిస్థితి నెలకొంది. ఇదేంటని అడిగితే సరఫరా లేదనీ, బయట కొనుక్కోవాలని ఉచిత సలహా ఇస్తున్నారని రోగులు చెబుతున్నారు. దాంతో చికిత్స కోసం వచ్చే పేద రోగులకు మందుల కొనుగోలు పెను భారంగా మారుతోంది. ట్రీట్‌మెంట్ వరకు ఉచితంగానే అందుతున్నా, మందులు మాత్రం పూర్తి స్థాయిలో దొరకడం లేదని బాధితులు వాపోతున్నారు. డాక్టర్లు ఐదారు రకాల మందులు రాస్తే, అందులో కేవలం ఒకటి లేదా రెండు రకాలకు మించి దొరకడం లేదని రోగుల సహాయకులు చెబుతున్నారు. దాంతో ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్ ప్రాంగణంలో ఉండే ప్రయివేటు మెడికల్ షాప్స్‌ను ఆశ్రయిస్తున్న రోగులు, మందుల కోసం ప్రతి రోగి కనీసం రూ.200 నుంచి రూ.300 వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది.

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రధాన ఆసుపత్రులైన ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్‌కు గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు మేజర్ చికిత్సల నిమిత్తం రాష్ట్రం నలుమూలల నుంచి రోగులు వస్తుంటారు. సాధారణ రోజుల కంటే ప్రస్తుత సీజన్‌లో ఓపీ రోగులతో ఈ రెండు హాస్పిటల్స్ కిటకిటలాడుతూ ఉంటాయి. వీరందరికీ ఉచితంగా చికిత్స అందిస్తున్నప్పటికీ మందులు మాత్రం ఇవ్వలేని పరిస్థితి ఉంది. గంటల కొద్దీ క్యూ లైన్‌లో నిలబడ్డ రోగులు చివరికి కొన్ని రకాల మందులు లేవని తెలియడంతో ఉసూరుమంటున్నారు. డాక్టర్లు 10 రోజులకు మందులు రాసిస్తే 6 రోజులకు, ఐదు రోజులకు రాసిస్తే రెండు రోజులకే మందులు ఇస్తున్నారని రోగులు చెబుతున్నారు. చివరికి చేసేదేమీ లేక డాక్టర్లు రాసిచ్చిన మందుల్లో సగానికి పైగా సమీపంలోని ప్రయివేటు మెడికల్ షాపుల్లో కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. చాలా రోజులుగా ఇలాంటి పరిస్థితులే ఎదురవుతున్నా, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని రోగుల సహాయకులు అంటున్నారు.

సరిపడా మందుల సరఫరా లేదు..

సాధారణంగా ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్‌లో అధికారిక పడకలు, నిత్యం వచ్చే రోగులను పరిగణలోకి తీసుకుని టీజీఎంఎస్ఐడీసీ మందులను సరఫరా చేస్తోంది. 80 శాతం మందులు ఇక్కడి నుంచే రాగా, మరో 20 శాతం మందులను అత్యవసర పద్ధతిలో హాస్పిటల్ అధికారులు కొనుగోలు చేస్తుంటారు. అయితే అధికారిక లెక్కల కంటే రోగుల తాకిడి ఎక్కువగా ఉండటంతో రోగులందరికీ మందులు సరఫరా చేయలేకపోతున్నారు. ఉస్మానియాలో 1100 పడకలు ఉంటే, నిత్యం 1500 మందికి పైగానే రోగులు వస్తున్నారు. ఇక గాంధీలో 1000 పడకలు ఉంటే నిత్యం 1500 పైగానే రోగుల తాకిడి ఉంటోంది. ప్రస్తుత సీజన్‌లో రోగుల సంఖ్య 2 వేలకు పైగానే పెరుగుతోంది. కానీ రోగులకు ఆ స్థాయిలో అవసరమైన మందులు అందుబాటులో ఉండటం లేదు.

ప్రయివేటు మెడికల్ హాల్స్ ఫుల్

గాంధీ, ఉస్మానియా హాస్పిటల్స్‌లోని ప్రభుత్వ ఫార్మసీలు ఉన్నప్పటికీ మందులు దొరకకపోవడంతో ఇదే హాస్పిటల్ ఆవరణలో బయట ఉన్న ప్రయివేటు మెడికల్ షాపులను ఆశ్రయిస్తున్నారు. దాంతో ఈ మెడికల్ షాపులు నిత్యం రోగులతో కిటకిటలాడుతూ వారికి కాసుల వర్షం కురిపిస్తోంది. గాంధీలో 3 ప్రయివేటు మెడికల్ షాపులుండగా.. నెలకు తక్కువలో తక్కువ రూ.2 కోట్ల వరకు మందులను విక్రయిస్తున్నారు. ఉస్మానియాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. హాస్పిటల్స్‌లో జనరిక్ మందుల షాపులు ఉన్నా.. రోగులు అటువైపు వెళ్లడం లేదు. వైద్యులు సైతం బ్రాండెడ్ మందుల వైపే మొగ్గు చూపుతుండటంతో ప్రయివేటు మెడికల్ షాపుల పంట పండుతోంది. కాగా ఉస్మానియా, గాంధీ హాస్పిటల్ ఫార్మసీలకు కొంత కాలంగా పూర్తి స్థాయిలో డ్రగ్స్ స్టోర్ నుంచి మందులు రావడం లేదని తెలుస్తోంది. చాలా మంది రోగులు రెగ్యులర్‌గా వినియోగించే పాంటో ప్రజోల్ ట్యాబ్లెటు స్టాక్ సరిపడా లేదు. డైక్లోఫెనిక్ జెల్ తదితర మందుల కొరత ఎక్కువగా ఉంది. జనరల్ సర్జరీ, నాజల్ డ్రాప్స్, డిస్పోజల్స్ మందులు అందుబాటులో ఉండటం లేదని రోగులు చెబుతున్నారు. ఇక్కడికి వచ్చే పేషెంట్లు గుండె, ఎలర్జీ, షుగర్ సమస్యలకు బయటి మెడికల్ షాపుల్లో మందులు కొనుగోలు చేస్తున్నారు. కొన్ని రకాల బీపీ, షుగర్, నొప్పి నివారణ మందలు, మల్టీ విటమిన్ మాత్రలు సైతం పూర్తి స్థాయిలో దొరకడం లేదు. కరోనా తర్వా చాలా మంది దగ్గు, ఆయాసం, నిద్ర పట్టకపోవడం, గ్యాస్ట్రిక్ సమస్యలు, గుండె దడ లాంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. డాక్టర్లు మల్టీ విటమిన్ మాత్రలు రాసినా అవి కూడా దొరకడం లేదని రోగులు చెబుతున్నారు.

> **రూ.250 వరకు ఖర్చు అయ్యింది**
>
> మా నాన్నకు ఆరోగ్యం బాగాలేకుంటే గాంధీ హాస్పిటల్‌కు వచ్చాను. డాక్టర్ 10 రోజులకు సరిపడా మందులు రాశారు. ఇందులో రెండు హాస్పిటల్ ఫార్మసీలో కొన్నాను. మిగతావి బయట ఉన్న ప్రయివేటు మందుల షాపులో కొనుగోలు చేశారు. ప్రిస్క్రిప్షన్‌లో రాసినప్పుడే ఇక్కడ దొరకని మందుల పేర్ల వద్ద రైట్ మార్కు చేసి బయట తీసుకోవాలని చెబుతున్నారు. దాంతో చేసేదేమీ లేక బయట కొంటున్నాం. మందులన్నీ ఉచితంగా ఇస్తే బాగుంటుంది.
>
> **శ్రీహరి, పేషెంట్ సహాయకుడు, అడ్డగుట్ట**

ప్రయివేటుతో లోపాయికారి ఒప్పందం

కొన్ని విభాగాల్లో వైద్యులు ప్రయివేటు దుకాణదారులతో లోపాయికారిగా ఒప్పందం కుదుర్చుకుని బయటకు మందులు రాస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి వాటిపై నిఘా పెట్టి గతంలో ఉన్నతాధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అయినా కొందరి తీరు మారడం లేదు. ప్రభుత్వం అందించే మందులను పక్కన పెట్టి, ప్రయివేటులో దొరికే ఇతర బ్రాండు మందులు రాస్తున్నారనే విమర్శలున్నాయి. ఫలితంగా పేద రోగులు డబ్బులు పెట్టి ప్రయివేటులో కొంటున్నారు. గాంధీ, ఉస్మానియా వంటి హాస్పిటల్స్‌కు వచ్చే పేదలు బయట మందులు కొనలేక, డాక్టర్ నెల రోజులకు రాస్తే వారం, 10 రోజులకు మాత్రమే తీసుకుంటున్నారు. తర్వాత వాడటం మానేస్తున్నారు. ఇది వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోగులకు అన్ని రకాల మందులు ఉచితంగా అందేలా చొరవ తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.

పారిస్ 2024 ఒలింపిక్స్ ఆదివారంతో ముగిశాయి. భారత్ ఆరు పతకాలతో పారిస్‌లో మెరిసింది. కానీ పసిడి పోరుకు చేరుకున్నా.. కనీసం కాంస్య పతకం కూడా అందుకోని స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగట్ ఉత్కంఠ ఇంకా వీడలేదు. పారిస్ ఒలింపిక్స్‌లో ఏర్పాటు చేసిన కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్ (సీఏఎస్) వినేశ్ ఫోగట్ అప్పీల్‌పై తుది తీర్పును మరోసారి వాయిదా వేసింది. ఆగస్టు 13న ఈ అంశంలో తుది తీర్పు వెలువడనుంది.

ఆగస్టు 13న తీర్పు

- కొనసాగుతున్న వినేశ్ ఫోగట్ ఉత్కంఠ
- మరోసారి తీర్పు వాయిదా వేసిన సీఏఎస్



నవతెలంగాణ-పారిస్

పారిస్ ఒలింపిక్స్ క్రీడల అడ్‌హాక్ డివిజన్, కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్ (సీఏఎస్) మరోసారి తన తుది తీర్పును వాయిదా వేసింది. 100 గ్రాములు అధికంగా ఉందని వినేశ్ ఫోగట్.. మహిళల 50 కేజీల ఫ్రీ స్టయిల్ విభాగం పసిడి పోరులో తలపడకుండా యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ (యుడబ్ల్యూడబ్ల్యూ) వేటు వేసింది. అక్కడితో ఆగకుండా, ఆమె నుంచి సిల్వర్ మెడల్‌ను సైతం లాగేసుకుంది. ఈ విభాగంలో వినేశ్ ఫోగట్‌ను ఆఖరున ఉంచేసింది. ఈ నిర్ణయాన్ని వినేశ్ ఫోగట్ న్యాయస్థానంలో సవాల్ వేసింది. ఆస్ట్రేలియాకు చెందిన న్యాయమూర్తి డాక్టర్ అనాబెలె ఇప్పటికే ఈ పిటిషనుపై అన్ని పార్టీల వాదనలను విన్నారు. అయినా, వినేశ్ ఫోగట్ సహా ఇతర పార్టీలు ఎవరైనా ఇంకా తమ వాదనలు, ఏమైనా పత్రాలు సమర్పించేందుకు ఆగస్టు 11 వరకు గడువు ఇచ్చారు. ఒలింపిక్ క్రీడలు ముగిసిన ఓ రోజు అనంతరం వినేశ్ ఫోగట్‌కు సిల్వర్ మెడల్ అందిస్తారా? లేదా? అనేది తెలియనుంది.

మెడల్ అవకాశం ఉందా?

సీఏఎస్ ఆర్బిటేషన్ రూల్స్ ఆర్టికల్ 18 ప్రకారం పారిస్ ఒలింపిక్స్‌లో స్పెషల్ బెంచ్‌ను ఏర్పాటు చేశారు. పారిస్ ఒలింపిక్స్‌లో ఏర్పాటు చేసిన సీఏఎస్ ప్యానల్ సాధారణంగా 24 గంటల్లో తీర్పు వెలువరించాలి. కానీ కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఆ గడువును పొడగించేందుకు అవకాశం ఉంటుంది. వినేశ్ ఫోగట్ అంశంలోనూ ఇదే జరుగుతోంది. సీఏఎస్ కోర్టు ఇప్పటికి మూడు సార్లు తుది తీర్పు వెలువరించేందుకు గడువు పొడగించింది.

యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ నిబంధనల ప్రకారం వినేశ్ ఫోగట్‌పై అనర్హత వేటు వేసింది. కనీసం ఖాయం చేసుకున్న సిల్వర్ మెడల్ సైతం దక్కలేదు. ఇలా అదనపు బరువు కారణంగా మెడల్ కోల్పోవటం ఇదే ప్రథమం కాదు. టోక్యో ఒలింపిక్స్‌లోనూ 50 గ్రాములు అధిక బరువు కారణంగా.. ఓ రెజ్లర్‌పై అనర్హత వేటు పడింది. అయితే, వినేశ్ ఫోగట్ సహా భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) ఆర్బిట్రేషన్ కోర్టులో తమ వాదనలను సరికొత్తగా వినిపించారు. ప్రిలిమినరీ రౌండ్లలో వినేశ్ ఫోగట్ నిబంధనల ప్రకారం ఉండాల్సిన బరువు ఉంది. 59.9 కిలోల బరువుతోనే ప్రీ క్వార్టర్‌ఫైనల్, క్వార్టర్‌ఫైనల్ సహా సెమీఫైనల్ బౌట్లలో విజయాలు నమోదు చేసింది. కానీ ఫైనల్స్‌కు ముందు మాత్రం 100 గ్రాముల బరువు అధికంగా ఉంది. దీంతో పసిడి పోరులో పోటీపడకుండా వేటు వేశారు. కానీ వినేశ్ ఫోగట్ న్యాయబద్ధంగానే ఫైనల్‌కు చేరుకుంది. నిర్దేశిత ప్రామాణిక బరువుతోనే సెమీఫైనల్లో విజయం సాధించింది. అటువంటి సమయంలో ఆమె నిబంధనల ప్రకారం ఫైనల్‌కు చేరి కనీసం సాధించిన సిల్వర్ మెడల్‌ను ఇవ్వటం సముచితం. పసిడి పోరుకు ముందు నిర్దేశిత బరువు లేదనే కారణంగా, ఏ మెడల్ ఇవ్వకుండా ఆఖరు ర్యాంక్ కేటాయించటం సైతం నిబంధనలకు విరుద్ధమే అని సీఏఎస్ న్యాయమూర్తి ఎదుట వాదనలు వినిపించారు. సీఏఎస్ న్యాయమూర్తి మూడు సార్లు తీర్పు వేయటం సైతం వినేశ్ ఫోగట్‌కు అనుకూల పరిణామం అని క్రీడా నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. సీఏఎస్ తీర్పుతో యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ తమ నిబంధనల్లో మార్పులు చేసుకోవాల్సిన అవసరం సైతం ఏర్పడవచ్చని రెజ్లింగ్ పండితులు చెబుతున్నారు!. అదే జరిగితే, వినేశ్ ఫోగట్ పారిస్ ఒలింపిక్స్‌లో సంయుక్త సిల్వర్ విజేతగా నిలువనుంది. భారత్ ఖాతాలో ఏడో మెడల్ చేరనుంది.

సూపర్ సిక్సర్!

పారిస్‌లో భారత్‌కు ఆరు పతకాలు

పారిస్ (ఫ్రాన్స్) : పారిస్ 2024 ఒలింపిక్స్‌లో భారత్ ఆరు పతకాలు సాధించింది. ఓ సిల్వర్ మెడల్, ఐదు కాంస్య పతకాలు అందులో ఉన్నాయి. 2012 లండన్ ఒలింపిక్స్‌లోనూ భారత్ ఆరు మెడల్స్ సాధించగా.. టోక్యో 2020 ఒలింపిక్స్‌లో అత్యధికంగా ఏడు పతకాలు సాధించింది. పారిస్ ఒలింపిక్స్‌లో ఆరు పతకాలు భారత్‌కు రెండో సంయుక్త అత్యుత్తమం. కానీ భారత్ ఆశించిన మెడల్స్ ప్రకారం.. ఇవి తక్కువే. ఆరుగురు అథ్లెట్లు నాల్గో స్థానానికి పరిమితం కావటం, వినేశ్ ఫోగట్ ఫైనల్‌కు చేరుకున్నా మెడల్ దక్కకపోవటం భారత పతక వేటపై ప్రతికూల ప్రభావం చూపించాయి.



పారిస్ ఒలింపిక్స్‌లో అత్యంత ముఖ్యమైనది.. షూటింగ్‌లో భారత్ మళ్లీ పతకాలు సాధించటం. యువ షూటర్ మను బాకర్ మహిళల 10మీ ఎయిర్ పిస్టల్‌లో కాంస్యం సహా 10మీ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో సరబ్జోత్ సింగ్‌తో కలిసి కాంస్య పతకం అందుకుంది. ఓ ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారత అథ్లెట్‌గా మను బాకర్ చరిత్ర సృష్టించింది. స్వప్నిల్ కుశాలె మెన్స్ 50మీ రైఫిల్ 3 పొజిషన్స్ విభాగంలో కాంస్య పతకం అందుకున్నాడు. ఈ విభాగంలో భారత్‌కు ఇదే తొలి మెడల్. షూటింగ్‌లో భారత్ మూడు మెడల్స్ దక్కించుకుంది. హాకీ ఇండియా వరుసగా రెండోసారి కాంస్య ప్రదర్శన చేయగా.. సూపర్‌స్టార్ నీరజ్ చోప్రా జావెలిన్ త్రోలో సిల్వర్ మెడల్ సాధించాడు. రెజ్లింగ్‌లో అమన్ షెరావత్ కాంస్యంతో మెరిశాడు. ఆర్చరీలో దీరజ్, అంకిత జోడీ.. వెయిట్‌లిఫ్టింగ్‌లో మీరాబాయి చాను, షూటింగ్‌లో మను భాకర్.. అర్జున్ బబుతలు నాల్గో స్థానంలో నిలిచి తృటిలో పతకం చేజార్చుకున్నారు.

నవచిత్రం



రసూల్ ఎల్లోర్, నాగశౌర్య, రమేష్

యాక్షన్ ఎంటర్‌టైనర్ షురూ..

హీరో నాగ శౌర్య తన నూతన చిత్రాన్ని అనౌన్స్ చేశారు. నూతన దర్శకుడు రామ్ దేశిన (రమేష్) దర్శకత్వం వహించే ఈ చిత్రాన్ని శ్రీ వైష్ణవి ఫిలింస్ బ్యానర్‌పై శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. ఈ నూతన చిత్రం రెగ్యులర్ షూటింగ్ శనివారం ప్రారంభమైంది. దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్, వైవీఎస్ చౌదరి, శ్రీను వైట్ల వద్ద డైరెక్షన్ డిపార్ట్మెంట్‌లో రమేష్ వర్క్ చేశారు. అనేక విజయవంతమైన చిత్రాలకు సహ రచయితగానూ పనిచేశారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందే ఈ చిత్రంలో సముద్రఖని, రాజేంద్ర ప్రసాద్, సాయికుమార్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్‌కుమార్‌లతో సహా ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఎప్పటికప్పుడు వైవిధ్యమైన పాత్రలు, సినిమాలతో హీరో నాగశౌర్య ప్రేక్షకులను, ఆయన అభిమానులను అలరిస్తున్నారు. ఈ సినిమాలోనూ ఆయన పాత్ర చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. దర్శకుడు ఈ కథను అద్భుతమైన యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించబోతున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులకు కావాల్సిన అన్ని కమర్షియల్ హంగులతో ఈ చిత్రాన్ని నిర్మాత చింతలపూడి శ్రీనివాసరావు రాజీపడకుండా నిర్మించబోతున్నారు అని చిత్ర యూనిట్ తెలిపింది.

ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: రామ్ దేశిన (రమేష్), నిర్మాత: శ్రీనివాసరావు చింతలపూడి, డీఓపీ: రసూల్ ఎల్లోర్, సంగీతం: హారిస్ జైరాజ్, ఆర్ట్: రాజీవ్ నాయర్, ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావు, ఫైట్స్: రామ్-లక్ష్మణ్, పృథ్వీ కొరియోగ్రాఫర్లు: రాజు సుందరం, ప్రేమ్ రక్షిత్, వీజే శేఖర్, శోభి పాల్రాజ్, లిరిక్స్: చంద్రబోస్, రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్, కృష్ణకాంత్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సుధాకర్ వినుకొండ.

రామ్‌కార్తీక్ హీరోగా వీక్షణం




రామ్ కార్తీక్

యువ కథానాయకుడు రామ్ కార్తీక్, కశ్వి జంటగా రూపొందుతున్న చిత్రం 'వీక్షణం'. పద్మనాభ సినీ ఆర్ట్స్ బ్యానర్‌పై మనోజ్ పల్లేటి దర్శకత్వంలో పి.పద్మనాభ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను మేకర్స్ ఆదివారం విడుదల చేశారు.

చిమ్మచీకటిలో బైనాకులర్స్ నుంచి వస్తోన్న కాంతిలో హీరో రామ్ కార్తీక్ నిల్చుని ఉన్నారు. పోస్టర్‌తోనే మేకర్స్ సినిమా కంటెంట్ డిఫరెంట్‌గాఉండబోతుందనే నమ్మకాన్ని క్రియేట్ చేశారు. ప్రస్తుతం సినిమా చిత్రీకరణను పూర్తి చేసుకుంది. ఫస్ట్ కాపీ కూడా సిద్ధమైంది.

సాయిరామ్ ఉదయ్ సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ చిత్రానికి సమర్థ్ గొల్లపూడి సంగీతాన్ని అందిస్తున్నారు. త్వరలోనే సినిమాకు సంబంధించిన అప్‌డేట్స్‌ను అందిస్తామని మేకర్స్ తెలియజేశారు.



వరుణ్ తేజ్


ఈ మట్కా కింగ్ ఎవరు?

వరుణ్ తేజ్ నటిస్తున్న తొలి పాన్ ఇండియా సినిమా 'మట్కా'. కరుణ కుమార్ దర్శకత్వంలో వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ మూవీని నిర్మిస్తున్నారు.

ఈ నేపథ్యంలో ఆదివారం ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని విడుదల చేశారు మేకర్స్. ఇది వరుణ్ తేజ్‌ను యంగ్ స్టర్, అండ్ మిడిల్ ఏజ్ మ్యాన్‌గా రెండు డిఫరెంట్ అవతార్స్‌లో ప్రజెంట్ చేసింది. సినిమాలో నాలుగు డిఫరెంట్ గెటప్‌లలో హీరో 24 ఏళ్ల జర్నీని అద్భుతంగా చూపించనున్నారు.

'కమాండ్ చేయటానికి, జయించడానికి అతను ఇక్కడ ఉన్నాడు. మట్కా కింగ్, వాసుగా మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్. త్వరలోనే బిగ్ స్క్రీన్స్‌పై మట్కా ఆట మొదలుకానుంది' అని టీమ్ పేర్కొనడం మరింత క్యూరియాసిటీని పెంచింది. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ సినిమాలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహీ హీరోయిన్లుగా నటిస్తున్నారు. తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది.

అంచనాలు పెరుగుతున్నాయ్



నాని

హీరో నాని, డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం'. ఈ చిత్రం నుంచి రిలీజ్ అయిన పోస్టర్లు, గ్లింప్సెస్, సాంగ్స్, సినిమా నుండి వచ్చే ప్రతి అప్‌డేట్ హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తున్నాయి. దీంతో సినిమాపై అంచనాలు పెరుగుతున్నాయని చిత్ర యూనిట్ తెలిపింది. తాజాగా మేకర్స్ ఈ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ట్రైలర్ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఈనెల 13న ట్రైలర్‌ని విడుదల చేయ నున్నారు. ఈ చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు.

ఈనెల 29న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇందులో నాని సరసన ప్రియాంక అరుల్ మోహన్ నాయిక నటించింది.



బీజూ మీనన్

పవర్‌ఫుల్ రోల్

శివకార్తికేయన్ హీరోగా, ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో శ్రీ లక్ష్మీ మూవీస్ నిర్మిస్తున్న పాన్ ఇండియా ఎంటర్‌టైనర్ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తెలుగు, తమిళంలో గ్రాండ్‌గా రూపొందుతున్న ఈ మూవీలో మలయాళ సూపర్ స్టార్ బిజు మీనన్ పవర్ ఫుల్ రోల్‌లో నటిస్తున్నట్లు మేకర్స్ తాజాగా అనౌన్స్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్ షెడ్యూల్‌లో బీజూ మీనన్ జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన మేకింగ్ వీడియోలో బీజూ మీనన్ ప్రజెన్స్ సినిమాపై చాలా క్యూరియాసిటీ పెంచింది.

దర్శకుడు ఏఆర్ మురుగదాస్ తన పాపులర్ స్టోరీ టెల్లింగ్ స్టయిల్, యూనిక్ సెట్టింగ్‌తో ఈ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రం హై యాక్షన్-ప్యాక్డ్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించనుంది. వరుసగా బ్లాక్‌బస్టర్ హిట్‌లను అందిస్తున్న హీరో శివకార్తికేయన్ కెరీర్‌లో ఇది బిగ్గెస్ట్, మ్యాసీవ్ మూవీ. శివకార్తికేయన్ యూనిక్, స్టైలిష్ అవతార్‌లో కనిపించి, అందర్నీ సర్‌ప్రైజ్ చేయబోతున్నారు. రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మీ మూవీస్ సంస్థ పాన్ ఇండియా స్థాయిలో భారీ ఎత్తున నిర్మిస్తోంది. అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు.

సరికొత్త అనుభూతినిచ్చే రహస్యం ఇదమ్ జగత్

కొత్తదనం ఉన్న చిత్రాలను, వైవిధ్యమైన కథలను మన తెలుగు ప్రేక్షకులు ఆదరించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. ముఖ్యంగా సైన్స్ ఫిక్షన్ అండ్ మైథాలజికల్ థ్రిల్లర్స్ అంటే.. అందునా మన పురాణాలు, ఇతిహాసాల గురించి ఏదైన అంశంతో రూపొందిన చిత్రమంటే ఎంతో ఆసక్తితో చూస్తారు. సరిగ్గా అలాంటి జోనర్‌లోనే రాబోతున్న చిత్రం 'రహస్యం ఇదమ్ జగత్'. రాకేష్ గలేబి, స్రవంతి పత్తిపాటి, మానస వీణ, భార్గవ్ గోపీనాథం ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రమిది.



అభి, అకిర

సింగిల్ సెల్ యూనివర్స్ ప్రొడక్షన్ పతాకంపై కోమల్ ఆర్ భరద్వాజ్ దర్శకత్వంలో పద్మ రావినూతుల, హిరణ్య రావి నూతుల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్ర డేట్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌ను చిత్రబృందం విడుదల చేసింది. నవంబరు 8న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లుగా ఈ గ్లింప్స్‌లో ప్రకటించారు.

మన పురాణాలు, ఇతిహాసాల్లోని ఆసక్తికరమైన పాయింట్‌ను తీసుకుని ఈ చిత్రం రూపొందించినట్లుగా గ్లింప్స్ చెప్పకనే చెబుతోంది. ముఖ్యంగా మన శ్రీచక్రం గురించి చెబుతున్న పాయింట్ అందరికి గూజ్‌బంప్స్ తీసుకొచ్చే విధంగా ఉంది. తప్పకుండా ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని ఈ గ్లింప్స్‌ను చూస్తుంటే అర్థమవుతుంది. గ్లింప్స్‌తోనే అందరిలోనూ ఈ సినిమాపై ఆసక్తి పెరిగింది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.